అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 08-6-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 158 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

మా డిమాండ్లు ఐదు..



రెజ్లర్ల ప్రతిపాదన

- 15 వరకు ఆగండి..: కేంద్రం
- కేంద్ర క్రీడలమంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్‌తో రెజ్లర్లు భేటీ

వివరాలు 5లో..

అఖిలేశ్‌ను కలిసిన కేజ్రీవాల్



- కేంద్రం 'ఢిల్లీ ఆర్డినెన్సు'పై సమావేశం
- ఆప్‌నకు మద్దతిస్తామన్న ఎస్పీ చీఫ్

వివరాలు 2లో..

ఖరీఫ్‌కు ఎంఎస్పీ పెంపు

- 'బొగ్గు, లిగ్నైట్ అన్వేషణ స్కీమ్' కొనసాగింపు
- బీఎస్ఎన్ఎల్‌కు మూడో పునరుద్ధరణ ప్యాకేజీకి రూ. 89,047 కోట్లు : కేంద్ర మంత్రివర్గం నిర్ణయం
- తక్కువ ఎంఎస్పీతో రైతులకు ద్రోహం.. ఏఐకేఎస్ ఉపాధ్యక్షుడు హన్నన్ మొల్లా

వివరాలు 5లో..

జూన్ 23న పాట్నాలో ప్రతిపక్షాల భేటీ

- రాహుల్ గాంధీ ,ఏచూరి సహా పలువురు కీలకనేతల హాజరు
- సార్వత్రికంలో ఆ వంద సీట్లపై నితీశ్ గురి..?

వివరాలు 5లో..

బీజేపీకి వ్యతిరేక గాలి



- దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు : ఎన్సీపీ అధినేత శరద్ పవార్

వివరాలు 5లో..



శవగోస...!

రైలు ప్రమాద మృతదేహాల అప్పగింతలో జాప్యం

- డీఎన్ఏ పరీక్షలంటూ కాలయాపన
- శవాగారాల వద్ద బంధువుల పడిగాపులు
- ట్రాక్ పునరద్ధరణపైనే కేంద్రం దృష్టి

ఒడిశాలో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం జరిగి ఐదు రోజులు దాటింది. కేంద్రం, రైల్వే మంత్రిత్వ శాఖ ఆఘమేఘాల మీద ప్రమాదస్థలి పునరుద్ధరణ పనులు చేపట్టి, ఆ మార్గంలో రైలు ప్రయాణాన్ని అనుమతించింది. దుర్ఘటన ఆనవాళ్లన్నింటినీ తుడిచేసి, ఈ ప్రమాదంలో తమ అసమర్థత ఏమీ లేదని చెప్పే ప్రయత్నాన్ని కేంద్రం కొనసాగించింది. కానీ బాలాసోర్ ఆ పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ అస్పత్రుల్లో దుర్ఘటనలో మరణించిన వారి మృతదేహాల గుర్తింపు ఇంకా సమస్యగానే మిగిలివుంది. ఆనవాళ్లు గుర్తుపట్టకుండా మారిపోయిన మృతదేహాలను గుర్తించడంలో బంధువులు, కుటుంబసభ్యులు గందరగోళానికి గురవుతున్నారు. మృతదేహం తమవారిదంటే...కాదు తమ వారిదంటూ వాదనలు జరుగుతున్నాయి. దీనితో డీఎన్ఏ పరీక్షలు చేసి మృతదేహాలు అప్పగిస్తామంటూ పోలీసులు ప్రకటించారు. ఫలితంగా మృతదేహాల అప్పగింత మరింత ఆలస్యమవుతున్నది. మృతదేహాల కోసం వచ్చిన వారు రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తున్నది. ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద ఇలాంటి హృదయవిదారక దృశ్యాలు కనిపిస్తుంటే...కేంద్రం మాత్రం రైల్వే ట్రాక్ పునరుద్ధరణను ఏదో ఘనకార్యం చేసినట్టు ప్రచారం చేసుకోవడాన్ని ప్రజాసంఘాలు, ప్రతిపక్షాలు తప్పుపడుతున్నాయి.



భువనేశ్వర్ : బాలాసోర్ రైలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి బంధువుల రాకతో వివిధ ఆస్పత్రులు కిక్కిరిసిపోతున్నాయి. ఆ శవం మా వాడిదేనని ఒకరంటే కాదు...కాదు మా బంధువుది అంటూ మరొకరు ముందుకు వస్తున్నారు. ఇలా ఒక మృతదేహం కోసం పలువురు పోటీ పడుతుండడంతో ఏం చేయాలో తెలీక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. నిజనిర్ధారణ కోసం వారు బంధువుల డీఎన్ఏ నమూనాలు సేకరించే పనిలో పడ్డారు. మృతదేహాల గుర్తింపులో గందరగోళం ఏర్పడిన ప్రతిసారీ డీఎన్ఏ పరీక్ష తర్వాతే నిర్ణయం తీసుకుంటామని భువనేశ్వర్ మున్సిపల్ కమిషనర్ విజయ్ అమృత్ కులంగే తెలిపారు. ఒకే మృతదేహం కోసం పలువురు పోటీ పడుతున్న సందర్భాలు కన్పిస్తున్నాయని ఆయన చెప్పారు. డీఎన్ఏ పరీక్షలు జరిపేందుకు ఎయిమ్స్‌లో ఓ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పటికే ...5లో

ఒడిశాలో మరో రైలు ప్రమాదం



- ఆరుగురు కార్మికులు మృతి..
- ఈదురుగాలులకు కదిలిన గూడ్స్ రైలు బోగీలు..

రఘాజ్‌పూర్: ఒడిశాలో వరుసగా రైలు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్,హౌరా బెంగళూరు ఎక్స్‌ప్రెస్ లు బాలాసోర్ వద్ద ఘోర ప్రమాదంలో 300 మందికి పైగా చనిపోయిన విషయం విదితమే. తాజాగా బుధవారం మరో రైలు ప్రమాదం జరిగింది. ఇక్కడి రఘాజ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో ఓ విషాదకర ఘటన చోటుచేసుకుంది. గూడ్స్ రైలుకు చెందిన నిరుపయోగ బోగీ చక్రాల కింద నలిగి ఆరుగురు కార్మికులు మృతి చెందగా..మరో ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి.

సీబీఐ విచారణకు నో



- రైల్వే మంత్రి రాజీనామా చేయాల్సిందే : 12 ప్రతిపక్ష పార్టీల డిమాండ్

వివరాలు 2లో..

వైష్ణవ్ ఓ హీరో అట !



- ఇలాంటి రైల్వే మంత్రినే చూడలేదట !
- కథనాలు వండివారుస్తున్న బీజేపీ అనుకూల మీడియా

వివరాలు 2లో..

ఆగని హింస

మణిపూర్‌లో అంబులెన్స్‌కు మెయిటీ గ్రూపు నిప్పు

- ఏడేండ్ల బాలుడు, తల్లి, మరొక వ్యక్తి సజీవ దహనం



(ఫైల్)

న్యూఢిల్లీ : మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు ఆగటం లేదు. నిరసనకారులు కొందరు అంబులెన్సుకు నిప్పుపెట్టడంతో ముగ్గురు సజీవ దహనమయ్యారు. దీంతో ఈ ఘటన ఇప్పుడు ఆందోళనను రేకెత్తిస్తున్నది. ఆందోళనలకు అడ్డుకట్ట వేయటంలో విఫలమవుతున్న బీజేపీ ప్రభుత్వ తీరుపై ప్రతిపక్ష నాయకులు, సామాజికవేత్తలు, పౌర సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. 2000 మంది మెయిటీ గ్రూపు ఆదివారం ఇంఫాల్ శివార్లలో పోలీసుల ముందు అంబులెన్సును తగలబెట్టింది. బుల్లెట్ గాయాలతో ఆస్పత్రికి తరలించబడుతున్న తరుణంలో ఏడేండ్ల బాలుడు, తల్లి, వారి బంధువు సజీవ దహనమయ్యారు. అయితే, ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. మృతులను టోన్సింగ్ హాంగ్సింగ్ (7), అతని తల్లి మీనా హాంగ్సింగ్ (45) (ఈమె కుకీని వివాహం చేసుకున్న మెయిటీ క్రిస్టియన్), వారి బంధువు మెయిటీ క్రిస్టియన్ అయిన లిడియా లౌరెంబమ్ (37)గా గుర్తించారు.

అనేక మంది కుకీలు బస చేసిన అస్సాం రైఫిల్స్ క్యాంపులోనే వారు(మృతులు) ఆశ్రయం పొందుతున్నారు. ఇది (క్యాంపు) ఇంఫాల్‌కు పశ్చిమాన 15 కిలో మీటర్ల దూరంలో ఉన్న కాంగ్‌చుప్‌లో ఉన్నది. అయితే ఆదివారం సాయంత్రం నిరసనకారులు జరిపిన ...2లో



అమిత్ షా ఇంటి వద్ద నిరసన

- 'సేవ్ కుకీ లైవ్స్' సందేశాలతో ప్లకార్డుల ప్రదర్శన



న్యూఢిల్లీ : మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండకు వ్యతిరేకంగా కుకీ కమ్యూనిటీకి చెందిన ప్రజలు దేశరాజధాని న్యూఢిల్లీలోని కేంద్ర ...2లో



నేడోరేపో కేరళకు నైరుతిపవనాలు

ఈ నెల 15 నాటికి తెలంగాణకు!

- వారం పాటు ఎండలు, వడగాల్పులే
- అక్కడక్కడా వర్షాలు పడే అవకాశం !

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నైరుతి రుతుపవనాలు గురు, శుక్రవారాల్లో కేరళ రాష్ట్రాన్ని తాకే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 15 వరకు అవి తెలంగాణకు తాకే అవకాశముందని తెలిపింది. ఉత్తర ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ మీదుగా ఇంటీరియల్ కర్నాటక వరకు సముద్ర మట్టం నుంచి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతున్నది. రాష్ట్రంలో భిన్న వాతావరణ ...2లో

అక్కడ ఇవ్వలే.. ఇక్కడ డైలాగులు

ఓట్ల కోసమే బీజేపీ, కాంగ్రెసోళ్లు వస్తుండ్రు : ఐటీ, పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్

నవతెలంగాణ- ములుగు

కాంగ్రెస్, పార్టీకి ఛత్తీస్‌గఢ్‌లో ఇంటింటికీ నల్లా నీరిచ్చే మొఖం లేదు కానీ.. తెలంగాణలో మాత్రం పెద్దపెద్ద డైలాగులు కొడుతున్నారని, ఎలక్షన్లు రాగానే కాంగ్రెస్, బీజేపోళ్లు వివిధ హామీలతో వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐటీ, పురపాలక, పరిశ్రమలశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన సాగునీటి దినోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. అంతకు ముందు రూ.133 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, రూ.120 కోట్ల విలువైన సబ్సిడీ పథకాలు, ఆస్తులు పంపిణీ చేశారు. రూ.65 కోట్లతో నిర్మించే సమీకృత కలెక్టరేట్ భవనానికి, రూ.38 కోట్ల 50లక్షలతో నిర్మించే జిల్లా పోలీస్ కార్యాలయానికి, రూ.10 కోట్ల 40 లక్షలతో నిర్మించే ప్రభుత్వ కార్యాలయ భవనాలకు, రూ. కోటీ 25లక్షలతో నిర్మించే బస్ స్టాండ్‌కు, రూ.50 లక్షలతో సేవాలాల్ భవన నిర్మాణానికి, రూ.30 లక్షలతో డిజిటల్ లైబ్రరీ ...5లో







గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలి

ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి

- అన్ని సొసైటీల్లో ఏకరూప పరిపాలన అమలు చేయాలి
- విద్యార్థుల మెస్ చార్జీల పెంపు ఉత్తర్వులివ్వాలి : టీఎస్‌యూటీఎఫ్ గురుకుల టీచర్ల రాష్ట్ర సదస్సు డిమాండ్
- సమస్యల పరిష్కారానికి ఐక్యఉద్యమాలే మార్గం : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

వివరాలు 2లో..




టీచర్లు కావాలి

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లల్లో 28వేల పోస్టులు ఖాళీ

సబ్జెక్ట్ టీచర్ల కొరత

- వార్షిక ఫలితాలపై తీవ్ర ప్రభావం
- ఈ విద్యాసంవత్సరమైనా భర్తీ చేయాలని విద్యావేత్తల విజ్ఞప్తి



నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి


ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 28వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు లేరు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. ఈ ప్రభావం పదో తరగతి, ఇతర తరగతుల వార్షిక పరీక్షల ఫలితాలపై పడుతోంది. ఈ ఏడాది పదో తరగతిలో జీరో ఫలితాలు నమోదైన స్కూల్స్ ఉన్న విషయం తెలిసిందే. సబ్జెక్ట్ టీచర్ల కొరత ఉండటం, సకాలంలో విద్యావాలంటీర్లను నియమించకపోవడం కూడా బోధనపై ప్రభావం చూపినట్టు తెలుస్తోంది. ఈ విద్యా సంవత్సరం అయినా ప్రభుత్వం చొరవ తీసుకుని ఉపాధ్యాయుల ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని విద్యావేత్తలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమోషన్లు జరిగితే మరిన్ని ఖాళీలు పెరిగే అవకాశం ఉంది. వేసవి సెలవుల అనంతరం వచ్చే వారంలో పాఠశాలలు తెరవబోతున్న క్రమంలో ఈ సమస్య తీవ్రతకు ఉదాహరణగా రంగారెడ్డి జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులపై కథనం.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించి 936 మంది ఉపాధ్యాయులను రేషనైజేషన్‌లో భాగంగా కేటాయించారు. రంగారెడ్డి జిల్లాలో 300 పోస్టులు, వికారాబాద్ జిల్లాలో 636 పోస్టులు ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ ఈ పోస్టులు భర్తీకి నోచుకోలేదు. ప్రస్తుతం సుమారు ఐదు వేల పోస్టులు ఖాళీలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో 2.50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. రంగారెడ్డిలో 1,338 ప్రభుత్వ పాఠశాలల్లో 1.60 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి 4,800 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వికారాబాద్ జిల్లాలో 1032 ప్రభుత్వ పాఠశాలల్లో 90 వేల మంది విద్యార్థులకు గాను 4,330 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. 40 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 80 మందికి ఒక్కో ఉపాధ్యాయుడు ఉన్నారు. సబ్జెక్ట్ టీచర్ల కొరత మరింత తీవ్రంగా ఉంది.

సిబ్బంది కొరత.. తగ్గిన ఉత్తీర్ణత

పాఠశాలల్లో సిబ్బంది కొరతతో ఉత్తీర్ణత శాతం తగ్గుతోంది. విద్యార్థులకు మెరుగైన విద్య అందకపోవడంతో ఆ ప్రభావం ఫలితాలపై పడుతోంది. రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలో నర్సప్పగూడ ఉన్నత పాఠశాలలో తొమ్మిది మంది ...5లో

పోస్టులు భర్తీ చేయాలి



ప్రభుత్వ పాఠశాలల్లో ఏండ్ల కొద్దీ ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులకు మెరుగైన విద్య అందడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నష్టం జరుగుతోంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది.

- గోపి నాయక్
టీఎస్‌యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు

ఆత్మస్థైర్య పథకం 'తెలంగాణ దళిత బంధు'



గీట్ల ముకుందరెడ్డి
9490098857

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం, మండలం, శాలపల్లి గ్రామంలో 2021 ఆగస్టు 16న తెలంగాణ దళిత బంధు పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. అంతకుముందు యాదాద్రి భువనగిరి జిల్లా వాసాలమర్రిలో ఎంపికచేసిన లబ్ధిదారులకు దళితబంధు చెక్కులిచ్చారు. హుజురాబాద్ నియోజక వర్గంలోని మొత్తం దళిత కుటుంబాలతో పాటు ఖమ్మం జిల్లా చింతకాని మండలం, సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం, నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండలం, కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలాల్లోని 8 వేల 390 దళిత కుటుం బాలకు 118 నియోజక వర్గాల్లో 38వేల 323లబ్ధిదారులకు ఇస్తున్నారు. రెండవ విడతలో నియోజకవర్గానికి మరో 1100 చొప్పున ఇస్తామని చెప్పినపపటికీ ఇప్పటికీ గైడెన్స్ ఇవ్వలేదు. 2023-24 రాష్ట్ర బడ్జెట్‌లో దాదాపు రూ.17వేల కోట్లు కేటాయించారు. దళిత కుటుంబాలు తమకు అనుభవం ఉన్న, ఇష్టమైన వ్యాపారం, సంస్థలు పెట్టుకొని ఆర్థిక అభివృద్ధి సాధించడం కోసం వంద శాతం సబ్సిడీతో రూ.10లక్షలు ఆర్థిక సహాయం అందించడం, యూనిట్లు నెలకొల్పేలా ప్రోత్స హించడం "తెలంగాణ దళిత బంధు స్కీం" ముఖ్యుద్దేశం. పైలెట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని నిర్ణయించి అధికారులతో సర్వే చేయించగా వారు ఆర్థిక వెనుకబడిన దళిత కుటుంబాలను గుర్తించారు. గుర్తించిన లబ్ధిదారులతో దళితబంధు బ్యాంకు ఖాతాలను ఓపెన్ చేశారు. వారి అకౌంట్స్‌లో రూ.10 లక్షల వరకు నిధులు జమయ్యాయి. ఏదైనా క్లిష్టమైన, అత్యవసర పరిస్థితుల్లో కుటుంబాలు తిరిగి పేదరికంలోకి జారిపోకుండా వారిని రక్షించడానికి ఈ నిధి ఉద్దేశంగా అధికారులు చెబుతున్నారు. నియోజక వర్గంలో గుర్తించిన దళిత కుటుంబాలలో రేషన్ కార్డులు లేవనీ, తదితర కారణాలతో కొన్నింటిని పెండింగ్‌లో పెట్టారు.

ఉపఎన్నిక కోసమే అయినా...

హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికను దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ ఈ పథకం ప్రారంభించారు. అప్పుడు ఈ పథకంపై ప్రతిపక్షాల నుంచి అనేక విమర్శలొచ్చాయి. ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే పథకం ప్రవేశపెట్టారని, దళిత ఓట్ల కోసమే ఇదంతా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందించి 'ఎవరేం మాట్లాడిన మేం పట్టించుకోం. దళితులకు లబ్ధి చేకూర్చడానికే దళితబంధు తీసుకొచ్చాం. వందశాతం మాది రాజకీయ పార్టీ. పథకాలతో ప్రజల మనసులు గెలిచేం దుకుకే. ఓట్ల కోసమే అనుకున్నా నష్టంలేదు. సమాజంలో వారు తలెత్తుకుని బతకాలి' అని వ్యాఖ్యానించారు. ఇది కూడా వాస్తవమే. సమస్య ఎలా ఉన్నా, సందర్భం ఎలాంటిదైనా దళితుల జీవితాలు బాగుపడాలన్నది ముఖ్యమైన అంశం. ప్రారంభించిన తర్వాత నిధులు ఎక్కడినుంచి తెస్తారని, ఈ పథకం నీరుగారు తుందని అందరూ విమర్శల వర్షం కురిపించారు. కానీ అనుమానాలన్నీ పటాపంచాలు చేస్తూ ఉప



ఎన్నిక తర్వాత సంవత్సర కాలంలోనే

పథకం ఫలితాలు దళితుల అనుభవంలోకి వచ్చాయి. చాలా మంది భావిస్తున్నట్టుగా ఈ స్కీం ద్వారా ఇచ్చే రూ.10లక్షలు నేరుగా దళిత కుటుం బాలకు ఇవ్వడం లేదు. వారి ఆర్థిక అభివృద్ధి కోసం వారికి ఇష్టమైన బిజినెస్ పెట్టుకోవడానికి, కావలసిన వస్తువులు, మెటీరియల్, పనిముట్లు, యంత్రాల కోసం పర్చేజింగ్ ఎస్టీమేషన్ ఆధారంగా డైరెక్ట్‌గా ఆయా సంస్థలకే చెల్లిస్తారు. లబ్ధిదారులలో మినీ డెయిరీ, సర్వీసెస్, సప్లయిస్, రిటైల్స్ వంటి వ్యాపా రాలకు అందజేశారు. దళిత కుటుం బాలు విత్ డ్రా చేసుకోని వ్యక్తిగతంగా ఉపయోగించు కోవడానికి వీలు లేదు. వ్యాపార విస్తరణ కోసం మాత్రమే అవసరమైన పరిశీలనలు జరిపి సరఫరా సంస్థలకు చెల్లిస్తారు. వారు ఎంచుకున్న వ్యాపారం, వృత్తి, ఉత్పత్తి ద్వారా రోజువారి, నెలవారి ఆదాయం దళిత కుటుంబాలు పొందేందుకు ఉద్దేశించిన గొప్ప పథకంగా చెప్పొచ్చు. అధికారులు వారానికి రెండుసార్లు రివ్యూ నిర్వహించడం, పథకం అమలు కోసం క్షేత్రస్థాయిలో కృషి చేయడం అభినందించాల్సిన అంశం. లబ్ధిదారులకు అవగాహనా సదస్సులు, బిజినెస్‌ను ఎంచుకోవడంలో మెలికలు వంటి అనేక అంశాలలో గైడెన్స్ ఇవ్వడం మంచి అంశాలు.

పథకంలో 101 రకాల యూనిట్లు

పథకంలో భాగంగా గ్రౌండింగ్ చేసిన యూనిట్లు ప్రధానంగా ఆరు రంగాలు 101రకాల వృత్తుల సంబంధించినవిగా ఉన్నాయి. వారు ఎంచుకున్న పని, వ్యాపారంలో అనుభవం ఉండి విభిన్న రకాల యూనిట్లు, వృత్తులు ఎంచుకున్న ఏడు వేల పైచిలుకు లబ్ధిదారుల్లో ఎనభై శాతం పైగా యూనిట్లు, లబ్ధిదారులు తమ ఆర్థిక అభివద్ధికి తోడ్పడే విధంగా ఉన్నాయి. మంచి ఫలితాలే వస్తున్నాయని చెప్పొచ్చు. ఉదాహరణకు వీణవంక మండల కేంద్రంలో 20వరకు బుడిగ జంగాల కుటుంబాలు ఉన్నాయి. కాలినడకన లేదా టూ వీలర్స్ పైన ఊరూరా తిరిగి చిన్న, చిన్న వస్తువులు అమ్ముకునేవారు. ఇప్పుడు దళిత బంధు ద్వారా పొందిన ఆర్థిక సహాయంతో గూడ్స్, ఆటో ట్రాలీలు కొనుగోలు చేసుకున్నారు. వంటింటి సామాన్లు ఊరూరికి తిరిగి అమ్ముకుంటూ నెలకు రూ.15 వేలనుండి 20వేల ఆదాయం పొందుతున్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన లబ్ధిదారు ఒకరికి దళిత బంధు మంజూరయ్యింది. దీంతో అతను "ఆటోమొబైల్స్ స్టార్"ను స్థాపించారు. నెలకు రూ.40 వేల నుంచి 50వేలు సంపాదిస్తున్నారు. మెడికల్ షాపులో పనిచేసిన అనుభవం ఉన్న ఇద్దరు దళిత బంధు లబ్ధి దారులు కలసి సొంతంగా మెడికల్ స్టోర్ ప్రారంభించారు. వీరు మరో ముగ్గురు వర్కర్లను కూడా నియమించు కున్నారు. అన్ని ఖర్చులూ పోనూ ఒక్కరికి నెలకు రూ.30వేల వరకు సంపాదిస్తున్నారు. ఇలా దళిత బంధు పథకంలో అత్యంత విజయవంతమైన కొన్ని యూనిట్ల విజయగాథ. నైపుణ్యత, అనుభవం, ఆసక్తి ఉండి ఆస్తిపాస్తులు లేక బ్యాంకుల నుండి లోన్లు కూడా పొందలేని అనేక మంది దళితులు ఈ పథకాన్ని బాగా ఉపయోగించుకుంటున్నారు. మొదటి విడతతో పోల్చినప్పుడు రెండో విడతలో అవి నీతి జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. కొంత మంది దళారులు అధికారులతో కుమ్మక్కై పైరవీల కోసం లబ్ధి దారుల నుంచి డబ్బులు తీసుకున్నట్టు బాధితులు బహిరంగ విమర్శలు చేశారు. ఇలాంటి మంచి పథకంలో అవినీతి, అక్రమాలు జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లబ్ధిదారులు యూనిట్లను ఎంచుకునే విషయంలో, మార్కెటింగ్ చేసే విషయంలో సరైన గైడెన్స్ ప్రకటించాలి. వినియోగించుకోకుండా బ్యాంకు లోనే ఉన్న డబ్బులకు డిపాజిట్ రూపంలో ప్రతినెలా లబ్ధిదారులకు వడ్డీ ఇవ్వాలి. భూమి కొనుగోలులాంటి వాటికి అవకాశం ఇస్తే పథకం మరిన్ని దళిత కుటుంబాల్లో వెలుగులు నింపుతాయి. ■



కమిడి సతీష్‌రెడ్డి
9848445134

జోరుగా 'బడిబాట'

తెలంగాణ రాష్ట్రంలో ఏమన ఊరు-మన బడి'కి ఆదరణ పెరిగింది. ఆంగ్లమాధ్యమ బోధనపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆసక్తి కనబుస్తున్నారు. సర్కారు బడుల రూపురేఖలు మారనున్నాయి. ఈ సారి భారీగా ఎన్‌రోల్‌మెంట్ పెరగనుంది. సర్కారు బడుల్లో పిల్లల నమోదు సంఖ్య పెంచడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది. ముఖ్యంగా 'మన ఊరు-మన బడి' కార్యక్రమం ద్వారా కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే కార్యక్రమానికి సర్కారు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. మరో వైపు నూతన విద్యాసంవత్సరం ప్రారంభమవుతుండటంతో పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం గురించి వివరిస్తున్నారు. సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచే దిశగా బడిబాట కార్యాచరణ అమలు చేస్తున్నారు. సర్కారు బడుల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసు కుంటుంది. ఏటా బడిబాట కార్యక్రమాన్ని జూన్‌లో నిర్వహిస్తుంటారు. గత విద్యాసంవత్సరం నుంచి 'మన ఊరు-మన బడి' కార్యక్రమాన్ని అమల చేస్తుండటంతో పాఠశాలలకు మహర్దశ పట్టింది. అన్ని జిల్లాలలో తొలి విడతగా గుర్తించ బడిన సర్కారు పాఠశాలలను 'మన ఊరు-మన బడి' కింద ఎంపిక చేశారు. ఇప్పటికే ఆయా పాఠశాలల్లో అభివృద్ధి పనులు కూడా పూర్తి అయినాయి. ప్రయివేటుకు దీటుగా మౌలిక వసతులు పెరగనున్నాయి. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరిగింది. ఆంగ్ల మాధ్యమంలో పిల్లలు ఇబ్బందులు పడతారనే ఉద్దేశంతో పాఠ్యపుస్తకాల్లో కూడా ఓవైపు తెలుగు, మరోవైపు ఆంగ్లంలో పాఠ్య పుస్తకాలను ముద్రించి పంపిణీ చేయనున్నారు. పిల్లల విద్యాభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించి వారిని చేర్పించేలా కార్యాచరణ సిద్ధం చేశారు. అన్ని జిల్లాల్లో బడిబాట కార్యక్రమం ముమ్మరంగా



కొనసాగుతుంది. ఈ సారి ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ పెంపుపై ప్రత్యేక దృష్టి సారించారు. బడిబాటలో భాగంగా ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బడీడు పిల్లలను బడిలో చేర్పు కుంటున్నారు. మన ఊరు - మన బడి కార్యక్రమంలో మొదటి విడత నిధులు విడుదల అయ్యాయని, వాటితో నీటివసతి, విద్యుద్దీకరణ, శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టారు. ప్రతీ రోజు ఆయా పాటశాలలో విధులు నిర్వహిస్తూవున్న ఉపాధ్యాయులు ఉదయం 7 నుండి 11 గంటల వరకు గ్రామాలలో తిరుగుతూ ఎండ వేడమిని సైతం లెక్క చేయకుండా బడి బాట కార్యక్రమంలో పాల్గొంటూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు తల్లిదండ్రులకి చెపుతూ ఉన్నారు. ఇంటి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ఉన్నారు. జిల్లా అధికారులు కూడా ఎప్పటి కప్పుడు బడిబాట కార్యక్రమం మీద సమీక్షా సమావేశం నిర్వహించి సలహాలు సూచనలు ఇస్తూవున్నారు. జూమ్ సమావేశాలు నిర్వహించి బడిబాట కార్యక్రమం విజయవంతంలో ప్రజా ప్రతినిధులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు, యువత, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, మహిళా సంఘాలు, అంగన్‌వాడీ టీచర్లు భాగస్వామ్యవుతున్నారు. సర్కారు బడి... కొలువులకు నిధి. ప్రభుత్వ బడుల రక్షణ మనందరి విధి. ■

కొత్తగా విద్యార్థుల ప్రవేశాలు పెంచడంపై విద్యాశాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. అందులో భాగంగా ఈ నెల 3 నుంచి ప్రొఫెసర్ జయశంకర్ పేరిట బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఈ నెల 9వరకు కొనసాగనున్నది. ఆ తర్వాత 12 నుంచి 17 వరకు రోజు వారీగా పాఠశాల స్థాయిలో వివిధ కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రతీ రోజు బడిబాటలో నూతన ప్రవేశాలు భారీగా జరుగుతూవున్నాయి. అనేక జిల్లాలలో చాలామంది పిల్లలు సర్కారు బడుల్లో చేరేందుకు పేర్లు నమోదు చేసుకున్నారు. అయితే ఇందులో ప్రయివేటు పాఠశాలల నుంచి సర్కారు బడుల్లో చేరే వారి పిల్లల సంఖ్య ఎక్కువగా ఉండటం విశేషం. ఎండను లెక్క చేయకుండా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు బృందాలు, విడిగా ప్రతీ విద్యార్థి, వారి తల్లి దండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రచారం చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నుంచి కూడా పిల్లలు భారీగానే చేరుతున్నారు. బడి బాట కార్యక్రమం అమలులో భాగంగా తొలి రోజు పాఠశాల పరిధిలోని ఆవాస ప్రాంతాల్లో పిల్లల వివరాలను ఆయా పాఠశాలల టీచర్లు ఇంటింటికి తిరిగి నమోదు చేశారు. ప్రధానంగా బడిబాట ప్రాధాన్యంపై ర్యాలీలు, కరపత్రాల పంపిణీ, తల్లిదండ్రులతో సమావేశం, మన ఊరు-మన బడి పథకం ద్వారా సమకూరే మౌలిక సదుపాయాలు,

'ఆత్మనిర్భర్' అంటే ఇదేనా?



గత దశాబ్ద కాలంగా పార్లమెంటు, శాసనసభల ఎన్నికలంటే జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు కేవలం ఉచితాలు, సంక్షేమ పథకాలు తోనే ఎన్నికల్లో నిలబడటం, అధికారాన్ని కైవసం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఉచితాలు జనాలకు ప్రస్తుత పరిస్థితుల్లో ఆశించడం సహజం. ఎందుకంటే ధరలు పెరిగి నానాయాతన పడుతున్నారు. అయితే ఇది ఎంతకాలం? ఇదేనా స్వాతంత్ర్య సమర యోధులు, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన స్వయం ప్రతిపత్తి కలిగిన దేశంగా, ప్రతీ ఒక్కరూ ఆత్మాభి మానంతో తలెత్తుకుని నిలబడే దేశమని మేధోమథనం చేసే పరిస్థితి నెలకొంది. దేశంలో పేదరికం నిర్మూలనకు, మహిళా అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేయడం మంచిదే కానీ కేవలం అధికారం చేపట్టడానికి అపరిమితమైన ఉచితాలు పథకాల పేరుతో కేంద్రం తోపాటు దాదాపు అన్ని రాష్ట్రాలు పీకల్లోతు అప్పుల్లో కూరుకు పోతున్నారు. ఒక పార్టీకి మించి మరొకటి ఉబ్బిడిదబ్బిడిగా ఉచితాలు తమ రాజకీయ మ్యానిఫెస్టోలో పొందు పరుస్తూ ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ గద్దె నెక్కు తున్నారు...ఈ రకమైన పాలన ఆత్మ నిర్భర్ భారత్‌కు ఊతం ఇస్తుందా.... ఆలోచన చేయాలి.

దేశ ప్రజలు తమ కాళ్ళపై తాము స్వతంత్రంగా బతికే పరిస్థితి కల్పించడానికి ముఖ్యంగా విద్యా వైద్యం అందించేందుకు పార్టీలు తమ మ్యానిఫెస్టోను సిద్ధం చేసుకోవాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలి. కనీస అవసరాలైన కూడు, బట్ట, నివాసం అందించే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. అధిక ధరలకు కళ్లెం వేయాలి. పర్యావరణ పరిరక్షణకై పాటుపడాలి. అవినీతి రహిత దేశంగా భారత్ ను నిర్మించాలి. రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు కృషిచేయాలి. ముఖ్యంగా పారిశ్రామిక రంగాలు అభివద్ధి చెందేలా చర్యలు చేపట్టాలి. ఉత్పత్తి పెంచుట ద్వారానే ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడుతుందని గ్రహించాలి. ఎగుమతులు పెరగడం ద్వారానే విదేశీ మారక ద్రవ్య నిల్వలు పెరుగుతాయి అని గ్రహించాలి. రెనె వబుల్ ఎనర్జీ వాడకం పెంచాలి. తద్వారా పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం నివారణ జరుగుతుందని, వాటికి ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యంగా 2024లో, త్వరలో జరిగే వివిధ రాష్ట్రాల శాసనసభల ఎన్నికల సందర్భంగా దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ నిర్మూలనకు, అధిక ధరలు తగ్గించే మార్గాలు ప్రధాన అజెండాగా వివిధ రాజకీయ పార్టీల ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించుకోవాలి. భవిష్యత్తులో 500 ట్రిలియన్ డాలర్లు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా, అభివద్ధి చెందిన దేశంగా భారత్ నిలబడాలంటే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి కృషి చేయాలి. కుల,మత, ప్రాంతీయ, భాషా లింగ ఆధారంగా ప్రజల మధ్య చిచ్చు పెట్టే సంస్కృతికి స్వస్తి పలకాలి. దేశ వ్యాప్తంగా ప్రజల వాస్తవ పరిస్థితిని మార్చే విధంగా ప్రణాళికలు ప్రకటించాలి. పేదరికం, అవిద్య, అనారోగ్యం, అవినీతి వంటి రుగ్మతలపై ఎన్నికల సమర శంఖారావం పూరించాలి. చరిత్ర పాఠాలను తొలగించుట ద్వారా, పేర్లు మార్పు చేయడం ద్వారా దేశ భవిష్యత్తు మారదు అని గ్రహించాలి.

ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను కార్పొరేట్లకు ధారాదత్తం చేయుట మానుకోవాలి. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేయడం మానుకోవాలి. ఈ 21వ శతాబ్దంలో ఆధునీకరణ సమాజంలో మన దేశ ప్రజలు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుని ప్రపంచ వ్యాప్తంగా అభివద్ధి చెందిన దేశాలతో పోటీపడే వారిగా తీర్చిదిద్దాలి. మూఢ నమ్మకాలు, అశాస్త్రీయ ఆలోచనల వైపు పయనించేటట్లు చేయరాదు. ముఖ్యంగా యువత, ఓటర్ల విజ్ఞతతో రాబోయే ఎన్నికల్లో తమ భవిష్యత్‌కు భరోసా కల్పించే పార్టీలకు అండగా నిలవాలి. తాత్కాలిక ఉపశమనాలు, ఉద్రేకాలకు లోనుకాకుండా, తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దే వారిని అక్కున చేర్చుకోవాలి. దేశ సంపద కొంతమంది పెట్టుబడిదారుల చేతిలో పెట్టే సంస్కతికి స్వస్తి చెప్పే పార్టీల వైపు చూడాలి. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక లోకానికి, యువత, మహిళల అభ్యున్నతికి పాటుపడే రాజకీయ పార్టీల వైపు ఓటర్లు దష్టి సారించాలి.

-రాపుశ్రీ

నేడోరేపో కేరళకు నైరుతిపవనాలు

(మొదటిపేజీ తరువాయి)

పరిస్థితి అట్లాగే కొనసాగుతున్నది. ఓ వైపు ఎండలు మండిపోతున్నాయి. వడగాల్పులు వీస్తున్నాయి. మరోవైపు కొన్న ప్రాంతాల్లో వర్షం పడుతున్నది. రాష్ట్రంలో వచ్చే నాలుగైదు రోజులు ఉష్ణోగ్రతలు చాలా ప్రాంతాల్లో 45 డిగ్రీలకుపైనే నమోదయ్యే అవకాశముంది. అదే సమయంలో ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బుధవారం రాత్రి పది గంటల వరకు రాష్ట్రంలో 130కిపైగా ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం మొగలగిద్దెలో అత్యధికంగా 6.9 సెంటీమీటర్ల భారీ వర్షం పడింది. 25 ప్రాంతాల్లో మోస్తరు వాన పడింది.

తంగుల(కరీంనగర్)	45.8 డిగ్రీలు
మేడారం(ములుగు)	45.5 డిగ్రీలు
దామరచర్ల(నల్లగొండ)	45.3 డిగ్రీలు
మునగాల(సూర్యాపేట)	45.1 డిగ్రీలు
మహదేవపూర్(జయశంకర్)	45.1 డిగ్రీలు

ఆగని హింస

(మొదటిపేజీ తరువాయి)

కాల్పుల్లో టోన్సింగ్‌కు బుల్లెట్ గాయమైంది. దీంతో పోలీసుల భద్రత నడుమ అంబులెన్సులో ఆస్పత్రికి వెళ్తున్న క్రమంలో మెయిటీ గ్రూపు వాహనాన్ని అడ్డుకున్నది. నిప్పంటించి దారుణానికి తెగబడింది. "మే 3 నుంచి మేము అనేక వేధింపులను ఎదుర్కొంటున్నాము. కానీ, ఆదివారం నాటి ఘటన దారుణం" అని మృతుల బంధువుల్లో ఒకరైన పోలెన్‌లాల్ హాంగ్సింగ్ అన్నారు. "శరీరాలు కాలిపోయాయి. బూడిదలో కొన్ని ఎముకలు మాత్రమే కనిపించాయి" అని పావోలెన్‌లాల్ అనే పాఠశాల ఉపాధ్యాయుడు చెప్పారు. పోలీసులెవరూ తనను సంప్రదించలేదనీ, తాను పోలీసు స్టేషన్‌కు వెళ్లడానికి భయపడుతు న్నానని అంబులెన్స్ దాడిలో తన కొడుకు, భార్యను కోల్పోయిన జాషువా హాంగ్సింగ్ తెలిపారు. ఎస్పీ ఎదుటే అంబులెన్సుకు నిప్పంటిం చారనీ, ముగ్గురు వ్యక్తులు మరణించారని తమకు తెలిసిందని అస్సాం రైఫిల్స్, ఆర్‌ఏఎఫ్ వర్గాలు తెలిపాయి.

అమిత్ షా ఇంటి వద్ద నిరసన

(మొదటిపేజీ తరువాయి)

హోం మంత్రి అమిత్ షా నివాసం బయట నిరసన ప్రదర్శనను నిర్వహించారు. 'సేవ్ కుకీ లైవ్స్(కుకీల ప్రాణాలను కాపాడండి)' అనే సందేశాలతో కూడిన ప్లకార్డులను వారు ప్రదర్శించారు. నినాదాలు వినిపించారు. అయితే, ఆందోళనకారుల్లో నలుగురిని సమావేశం కోసం హోం మంత్రి నివాసంలోకి అనుమతించారు. మిగతావారిని జంతరమంతర్‌కు తరలించారు. కాగా మణిపూర్‌లో చెలరేగిన హింస కారణంగా ఇప్పటి వరకు దాదాపు 98 మంది మరణించగా, 310 మందికి పైగా గాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 37,450 మంది ఆశ్రయం పొందుతున్నారు.

గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలలకూ స్వంత భవనాలు నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర సదస్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. వాటిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని, కౌన్సెలింగ్ నిర్వహించాలని కోరింది. అన్ని సొసైటీల్లోనూ ఏకరూప పరిపాలన అమలు చేయాలని సూచించింది. విద్యార్థుల మెస్ చార్జీల పెంపు ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఉపాధ్యాయులకు శ్రమకు తగిన వేతనాలు (పారిటీ స్కేల్స్) అమలు చేయాలని కోరింది. గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం దశలవారీ పోరాట కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. ఆగస్టు ఐదో తేదీన హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్టు ప్రకటించింది. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల రాష్ట్ర సదస్సును బుధవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్యకు విజయవంతమైన నమూనాగా ఉన్నాయని చెప్పారు. గురుకుల విద్యార్థులు సాధించిన విజయాల వెనుక ఉపాధ్యాయుల శ్రమ, అంకితభావం అంతర్లీనంగా ఉందన్నారు. వారి శ్రమను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరముందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వందల సంఖ్యలో ఏర్పాటు చేసిన గురుకులాలకు వెంటనే శాశ్వత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల మెస్ చార్జీలు 25 శాతం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో పాఠశాలల ప్రారంభం నాటికే ఉత్తర్వులివ్వాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలే మార్గమని చెప్పారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయులు పాఠ్యబోధనతోపాటు హౌజ్ మాస్టర్, కేర్‌టేకర్, డిప్యూటీ వార్డెన్, సూపర్‌వైజరీ స్టడీస్, నైట్ స్టే, ఎస్కార్ట్ తదితర ఎన్నో విధులను నిర్వహిస్తున్నారని అన్నారు. 24క్ష్మీ7 పనిచేస్తూ విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుతున్నారని చెప్పారు. అయినా ఉపాధ్యాయుల శ్రమకు తగిన వేతనం గానీ, కష్టానికి తగిన గుర్తింపుగానీ లభించటం లేదన్నారు. నిర్వహణలో ఏమాత్రం తేడావచ్చినా కఠిన శిక్షలు విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు శారీరక శ్రమతో పాటు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని అన్నారు. వారిపై బోధనేతర పనుల భారం తగ్గించాలని, స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక్కో సొసైటీలో ఒక్కో రకంగా పరిపాలన, ఆజమాయిషీ కొనసాగుతున్నదని చెప్పారు. బోధనా సమయాల్లో సైతం ఏకరూపత లేదన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతోపాటు సమాన సంఖ్యలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, గెస్ట్, పార్ట్ టైం టీచర్లు పనిచేస్తున్నారని వివరించారు. వారికి కనీస వేతనాలు లభించటం లేదన్నారు. ఈ క్రమంలో గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం దశలవారీ పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ కోశాధికారి టి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సింహాచలం, గురుకుల ఉపాధ్యాయుల ప్రతినిధులు సృజన, ఎల్లయ్య, రాంబాబు, మహేష్, లివిన్ స్టన్, రామకృష్ణ, దామోదర్, శ్రీనివాస్, ఆంజనేయులు, అబిద్ పాషా, నరసింహ, అరుణా దేవి, రాజశ్రీ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

దశలవారీ కార్యాచరణ

- జూన్ 13 నుంచి 17 వరకు అన్ని సొసైటీల కార్యదర్శులకు, మంత్రులకు చార్టర్ ఆఫ్ డిమాండ్లతో కూడిన నోటీసులను సమర్పించాలి.
- జూన్ 26/27 తేదీల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలి. భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలి.
- జులై 17న జిల్లా కేంద్రాల్లో నిరసన దీక్షలు
- ఆగస్టు 5న హైదరాబాద్ లో మహాధర్నా

సీబీఐ విచారణకు నో

భువనేశ్వర్ : బాలాసోర్ రైలు ప్రమాదంపై సీబీఐ విచారణ జరపడాన్ని 12 ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించాయి. నిస్పాక్షిక విచారణ జరగాలంటే రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తక్షణమే రాజీనామా చేయాలని, ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశాయి. కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ (ఎం), సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీ, ఎన్సీపీ, ఆర్పీఐ, ఆప్,, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్, సీపీఐ (ఎంఎల్) రెడ్ స్టార్, ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్, సమతా క్రాంతిదళ్ పార్టీల ఒడిశా రాష్ట్ర శాఖలు సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించాయి. సీబీఐ విచారణను తాము తిరస్కరిస్తున్నామని ఆ పార్టీలు స్పష్టం చేశాయి. కేంద్ర దర్యాప్తు సంస్థ బీజేపీ ఆదేశానుసారం నడుచుకుంటుందని అవి విమర్శించాయి. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేయాలని, కోర్టు పర్యవేక్షణలోనే విచారణ జరగాలని డిమాండ్ చేశాయి. అయితే ఒడిశాలోని అధికార బీజేడీ మాత్రం సీబీఐ దర్యాప్తును స్వాగతించింది. రైలు ప్రమాదం వెనుక ఉన్న అసలైన దోషిని పట్టుకొని శిక్షిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. రైల్వే మంత్రిత్వ శాఖ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని, దీనికి బాధ్యత వహించి మంత్రి వైష్ణవ్ రాజీనామా చేయాలని ఒడిశా పీసీసీ అధ్యక్షుడు శరత్ పట్నాయక్ విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.

అఖిలేశ్‌ను కలిసిన కేజ్రీవాల్

లక్నో : ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్.. ఎస్పీ చీఫ్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్‌ను కలిశారు. కేంద్రం తీసుకొచ్చిన వివాదాస్పద ఢిల్లీ ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పలువురు ముఖ్యమంత్రులు, పార్టీల నాయకులను కలిసి మద్దతు కూడగడుతున్న కేజ్రీవాల్ ఇప్పుడు లక్నోలో అఖిలేశ్‌తో సమావేశమయ్యారు.

ఈ సమావేశానికి పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌తో పాటు పలువురు ఆప్ నేతలు కూడా హాజరయ్యారు. " ఆర్డినెన్సు ప్రజాస్వామ్య వ్యతిరేకమైనది. సమాజ్‌వాది పార్టీ మీతో (ఆప్) ఉన్నది, మీకు మద్దతిస్తుందని నేను మీకు హామీ ఇస్తున్నాను" అని కేంద్రం ఆర్డినెన్సుపై అఖిలేశ్ యాదవ్ అన్నారు. ఇటు వీరిద్దరి సమావేశం రాజకీయంగానూ చర్చకు దారి తీసింది. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనుండటం, ఇప్పటికే బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఐక్యతకు పిలుపునిస్తున్న నేపథ్యంలో ఈ ఇద్దరి నాయకుల మధ్య భేటీ ప్రాధాన్యతను సంతరించుకున్నది.

ఇద్దరు పెద్ద నాయకులు సమావేశమైనపుడు రాజకీయాల్లో కొత్త దిశ నిర్ణయించబడుతుందనేది సుస్పష్టమని ఎస్పీ కీలక నేత సునీల్ సింగ్ సజన్ అన్నారు. బీజేపీయేతర పార్టీలు కలిసి వస్తే రాజ్యసభలో ఈ ఆర్డినెన్సు వీగిపోతుందని కేజ్రీవాల్ అన్నారు. 2024లో మోడీ ప్రభుత్వం రాదనే గట్టి సందేశాన్ని ఇది పంపుతుందని తెలిపారు. రాజ్యసభలో మద్దతు తెలుపుతామని హామీనిచ్చిన అఖిలేశ్‌కు కేజ్రీవాల్ ధన్యవాదాలు చెప్పారు.

వైష్ణవ్ ఓ హీరో అట !

న్యూఢిల్లీ : బీజేపీ ఎప్పుడు సంక్షోభంలో చిక్కుకున్నా, ప్రజాగ్రహాన్ని చవిచూసినా ఆ పార్టీ అనుకూల యంత్రాంగం వెంటనే రంగంలోకి దిగుతుంది. పార్టీపై వచ్చిన విమర్శలకు జవాబు ఇవ్వడానికే కాదు... ప్రతికూల పరిస్థితులను సైతం అనుకూలంగా మార్చేసేందుకు అది సిద్ధంగా ఉంటుంది. బాలాసోర్ రైలు ప్రమాదం నేపథ్యంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజీనామా చేయాలంటూ ఓ పక్క ప్రతిపక్ష పార్టీలన్నీ ముక్తకంఠంతో డిమాండ్ చేస్తుంటే బీజేపీ అనుకూల సోషల్ మీడియా మాత్రం ఈ వార్తకు ఏ మాత్రం ప్రాధాన్యం ఇవ్వలేదు. పైగా వైష్ణవ్‌ను హీరోగా చిత్రించేందుకు ఆపసోపాలు పడుతోంది. దుర్ఘటన జరిగిన వెంటనే మంత్రివర్యులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారని, శిథిలాల తొలగింపును దగ్గరుండి పర్యవేక్షించారని, రైలు పట్టాల పక్కనే కూర్చుని అధికారులు, సిబ్బందితో చర్చించారని, పట్టాల పక్కనే నడుస్తూ పరిస్థితిని నిశితంగా గమనించారని...ఇలా రకరకాల కథనాలను బీజేపీ అనుకూల మీడియా వండి వారుస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే వైష్ణవ్ అంతా తానై, అన్నీ తానై వ్యవహరిస్తున్నారని కితాబులు ఇస్తోంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు నవీన్ పట్నాయక్, మమతా బెనర్జీలు కూడా దుర్ఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లినప్పటికీ మీడియాలో వారికి అంత ప్రాధాన్యత లభించలేదు. ఇరవై మూడు నెలల క్రితం రైల్వే మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వైష్ణవ్ ఇంత సంక్లిష్ట పరిస్థితిని ఎన్నడూ చవిచూడలేదు. పైగా ప్రమాదం జరిగిన ఒడిశాతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. వైష్ణవ్ ఐఎఎస్ అధికారిగా ఆ రాష్ట్రంలో పనిచేశారు. బాధితులకు, వారి కుటుంబాలకు సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అహర్నిశలూ కృషి చేస్తున్నప్పటికీ వైష్ణవ్ మాత్రం క్రెడిట్ అంతా తనకే దక్కాలన్నట్లు ప్రవర్తిస్తున్నారు. ఆయన శుక్రవారం నుండి ఇప్పటి వరకూ ఆరుసార్లు ట్విటర్‌లో ట్వీట్ చేశారు. తాను సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్నానని, వివిధ ప్రాంతాల నుండి సహాయక బృందాలను రప్పించానని మొదటి ట్వీట్‌లో చెప్పుకున్నారు. ఆ తర్వాత నష్టపరిహారంపై మరో ట్వీట్ చేశారు. అనంతరం చేసిన రెండు ట్వీట్లలో ట్రాక్‌ల పునరుద్ధరణ గురించి ప్రస్తావించారు. మరమ్మతుల అనంతరం ఆ మార్గంలో రాకపోకలు సాగించిన రైళ్లకు పచ్చజెండా ఊపుతున్నట్లు రెండు వీడియోలు కూడా పోస్ట్ చేశారు. ఈ రెండింటినీ రాత్రి సమయంలో తీశారు. ఒక వీడియోలో రైల్వే సిబ్బంది, అధికారులు 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' అంటూ నినాదాలు చేయడం కన్పించింది. ఘోర ప్రమాదం జరిగి జాతి మొత్తం కలవరపడుతుంటే ఇది నినాదాలు చేయాల్సిన సమయమా అని పలువురు ప్రశ్నించారు. ఇంతటి విషాదంలోనూ వీరి ప్రచార్భాటాలను చూస్తుంటే..బాధితుల పట్ల వీరి చిత్తశుద్ధి ఏమిటో బోధపడుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఏదేమైనా బీజేపీ అనుకూల మీడియా మాత్రం వైష్ణవ్‌ను ఆకాశానికి ఎత్తేసింది. మోడీ నాయకత్వంలో పనిచేస్తున్న ఇలాంటి సమర్థుడు, నైతిక విలువలు కలవాడు, అంకితభావం కలిగిన నాయకుడిని రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయని మిన్నీ రజ్దాన్ అనే ఓ స్వామిభక్తుడు వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు మీ తలపై తుపాకీని గురిపెట్టినపుడు నిజమైన నాయకత్వాన్ని ప్రదర్శించారంటూ సివిల్ ఇంజనీర్ అన్నూ ట్వీట్ చేశారు. మరో ట్వీటర్ రితేష్ కుమార్ ఓ అడుగు ముందుకేసి ఆధునిక భారతావనికి వైష్ణవ్ ఓ దిక్సూచి వంటివాడని కీర్తించారు

కనీస వేతనాల సలహామండలిలో కేంద్ర కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర కనీస వేతన సలహా మండలిలో కేంద్ర కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో కార్మిక శాఖ ముఖ్యకార్యదర్శి ఐ.రాణికుముదినికి సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.కుమారస్వామి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ..రాష్ట్ర కనీస వేతన సలహా మండలిని ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

అందులో కొన్ని కేంద్ర కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం గత సాంప్రదాయాలకు భిన్నమైనదని తెలిపారు. కార్మిక సంఘాలకు విస్తృతంగా ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా కార్మికుల సమస్యలపై సమగ్ర చర్చ జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో కనీస వేతనాలు వర్తించే 73 షెడ్యూల్ ఎంప్లాయ్‌మెంట్స్ కాలపరిమితి ముగిసి చాలా ఏండ్లు గడుస్తున్నదన్నారు. సత్వరమే కొత్త జీవోలను విడుదల చేయాలనీ, కనీస వేతనాల సలహామండలిలోకి కేంద్ర కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 (ది యాక్ట్) మరియు ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ లోని సెక్షన్ 13 (2) కింద నోటీసు

వ. సంఖ్య	రుణగ్రహీత(ల) పేరు (ఎ)	తాకట్టు ఆస్తి వివరాలు (బి)	ఎన్‌పిఎ తేదీ (సి)	బకాయివున్న మొత్తం (రూ.) (డి)
1.	రుణ ఖాతా నం. HHLKUK00287415 1. నాగరాజు బళ్ళ 2. లావణ్య ప్రియదర్శిని మాదుగుల	ఫ్లాట్ నం. 7డి, మొదటి అంతస్తు (హౌస్ నం. 25-108/7/డి), "ఎంఆర్‌ఎఫ్ ఎంప్లాయీస్ హౌసింగ్ సొసైటీ" దక్షిణ భాగం, ప్లాట్ నం. 12, సర్వే నం. 255, రామచంద్రారెడ్డి నగర్, రామచంద్రాపురం, మెదక్ జిల్లా, హైదరాబాద్-502032, తెలంగాణ.	25.05.2023	25.05.2023 నాటికి రూ. 21,90,441.79/- (ఇరవై ఒక్క లక్షల తొంభై వేల నాలుగు వందల నలభై ఒక్క రూపాయలు మరియు డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే)

పైన పేర్లు ఇవ్వబడిన రుణ గ్రహీత(లు) రుణ ఖాతా(ల)లో ఆర్థిక క్రమశిక్షణను పాటించడంలో విఫలమయ్యారు మరియు కంపెనీ నిర్వహించే మామూలు వ్యాపార నిర్వహణలో కలిగించిబడిన నిర్వహించబడే ఖాతాల పుస్తకాల ప్రకారం, బకాయివున్న మొత్తాన్ని కాలమ్ డి సూచిస్తోంది.

రుణ గ్రహీత(లు) అప్పు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో పదేపదే విఫలమవుతున్న కారణంగా, రెగ్యులేటరి అథారిటి జారీచేసిన ఆస్తుల వర్గీకరణకు సంబంధించిన మార్గదర్శకాల లోపల సదరు రుణ ఖాతాను కంపెనీ నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది (కాలమ్ సిలో తేదీ నాటికి ఉన్నట్లుగా). అనంతరం, ప్రతి రుణగ్రహీతకు చట్టంలోని సెక్షన్ 13 (2) ప్రకారం నోటీసులు కూడా జారీచేయడమైనది.

పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుంచి 60 రోజుల లోపల అప్పటి వరకు అయినవడ్డీ, ఖర్చులు మరియు చార్జీలతో సహా, పైన కాలమ్ డి లో సూచించబడిన చెల్లించవలసిన బకాయిలు మొత్తాన్ని చెల్లించడం ద్వారా కంపెనీ పట్ల ఉన్న అతని/ఆమె బాధ్యతలను పూర్తిగా నెరవేర్చవలసిందిగా పై ...

... అవుట్‌స్టాండింగ్ బకాయిల పూర్తి మొత్తాన్ని రుణగ్రహీత సమర్పించవచ్చు. పైన తెలియజేసిన చట్టబద్ధంగా ప్రిన్స్క్రయిబ్ చేసిన కాల వ్యవధి లోపు సెక్యూర్డ్ ఆస్తిని రిడీమ్ చేసుకోవడంలో రుణగ్రహీత విఫలమైతే, ఆస్తిని రిడీమ్ చేసుకునేందుకు రుణగ్రహీతకు హక్కు లేదని కూడా గమనించాలి."

సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (13) నిబంధనల ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి ముందుగా రాతపూర్వక సమ్మతి లేకుండా, నోటీసులో ప్రస్తావించిన సెక్యూర్డ్ ఆస్తులు దేనినైనా విక్రయం, లీజు లేదా ఇతరత్రా (తన వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో కాకుండా ఇతరత్రా) బదిలీచేయకుండా మిమ్మల్ని ఇందుమూలంగా నిషేధించడమైనది.

స్థలం : హైదరాబాద్

ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున, అధీకృత అధికారి

Dr.Reddy's

ప్రకటన

కంపెనీల చట్టం 2013 ("చట్టం") యొక్క సెక్షన్ 124 (6) మరియు ఈ దిగువ తెల్పిన విధంగా సమయానుసారం అమలులో ఉన్న ("ది రూల్స్") కొరకు ఏవైని చట్టబద్ధమైన మార్పులు లేదా సవరణలతో సహా ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ & ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ మరియు రిఫండ్) రూల్స్ 2016 నిబంధనలను అనుసరించి కంపెనీ వాటాదారులకు ఈ క్రింది విధంగా తెలియజేయబడుచున్నది.

చట్టం మరియు రూల్స్‌లో తెలుపబడిన విధంగా వరుసగా 7 (ఏడు) సంవత్సరాలు లేదా అంతకన్నా ఎక్కువ కాలం వాటాదారులచే డివిడెండ్ క్లెయిం చేయబడని లేదా డివిడెండ్ చెల్లించబడని వాటాలు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ & ప్రొటెక్షన్ ఫండ్ (ఐఇపిఎఫ్) అథారిటీనకు బదలాయింపు చేయబడతాయి.

ఆర్థిక సంవత్సరం 2015-16తో పాటు తదుపరి 7 (ఏడు) వరుస సంవత్సరాల డివిడెండ్ లను చెల్లించని / క్లెయిం చేయని వాటాదారులకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న చిరునామాలకు కంపెనీ వ్యక్తిగతంగా నోటీసులు పంపుతూ, ఆగస్టు 30, 2023న లేదా అంతకన్నాముందు డివిడెండ్ క్లెయిం చేసుకోవలసిందిగా వారికి సలహా ఇవ్వడమైనది.

రూల్స్ యొక్క రూల్ 6 (3) ననుసరించి, పేరు, ఫోలియో నెం. / డిమాట్ అకౌంట్ నెం. మరియు బదలాయింపు చేయవలసిన వాటాల సంఖ్య యొక్క వివరాలు కలిగిన నివేదిక వాటాదారుల సమాచారం కొరకు మరియు తగు చర్యలు తీసుకొనుటకు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.drreddys.com పై అందుబాటులో ఉంచబడినది.

ఆర్థిక సంవత్సరం 2015-16 నుండి వారి డివిడెండ్లను క్లెయిం చేయని వాటాదారులు క్లెయిం డివిడెండ్ల కొరకు కంపెనీల రిజిస్ట్రార్ మరియు వాటా బదిలీ ఏజెంట్: మెస్సర్స్ బిగ్ షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, 306, 3వ అంతస్తు, రైట్ వింగ్, అమృతవిల్లే, యశోదా హాస్పిటల్ ఎదురుగా, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్-500 082 (ఇండియా) (ఇ-మెయిల్: bsshyd@bigshareonline.com) కు లేదా కంపెనీకి ఆగస్టు 30, 2023న లేదా అంతకన్నా ముందు వ్రాయవచ్చును. చెల్లుబాటయ్యే క్లెయిం చేయబడని వాటాలు ఐఇపిఎఫ్ కు బదలాయించబడతాయి.

ఐఇపిఎఫ్ కు బదలాయించబడిన చెల్లించబడని / క్లెయిం చేయబడని డివిడెండ్లు మరియు వాటాలను పొందగోరు సదరు వ్యక్తి వెబ్‌సైట్ http://iepf.gov.in/IEPF/corporates.html పై అందుబాటులోగల నిర్దేశిత వెబ్ ఫారం ఐఇపిఎఫ్-5 లో ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పించడం ద్వారా మరియు దానియొక్క ప్రతిని మరియు ఇతర డాక్యుమెంట్స్ కంపెనీ యొక్క నోడల్ అధికారికి పంపించడం ద్వారా ఐఇపిఎఫ్ నుండి డివిడెండ్లు మరియు వాటాలను క్లెయిం చేసుకొనవచ్చును. ఐఇపిఎఫ్‌నకు చెల్లించబడని లేదా క్లెయిం చేయబడని డివిడెండ్ మొత్తం మరియు వాటాలు బదలాయించిన తరువాత కంపెనీపై ఎటువంటి క్లెయిం చేయుటకు వీలులేదని దయచేసి గమనించగలరు.

ఈ ప్రకటన కంపెనీ వెబ్‌సైట్ www.drreddys.com మరియు స్టాక్ ఎక్ఛేంజ్‌ల వెబ్‌సైట్ www.bseindia.com మరియు www.nseindia.com పైన కూడా అందుబాటులో ఉంటుంది.

ప్రదేశం: హైదరాబాద్
తేది : జూన్ 07, 2023

డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ కొరకు
కె.రణధీర్ సింగ్
కంపెనీ సెక్రటరీ

డా. రెడ్డీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 8-2-337, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034, తెలంగాణ, ఇండియా
CIN:L85195TG1984PLC004507 Tel: 91 40 4900 2900, Fax: 91 40 4900 2999
Email: shares@drreddys.com Website: www.drreddys.com

GSS Infotech Limited
CIN No: L72200TG2003PLC041860
Regd. Office: Wing-B, Ground Floor, N Heights, Plot No. 12, TSIIC Software Units Layout, Madhapur, Serilingampally Mandal, Rangareddy District, Hyderabad-500081, Telangana, India
Tel: 91 40 4455 6600 | E-mail : Company.secretary@gssinfotech.com, www.gssinfotech.com

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఎదుట

... సంబంధిత వాటాదారులు మరియు క్రెడిటార్లు స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ కోసం కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్స్ 230 నుంచి 232 మరియు దీనితో పాటు చదవదగిన నిబంధనలకు అనుగుణంగా, కంపెనీల చట్టం,1956లోని నిబంధనలకు అనుగుణంగా ఒకవేళ సరైనదిగా అనిపించినట్టయితే సదరు సమావేశాల్లో పరిగణించాల్సి ఉంటుంది.

పైన పేర్కొన్న ఆదేశాలకు అనుగుణంగా కంపెనీల చట్టం, 2013 ("యాక్ట్")లోని వర్తింపదగిన నిబంధనలకు మరియు సర్క్యులర్స్‌కు అనుగుణంగా, కాలానుగుణంగా సవరించబడిన సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("సెబి ఎల్ఓడిఆర్") నిబంధనలకు అనుగుణంగా నోటీసు జారీ చేయడమేమనగా కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారుల యొక్క మరియు అన్‌సెక్యూర్డ్ క్రెడిటార్ల యొక్క సమావేశం వేర్వేరుగా నిర్వహించాలి, ఈ సమావేశాన్ని వీడియో కాన్ఫరెన్స్/ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా ("విసి/ఓఎవిఎం") ద్వారా దిగువ పేర్కొన్న షెడ్యూల్‌కు అనుగుణంగా నిర్వహించాల్సి ఉంటుంది. దిగువ పేర్కొన్న షెడ్యూల్‌లోని తేదీ మరియు సమయంలో కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారులు మరియు అన్‌సెక్యూర్డ్ క్రెడిటార్లు సమావేశానికి హాజరు కావాలి.

క్ర.సం.	సమావేశం యొక్క తరగతి	సమయం (ఐఎస్‌టి)	సమావేశం తేదీ
1	ఈక్విటీ వాటాదారులు	సా. గం. 04-00	05,జులై, 2023
2	అన్‌సెక్యూర్డ్ క్రెడిటార్లు	సా.గం. 05-00	05,జులై,2023

కంపెనీ వారు రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ("రిమోట్ ఇ-ఓటింగ్") సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్) ఏర్పాటు చేసిన సదుపాయం ద్వారా ఓటింగ్ నమోదు చేసే అవకాశాన్ని కల్పిస్తున్నారు. సంబంధిత సమావేశాల్లో ప్రతిపాదించబడిన తీర్మానాలపై ఈక్విటీ వాటాదారులు మరియు అన్‌సెక్యూర్డ్ క్రెడిటార్లంతా వారి యొక్క ఓటును నమోదు చేయవచ్చును. విసి/ఓఎవిఎం ద్వారా సమావేశంలో భాగస్వామ్యం అయ్యేందుకు అనుసరించాల్సిన సూచనలు, ఓటింగ్ నమోదు చేసే విధానం తదితర వివరాలు పొందుపర్చబడినవి.

పైన పేర్కొన్న సమావేశాలకు సంబంధించి డాక్యుమెంట్లతో పాటుగా దిగువ పేర్కొన్న విధంగా పొందుపర్చబడినది:

ఎ) 03, జూన్,2023 తేదీన ఈక్విటీ వాటాదారులకు, సభ్యుల యొక్క రిజిస్టర్‌లో పేర్లు నమోదయి ఉన్నవారు/02,జూన్,2023 తేదీన డిపాజిటరీల ద్వారా నిర్వహించబడుతున్న లబ్ధిదారులైన యజమానులు
(1) ఈక్విటీ వాటాదారులు ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలు మరియు ఆర్టీఏ/డిపాజిటరీల ద్వారా రిజిస్టర్ అయినవారు ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఓటు నమోదు చేయవచ్చును.

బి) 03, జూన్,2023 తేదీన అన్‌సెక్యూర్డ్ క్రెడిటార్లకు, కంపెనీ యొక్క రికార్డ్‌లో 31,మార్చి,2023నాటికి పేర్లు నమోదై ఉన్నవారు.
(1) అన్‌సెక్యూర్డ్ క్రెడిటార్లు ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలు కంపెనీ వద్ద రిజిస్టర్ చేసుకున్నారో వారంతా ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఓటు నమోదు చేయవచ్చును.

సమావేశాలకు సంబంధించిన నోటీసులు, సంబంధిత యాక్ట్‌లోని సెక్షన్స్ 230 మరియు 232తో పాటుగా చదవదగిన సెక్షన్ 102 మరియు సదరు యాక్ట్‌లోని ఇతర నిబంధనలు మరియు కంపెనీస్(కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్ అండ్ అమాల్గమేషన్స్) రూల్స్,2016 ప్రకారం స్కీమ్ యొక్క కాపీతో పాటుగా వివరణాత్మక స్టేట్‌మెంట్ ను కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.gssinfotech.com వద్ద పొందవచ్చును/డౌన్‌లోడ్ చేసుకోవచ్చును మరియు అదే విధంగా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్ www.bseindia.com and www.nseindia.com వద్ద నుంచి కూడా పొందవచ్చును. కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం నుంచి అన్ని పనిదినాల్లో సమయం ఉ.గం.10-00 నుంచి సా.గం.4-00 వరకు డాక్యుమెంట్లను ఉచితంగా పొందవచ్చును లేదా పైన పేర్కొన్న అప్లికెంట్ కంపెనీకి secretary@gssinfotech.com వద్ద ఇ-మెయిల్ చేసి సమావేశాల తేదీ నాటికి పొందవచ్చును. పైన పేర్కొన్న సమావేశాల యొక్క ఇ-ఓటింగ్ యొక్క కటాఫ్ తేదీ(రిమోట్ ఇ-ఓటింగ్‌తో పాటుగా) మరియు రిమోట్ ఇ-ఓటింగ్ యొక్క టైమ్ పిరియడ్‌ను పొందవచ్చును.

వివరాలు	ఈక్విటీ వాటాదారుల యొక్క సమావేశం	అన్‌సెక్యూర్డ్ క్రెడిటార్ల యొక్క సమావేశం
కటాఫ్ తేదీ	గురువారం, 29, జూన్, 2023	గురువారం, 29,జులై,2023
రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభ తేదీ& సమయం	ఆదివారం, 2,జులై,2023, సా.గం.9-00 (ఐఎస్‌టి)	ఆదివారం, 2,జులై,2023, ఉ.గం.9-00 (ఐఎస్‌టి)
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు తేదీ& సమయం	మంగళవారం, 2,జులై,2023, సా. గం.5-00 (ఐఎస్‌టి)	మంగళవారం, 4,జులై,2023, సా.గం.5-00 (ఐఎస్‌టి)

పైన పేర్కొన్న విధంగా సమావేశాలకు సంబంధించి రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓట్ నమోదు చేసే సౌకర్యం పైన పేర్కొన్న తేదీ మరియు సమయం తర్వాత నిలిపివేయబడుతుంది. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు నమోదు చేయాలని నిర్దేశించుకున్న సభ్యులు/క్రెడిటార్లు మాత్రమే సమావేశానికి హాజరు కావాలి మరియు పాల్గొనాలి, కానీ సమావేశం కొనసాగుతున్న సమయంలో మరోసారి ఓటింగ్ నమోదు చేసేందుకు వారు అనుమతించబడరు.

సభ్యులు ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలను రిజిస్టర్ చేసుకోలేదో వారంతా, వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలను రిజిస్టర్ చేసుకోవాలి. ఒకవేళ వాటాలు డీమ్యాట్ రూపంలో ఉన్నట్టయితేవారి యొక్క డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌ను సంప్రదించాలి, ఒకవేళ వారి యొక్క వాటాలు భౌతిక రూపంలో ఉన్నట్టయితే కంపెనీ యొక్క ఆర్టీఏ ...

... ipo@bigshareonline.com ...

తేది: 07-06-2023

సం/-
ఈక్విటీ వాటాదారుల మరియు అన్‌సెక్యూర్డ్ క్రెడిటార్ల యొక్క సమావేశాల నిర్వహణకు నియమించబడిన చైర్‌పర్సన్

बैंक ऑफ़ इंडिया BOI Bank of India

ఖైరతాబాద్ బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, పిటిఐ బిల్డింగ్, ఏసీ గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500 004, ఫోన్: 040-2332 3923, 2332 3924.

స్వాధీనతా ప్రకటన

దిగువ పేర్కొన్న సంతకందారు బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి ...

... ఆస్తి సంబంధించి ఇంటి నెం.4-31/6, ప్లాట్ నెం.146, సర్వేనంబర్లు 577, 583, 584 మరియు 585, ప్రతిపాదిత నిర్మిత విస్తీర్ణం 4692చ.అ, ప్లాట్ యొక్క విస్తీర్ణం 270.00 చ.గ. వెస్ట్ గాంధీ నగర్, నాగారం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, సదరు ఆస్తి శ్రీమతి డి.విజయలక్ష్మి, భర్త: డి.కృష్ణా రెడ్డి పేరిట ఉన్నది, దీని యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.143, దక్షిణం: 40' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.145, పడమర: ప్లాట్ నెం.147.

తేది: 2, జూన్, 2023
ప్రదేశం: హైదరాబాద్

బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి
ఖైరతాబాద్ బ్రాంచ్

ZEN TECHNOLOGIES LIMITED
Regd. Office : B -42 Industrial Estate, Sanathnagar, Hyderabad - 500 018, Telangana, India.
e-mail: cosec@zentechnologies.com, Phone No.+91 4023813281
CIN:L72200TG1993PLC015939

వాటాదారులకు ప్రకటన

విషయం: 1) చెల్లించని/క్లెయించేయని డివిడెండ్ల క్లెయించేయుటకు రిమైండర్.
2) ఇన్వెస్టర్స్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్‌కు కంపెనీ యొక్క క్లెయించేయని ఈక్విటీ వాటాల బదిలీ.
3) మీ హోల్డింగ్స్‌పై ఇమెయిల్, పాన్ మరియు బ్యాంకు వివరాల అప్‌డేషన్ తప్పనిసరి.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సవరించిన ఇన్వెస్టర్స్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ అండ్ రిఫండ్) రూల్స్, 2016 ("ది రూల్స్")తో చదువబడే కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 124 యొక్క నియమాలను అనుసరించి, ఐఇపిఎఫ్ అథారిటీకి ...

... టెక్నాలజీస్ లిమిటెడ్, సెలీనియం టవర్ బి, ప్లాట్ నెం.31 & 32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, టెలి నెం:040-6716 2222, 040 6716 1606, ఇమెయిల్ ఐడి : einward.ris@kfintech.com

For Zen Technologies Limited
ఎం.రాఘవేంద్ర ప్రసాద్
కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 7 జూన్, 2023

इंडियन बैंक Indian Bank — BANKING THAT'S # TWICE AS GOOD

ఫ్లెస్ట్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్
5-1-679, సురభ్ ఆర్కేడ్, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్-500001, ఫోన్ : 040 -24651169

అనుబంధం-4- ఏ (రూల్ 8 (6) నియమంను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినది/ చార్జ్ చేయబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, ఎస్ఏఎం లార్జ్ బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారులచే లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకోబడినది, దానిని రుణగ్రహీత/ హామీదారు పేరు & చిరునామా): శ్రీ సంద్రపల్లి వెంకట బిపిన్ కుమార్, (రుణగ్రహీత) తండ్రి ఎస్.వెంకటయ్య, 7-51/ఇ, బై సంతోషినగర్ కాలనీ, స్ట్రీట్ నెం.8, హబ్సిగూడ, హైదరాబాద్-500007. శ్రీమతి కుమ్మరి కిరాణ్మయి, (హామీదారు), భర్త ఎస్.వెంకట బిపిన్ కుమార్, 7-51/ఇ, బై సంతోషినగర్ కాలనీ, స్ట్రీట్ నెం.8, హబ్సిగూడ, హైదరాబాద్-500007 వారి నుండి సెక్యూర్డు క్రెడిటర్‌కు బకాయిలతో తదుపరి వడ్డీ & చార్జీలతో ఇండియన్ బ్యాంక్, ఎస్ఏఎం లార్జ్ బ్రాంచ్, హైదరాబాద్, సెక్యూర్డు క్రెడిటార్‌కు బకాయిలు (31.05.2023 నాటికి) రూ.40,66,387.19 పై (రూపాయలు నలభైలక్షల అరవైఆరువేల మూడువందల ఎనభైఏడు & ...

... 26-06-2023 ...

ఆస్తి యొక్క వివరణాత్మక వివరణ:	రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఖానామెట్ గ్రామం యొక్క బ్లాక్ నెం. 1లోని మిగిలిన ఏరియా వద్దగల సర్వేనెం. 1, 3, 41/2, 67 మరియు 68 లోని పర్మిట్‌నెం.3790/ఎంపి2/హుండా/96, తేది: 30.09.1996 ఆధారంగా ఆమోదిత హుండా శిల్పా లేఅవుట్స్ లేఅవుట్‌లోని ఓపెన్ ప్లాట్ మరియు ఓపెన్‌ప్లాట్ నెం.15పై (షెడ్యూల్ ఆస్తి 'ఏ' లో వివరించిన 850.44చ.గల లేదా 710.96చ.మీ.ల పూర్తి ఏరియాకుగాను) 40చ.గ.లు లేదా 33.44చ.మీ.ల విడదీయలేని స్థల భాగంతోకలిపి (ఉమ్మడి ఏరియా మరియు ఒక కార్‌పార్కింగ్‌తోకలిపి) 1090చ.అ.ల నిర్మితమైన ఏరియాతో "ఎస్‌విఆర్ క్యాస్టిల్"గా తెలిసిన పేరుగల అపార్ట్‌మెంట్‌లో 5వ అంతస్తులోని నివాసిత ఫ్లాట్ నెం.502 మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్.
ముందస్తు రుణభారాలు	నిల్
రిజర్వు ధర	Rs.60,50,000/-
ధరావత్తు మొత్తం	Rs.6,05,000/-
బిడ్ పెంపుదల మొత్తం	Rs.10,000/-
ఇ-వేలం తేదీ& సమయం	26.06.2023 12:00 NOON to 03:00 PM
ఆస్తి ఐడి నెం.	IDIBSAMLH_39

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు మా ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్ MSTC లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.mstcecommerce.com)ను బిడ్డరుదారులు దర్శించగలరు. సాంకేతిక సహాయానికి దయచేసి కాల్ చేయండి MSTC హెల్ప్‌డెస్క్ నెం.033-22901004 మరియు సర్వీసు ప్రొవైడర్స్ హెల్ప్‌డెస్క్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లపై సంప్రదించండి. MSTC లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్టేటస్ కొరకు దయచేసి సంప్రదించండి ibapiop@mstcecommerce.com, మరియు ఇఎండి స్టేటస్‌కు దయచేసి సంప్రదించండి ibapifin@mstcecommerce.com. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నియమ నిబంధనలకు కోసం దయచేసి దర్శించండి: https://ibapi.in మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కొరకు, దయచేసి సంప్రదించండి. హెల్ప్‌లైన్ నెంబరు '18001025026' మరియు '011-41106131.

వెబ్‌సైట్: https://ibapi.in మరియు www.mstcecommerce.com లో ఆస్తిని శోధిస్తున్నపుడు పై పేర్కొన్న ఆస్తి ఐడి నెంబరును బిడ్డరుదారులు ఉపయోగించాలి.

తేది: 05-06-2023,
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్

Muthoot Homefin

ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: 1201& 1202, 12వ అంతస్తు, ఎ-వింగ్, లోటస్ కార్పొరేట్ పార్క్, ఆఫ్:వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, గోరేగావ్ (తూర్పు), ముంబయి-400 063.

స్వాధీనతా ప్రకటన అనుబంధం 4 ప్రకారం మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్,2002లోని రూల్ 8(1) ప్రకారం

ఏదైతే, క్రింది సంతకందారు ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారుడు(లు)కు కంపెనీ యొక్క అధీకృత అధికారిచే డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. ...

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారుడు(లు) పేరు/ లోన్ అకౌంట్ నెంబర్ / బ్రాంచ్	సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరాలు క్లుప్తంగా	డిమాండ్ నోటీసు తేదీ& బకాయి ఉన్న మొత్తం (రూ.ల్లో)	స్వాధీనతా తేది
1.	కాచారం మల్లేష్/ కాచారం మణెమ్మ/ 051-05100083/ హైదరాబాద్	ప్లాట్ నెం.163/బిలోని నివాసం, సర్వే నెం.8, అన్నోజిగూడ గ్రామం, పోచారం గ్రామం, పంచాయత్, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి, మౌలాలి, హైదరాబాద్, తెలంగాణ-501301.	10-సెప్టెంబర్-19/ రూ.11,71,906/- (రూపాయలు పదకొండు లక్షల డెబ్బై ఒకటి వేల తొమ్మిది వందల ఆరు మాత్రమే) 02, జూన్,2023	02-Jun-2023

ప్రదేశం: ఏపి/ తెలంగాణ
తేది:08, జూన్,2023

సం/- అధీకృత అధికారి,
ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్.

Chola

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: 1వ అంతస్తు, 'డేర్ హౌస్', నెం.2, ఎన్.ఎస్.సి.బోస్ రోడ్, చెన్నై-600 001.
బ్రాంచ్ ఆఫీసు: 102,మొదటి అంతస్తు, మందనా టవర్స్, 7-1-59/2, 59/6,హైదరాబాద్-500016.

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారులు మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో ...

... అపార్ట్‌మెంట్స్, జాఫర్ అలీ బాగ్, సోమాజిగూడ, ఖైరతాబాద్, తెలంగాణ-500082. లోన్ అకౌంట్ నెంబర్ X0HEHYD00002471498) ... 6/301, మూడో అంతస్తు, సాయి ప్రియా రెసిడెన్షియల్ కాంప్లెక్స్, విస్తీర్ణం 1050చ.అ. (కామన్ ఏరియాతో పాటుగా)అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 49చ.గ. మొత్తం విస్తీర్ణం 300చ.గ. మున్సిపల్ ప్రిమిసెస్ యొక్క నెం.6-3-663/7/6, సోమాజిగూడ, హైదరాబాద్ మరియు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.302 యొక్క కారిడార్/మెట్లు.

తేది: 08-06-2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013. బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.3 నుంచి 6, రెండో అంతస్తు, ఆటో ప్లాజా, రోడ్ నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (TCHFL)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు "ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే" మరియు"ఉన్నది ఉన్నట్లుగా" 10-07-2023న విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరుసెక్యూర్డ్ అసెట్/ఆస్తిని ఇ-వేలం ద్వారా సదరు 10-07-2023న మ.2.00గం.లకు విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా:టాటాక్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లాట్ నెంబర్లు 3 నుంచి 6, రెండో అంతస్తు, ఆటో ప్లాజా, రోడ్ నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034 వద్ద ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను 08-07-2023న సా.5.00గం.ల వరకు లేదా ముందుగా టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.

సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణ ఖాతా నెం	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	స్వాధీనతా రకం
1.	10355098	గోల్డ్‌స్టోన్ ఇన్‌ఫ్రా (రుణగ్రహీత) శ్రీ రవీంద్ర రెడ్డి మారం రెడ్డి (సహ-రుణగ్రహీత మరియు రుణగ్రహీత యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్) శ్రీమతి వాణి రెడ్డి మారం రెడ్డి (సహ-రుణగ్రహీత మరియు రుణగ్రహీత యొక్క పార్ట్‌నర్) శ్రీ సయ్యద్ సలీముద్దీన్ (తనఖాపెట్టినవారు) శ్రీ సయ్యద్ రియాజుద్దీన్ (తనఖాపెట్టినవారు) శ్రీమతి మెహనాజ్ ఫాతిమా (తనఖాపెట్టినవారు)	రూ.2,90,33,417.27 (రూపాయలు రెండు కోట్ల తొంభై లక్షల ముప్పై మూడు వేల నాలుగు వందల పదిహేడు మరియు ఇరవై ఏడు పైసలు మాత్రమే) & 14-06-2021	రూ.1,96,17,867.86/- (రూపాయలు ఒక కోటి తొంభై ఆరు లక్షల పదిహేడు వేల ఎనిమిది వందల అరవై ఏడు మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తికి సంబంధించి దిగువ పేర్కొన్న పట్టికల్లో పొందుపర్చిన 10యూనిట్లు/ఫ్లాట్స్ యొక్క అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 605.42చ.గ. రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ "జ్యూయెల్ పార్క్ పెరల్" (ఇంతకుముందు "మై నెస్ట్"గా తెలిసింది) రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం, ఉమ్మడి సౌకర్యాలు, సీట్ గార్డెన్ ఏరియా మరియు కారు పార్కింగ్‌తో కలుపుకొని "జ్యూయెల్ పార్క్ పెరల్" (ఇంతకుముందు "మై నెస్ట్"గా తెలిసింది) సర్వే నెం.247/పి, పుప్పాలగూడ, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, భవిష్య నిర్మాణాలను కలుపుకొని మరియు దీని యొక్క హద్దులు: తూర్పు: 30'-0" వెడల్పు రోడ్డు & సయ్యద్ నయీముద్దీన్ కు చెందిన సర్వే నెం.246(పి), పడమర: కొమరయ్యకు చెందిన సర్వే నెం.247 (భాగం), ఉత్తరం: పొరుగువారి యొక్క స్థలం, దక్షిణం: పొరుగువారి యొక్క స్థలం & రోడ్డు.

క్ర. స.	ఫ్లాట్ నెం.	ఫ్లోర్ నెం.	మొత్తం విస్తీర్ణం (సేలబుల్ ఏరియా)	ఉత్పత్తి యొక్క కాన్ఫిగ్	రిజర్వ్ ధర	ధరావత్తు
1	B-504	5	1160	2 BHK	Rs. 49,88,000/-	Rs. 4,98,800/-
2	B-503	5	1190	2 BHK	Rs. 51,17,000/-	Rs. 5,11,700/-
3	B-501	5	1450	3 BHK	Rs. 60,90,000/-	Rs. 6,09,000/-
4	B-404	4	1160	2 BHK	Rs. 49,88,000/-	Rs. 4,98,800/-
5	B-403	4	1190	2 BHK	Rs. 51,17,000/-	Rs. 5,11,700/-
6	A-405	4	1690	3 BHK	Rs. 70,98,000/-	Rs. 7,09,800/-
7	A-402	4	1730	3 BHK	Rs. 74,39,000/-	Rs. 7,439,00/-
8	A-305	3	1690	3 BHK	Rs. 70,98,000/-	Rs. 7,09,800/-
9	C-104	1	1190	2 BHK	Rs. 51,17,000/-	Rs. 5,11,700/-
10	C-102	1	1220	2 BHK	Rs. 51,24,000/-	Rs. 5,12,400/-

గమనిక: బిడ్డర్/ర్లు బిడ్‌ను ఒక దానికి లేదా కొన్ని యూనిట్లకు సమర్పించవచ్చును. బిడ్ సమర్పించే ముందు బిడ్డర్లంతా దయచేసి విచారించుకోవాల్సిందిగా కోరడమైనది.

వేలం వద్ద, సర్వజనులను వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నవి. రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 15 రోజుల్లోపు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించుటకు చివరి అవకాశం ఇవ్వబడుతున్నది, విఫలం చెందితే షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడును. అధీకృత అధికారికి వడ్డీ& ఖర్చులు (అమ్మకం ఖర్చులతోసహా), పై పేర్కొన్న బకాయి మొత్తాలను చెల్లించినట్లైతే లేదా వేలం తేదీకి ముందు అట్టి సెక్యూర్డ్ డెట్ మొత్తాలను వడ్డీ మరియు ఖర్చులను చెల్లించినట్లు అతని సంతృప్తి మేరకు రుజువును ఇచ్చినట్లైతే ఇ-వేలం నిలిపి వేయబడుతుంది. ఈ అమ్మకంతో సంబంధించి విధులను నిర్వహించుటకు వేరే ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి లేరు, అయితే, నేరుగా లేదా నేరుగా కాకుండా స్థిరాస్తి అమ్మకంలో ఏవేని ఆసక్తి ఉన్న హాజరవచ్చును.

... https://www.bankeauctions.com ...

... 8666682937 ... 7291981124/ 1125/1126, ... gujarat@c1india.com/ support@bankeauctions.com ... Manish.Bansal@tatacapital.com ... 8588983696 ... 9999078669 ...

14) పై పేర్కొన్న వివరాలకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్: https://bit.ly/3MHx90L ...

ప్రదేశం: హైదరాబాద్
తేది:08-06-2023

సం/- అధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


సంపాదకీయం

మొన్న 'డార్విన్'... నేడు 'డెమోక్రసీ'... రేపు...?

ఏ దేశమైనా నాశనం కావాలన్నా, వెనక్కిపోవాలన్నా ఆయుధాలు, బయోవెపన్లే ప్రయోగించనవసరం లేదు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను దూరం చేస్తే చాలు! అప్పుడు అసమర్థ నాయకులు అధికార పీఠమెక్కి రాజ్యంలో అంధవిశ్వాసాలు, మూఢనమ్మకాల విత్తనాలు వెదజల్లుతారు. పసి హృదయాల్లో విషబీజాలు నాటుతారు. ఇప్పుడు దేశంలో సరిగ్గా జరుగుతున్నది ఇదే...! రాజ్యాంగంలోని 51ఏ(హెచ్) భారతదేశంలోని

> భారతదేశానికి దాస్య శృంఖలాల నుంచి విముక్తి కల్పించిన జాతిపిత మహాత్మాగాంధీ చరిత్రను నిస్సిగ్గుగా తొలగించారు. ఆ స్థానంలో గాంధీని చంపిన గాడ్సే గురువైన సావర్కర్ పాఠాన్ని చేర్చారు. ఈ దుర్మార్గమైన చర్యను చాలామంది మేధావులు ఖండించారు. అయినా కేంద్రం పట్టించుకున్న పాపాన పోలేదు. తర్వాత మొగలుల చరిత్రలను తొలగించారు. దీనిపై చాలా విమర్శలు వెల్లువెత్తాయి. అయినా కేంద్రం వెనక్కి తగ్గకపోగా, దుశ్చర్యలు మరింత వేగంగా పుంజుకున్నాయని తాజా ఘటనలు రుజువు చేస్తున్నాయి.

ప్రజల్లో మానవత్వం, శాస్త్రీయ వైఖరులు, ప్రశ్నించేతత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని నిర్దేశించింది. కానీ కేంద్రం ఆధ్వర్యంలోని జాతీయ విద్య పరిశోధన శిక్షణ సంస్థ (ఎన్సీఈఆర్టీ) అనుసరిస్తున్న విధానాల వల్ల వాటికి నేడు అతిపెద్ద ముప్పు పరిణమించింది. పాఠ్యపుస్తకాల నుంచి అలాంటి పాఠ్యాంశాలను ఒక్కొక్కటిగా తొలగిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. మొన్న డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని ఎత్తేశారు. అంతకుముందు ప్రముఖుల చరిత్రలకు కత్తిరేశారు. తాజాగా ప్రజాస్వామ్యం, అనువర్తన పట్టికను లేపేశారు. దేశానికి విద్యార్థులే భావిభారత పౌరులని చెప్పే



పాలకులు వారికి శాస్త్రీయ విజ్ఞానం, చారిత్రక వాస్తవాలు అందకుండా చేయడం అసంబద్ధ చర్య కాకపోతే మరేంటి? ఈ అశాస్త్రీయ విధానాలపై విమర్శల జడివాన కురుస్తున్నా కేంద్రం ఉలకదు... పలకదు! చరిత్రను వక్రీకరించడం లేదంటే ఎత్తేయడం నిరాటంకంగా కొనసాగిస్తున్నది. ఎందుకింత దిగజారుడుతనం? ఎందుకింత ఉద్దేశపూర్వక చర్యలకు పూనుకోవడం? ఎందుకింత అజ్ఞానపు బాటలకు పునాదులు తవ్వడం? అనేది ఇప్పుడు చరించాల్సిన అవసరం ఉన్నది.

ఎన్సీఈఆర్టీ పదోతరగతి పుస్తకాల నుండి ప్రజాస్వామ్యం, ఆవర్తన పట్టిక, ఇంధన వనరులు అనే చాప్టర్లను తొలగించడం ఓ అవివేకమైన చర్య తప్ప వేరేకాదు! ఎన్సీఈఆర్టీ విడుదల చేసిన పాఠ్యపుస్తకాల నుండి మరికొన్ని ఛాప్టర్లు కూడా అదృశ్యమయ్యాయి. పర్యావరణం, ఇంధన వనరులు వంటివి కూడా తొలగింపుల జాబితాలో ఉన్నాయి. తాజా రివిజన్ అనంతరం 'ప్రజాస్వామ్యం-రాజకీయ పార్టీలకు సవాళ్లు' అనే ఛాప్టర్లను పూర్తిగా ఎత్తేశారు. కరోనా నేపథ్యంలో విద్యార్థులపై భారం తగ్గించడం అవసరమైందన్నది ఎన్సీఈఆర్టీ వివరణ! పైగా ఈ ఛాప్టర్లు కష్టంగా ఉన్నాయని, ప్రస్తుత పరిస్థితుల్లో వాటి అవసరం లేదనడం మరీ విడ్డూరం! పదో తరగతి సంవత్సరం ప్రారంభంలోనే డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించారు. దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తూ వందలాదిమంది శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు బహిరంగ లేఖలు రాసినా కేంద్రానికి చీమకుట్టినట్టు కూడా లేదు. మానవ జీవన పరిణామాన్ని తెలిపేందుకు ఎన్నో పరిశీలనలు చేసి 'ఇది మానవ చరిత్ర' అని చెప్పిన సిద్ధాంతాన్ని కూడా తొలగిస్తే ఇంకేముంటుంది విద్యాబోధనలో? విజ్ఞాన విషయాలను అభ్యసించి చర్చోపచర్చల ద్వారా ఒక అభిప్రాయాన్ని లేవనెత్తి తద్వారా సమాజానికి ఉపయోగపడేలా తన వంతు పాత్రను పోషించేది పుస్తకాలే. అలాంటి వాటి నుంచి చరిత్రను, శాస్త్రీయతను చెరిపేసే విధానాలను యథేచ్ఛగా అమలు చేస్తున్నది మోడీ ప్రభుత్వం.

భారతదేశానికి దాస్య శృంఖలాల నుంచి విముక్తి కల్పించిన జాతిపిత మహాత్మాగాంధీ చరిత్రను నిస్సిగ్గుగా తొలగించారు. ఆ స్థానంలో గాంధీని చంపిన గాడ్సే గురువైన సావర్కర్ పాఠాన్ని చేర్చారు. ఈ దుర్మార్గమైన చర్యను చాలామంది మేధావులు ఖండించారు. అయినా కేంద్రం పట్టించుకున్న పాపాన పోలేదు. తర్వాత మొగలుల చరిత్రలను తొలగించారు. దీనిపై చాలా విమర్శలు వెల్లువెత్తాయి. అయినా కేంద్రం వెనక్కి తగ్గకపోగా, దుశ్చర్యలు మరింత వేగంగా పుంజుకున్నాయని తాజా ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇదేకాదు 'సారే జహాసే అచ్చా.. హిందుస్తాన్ హమారా'... అనే ప్రఖ్యాత గీతాన్ని రచించిన ఇక్బాల్ గురించిన పాఠ్యాంశాన్ని కూడా పొలిటికల్ సైన్స్ సిలబస్ నుంచి ఢిల్లీ యూనివర్సిటీ అకాడమిక్ కౌన్సిల్ తొలగించాలని నిర్ణయించింది. ఇది ఇలాగే కొనసాగితే సమస్త భారతీయ చరిత్రను చెరిపేసి విద్యారంగాన్ని అసత్యాలు, అశాస్త్రీయ భావాలు, అంధ విశ్వాసాలమయం చేయడం ఖాయం. ఇలాంటి అనైతిక చర్యలు భవిష్యత్తు తరానికే కాదు ఈ దేశ ప్రగతికే ఆటంకం. దీన్ని అందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాలి. అవసరమైన ఉద్యమానికి కదలిరావాలి.



ఫోన్లో ఇదో ట్రోలింగ్



కె. శాంతారావు
9959745723

- ఎవడు నీవు?
- మీ రెవరు?
- నేనెవరైతే నీకెందుకు? రాజదండం గురించి నీకు విషయం తెలుసా..?
- తెలియదు.
- మరి తెలియకుండా ఎలా రాసావ్?
- ఏమని?
- ప్రజాస్వామ్యంలో రాజదండాలు ఎందుకని?
- అవును. తప్పేముంది?
- తప్పా..? తప్పున్నరా..? రాజుల్లేకుండానే పాలన వచ్చిందా..? కావాలంటే చరిత్ర చదువుకో... చేతిలో పెన్నుందీ... అచ్చేసేందుకు పత్రికలున్నాయీ... అంటే కుదరదు.
- నా తప్పేంటో చెప్పకుండానే మీరు కోపగించుకుంటున్నారు.
- రాజదండం ఏక పాలనకు శ్రేష్ఠం. ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్ సంభవించాలంటే పాలకుని చేతిలో ఆ పవిత్ర రాజదండం ఉండాల్సిందే...
- ఎవరి చేతిలో?
- ఇంకా ఎవరి చేతిలో అంటావేంటి? ప్రధాని మోడిగారి చేతిలో.
- మన రాజ్యాంగం ఈ విషయం చెప్పలేదే..?
- అంబేద్కర్‌కు ఏం తెలుసు? హిందూ రాజ్యంగం ఔన్నత్యం గురించి. హ...హ... హ... అసలు అప్పటికి అంబేద్కరే పుట్టలేదు. వేల సంవత్సరాల హిందూ పాలన సంప్రదాయ పరంపర ఇది. పాలన మార్పిడి చిహ్నం రాజదండం. ఆ నెహ్రూ అప్పుడు పక్కన పెడితే... ఇప్పుడు వెతికి తెచ్చి, యజ్ఞయాగాది క్రతువులు చేసి, వేద మంత్రోచ్చారణ చేసి స్వీకరిస్తే.... మీబోటివాళ్ళు తెగ బాధపడిపోతున్నారు. మిడి మిడి జ్ఞానంతో నానాయాగి చేస్తున్నారు.
- మోడీ బ్రహ్మచారి కాదు. వివాహితుడు. నేను సీనియర్ ఎన్టీఆర్ - అంజలీదేవి 'లవకుశ' సినిమా చూసాను. ఒకవేళ భార్య రాలేకపోతే ఆమె ప్రతిమతో కలసి యజ్ఞం చేయాలి కదా... మోడీగారు అటు బ్రహ్మచారి గాక, ఇటు సంసారిగాక, వైధవ్యుడు కాని వానితో పూజలు, క్రతువులు చేయించి పట్టాభిషిక్తుణ్ణి గావించడం హిందూ బ్రాహ్మణ్య ధర్మశాస్త్రల్లో ఉన్నదా..?
- సినిమాలు వేరు. శాస్త్రాలు వేరు. రెండింటినీ కలగాపులగం చేస్తావేమిటి?
- నేను అనేది అదేనండి. మీ మోడీగారేగా పనికట్టుకుని కేరళ స్టోరీ, కాశ్మీర్ ఫైల్స్ చూడమని ప్రజలకు ఉద్బోధించారు. ఇక అసలు విషయానికి వస్తాను. ప్రజాస్వామ్యంలో ప్రజలేకదా పాలకుడిని చేస్తారు. దేవుడు కాదు కదా? ఒకవేళ దేవుడు చేస్తాడని అనుకుంటే ఆ దేవుడు కూడా ప్రజలే అవుతారు. కాదంటారా..?
- నాస్తికుడిలా మాట్లాడుతున్నావ్.
- అంతా దేవుడే చేస్తాడు అనుకుంటే మీరెందుకు ఓట్లు అడుక్కుంటున్నారు. మోడీగారు మొన్న కర్నాటక ఎన్నికల్లో అంత హడావుడి ఎందుకు చేసారు చెప్మా...
- నీదంతా వితండవాదం. కుసంస్కారివి నీవు.
- ఎవరిది వితండవాదమో తెలుస్తూనే ఉన్నది. పరిచయం లేకపోయినా ఫోను చేసి భయపెట్టే ధోరణిలో ఏకవచన సంబోదం చేయడంలోనే ఎవరు కుసంస్కారులో అర్థమవుతుంది.
- ఛ... టైమ్ వేస్ట్... (ఫోన్ కట్)
- అవును టైమ్ వేస్టే... (కట్)

(అర్థం పర్థం లేని వెర్రివాగుడు వలన కాలహరణం అని తెలిసినా ఒక్కసారి ఇలా జరుగుతున్నది మరి)

ప్రక్షిప్త సావర్కరీయం...

హిట్లర్ అబద్ధ ప్రచారాలకు 80సినిమాలు తీశారు. సంఘ్ 'కశ్మీర్ ఫైల్స్', 'కేరళ స్టోరీ' తీసింది. స్వాతంత్ర్య వీర్ సావర్కర్ సినిమాలో సావర్కర్‌ను నేతాజీ, ఖుదిరామ్ బోస్‌లకు స్ఫూర్తి ప్రదాతగా చూపారు. సావర్కర్ వీర్‌ను తగిలించుకున్నారు. స్వాతంత్ర్య సమరానికి సావర్కర్ వెన్నుపోటును దాయడానికి నానా యాతనలు పడ్డారు. అనేక ప్రక్షిప్తాలను జోడించారు.నేటికీ సావర్కర్ అంటే స్వాతంత్ర్య సమరయోధుడని కీర్తిస్తున్నారు బీజేపీ-ఆరెస్సెస్ నాయకులు. అసలు సావర్కర్ స్వాతంత్ర్య ఉద్యమం సాగుతున్న క్రమంలో ఎక్కడున్నాడు? ఎలా ఉన్నాడు? ఏం చేశాడు అనే విషయాలు చాలామందికి తెలియవు. ఎందుకంటే దేశాన్ని మత విద్వేషం నింపుకున్న పార్టీ నేడు పాలిస్తున్నది. సావర్కర్‌ను ఒక వీరుడని, త్యాగధనుడని, మహనీయుడని చరిత్రను తిరగరాసి చెబుతున్నది. అసలు సావర్కరీయం గురించి నేటితరం తెలుసుకోకపోతే స్వాతంత్ర్య పోరాటంలో ఆయన గొప్ప వ్యక్తి అని, దేశానికి ఎంతో సేవ చేశారని అనుకునే ప్రమాదం ఉంది.



సంగిరెడ్డి
హనుమంతరెడ్డి

నాడు గాంధీ నాయకత్వంలో ఉవ్వెత్తున్న సాగుతున్న స్వాతంత్ర్య ఉద్యమంలో సావర్కర్ అసలు పాల్గొననే లేదు. ఇది నగ్నసత్యం.

హిందూత్వాన్ని పునర్నించాలని జైలు నుంచి విడుదల

1920లో వల్లభ్ పటేల్ అన్న విఠల్ సావర్కర్‌ను జైలు నుండి వదలాలని కోరారు. జనవరి 6,1924న రత్నగిరి జిల్లాను దాటరాదన్న షరతుతో విడుదల చేశారు.

> నాథురామ్ గాడ్సే సావర్కర్ సలహా సంప్రదింపులతో గాంధీని చంపారు. గాంధీ హత్యలో సావర్కర్ సహకుట్రదారుడు. ఆధారం లేదని కోర్టు ఆయనను వదిలేసింది. సావర్కర్, గోల్వాల్కర్ ఇజ్రాయిల్ ఏర్పాటుకు మద్దతిచ్చారు. హిట్లర్ 'స్వచ్ఛ జాతి' ఆదర్శాన్ని, యూదు వ్యతిరేక 'మతం, భాష, సంస్కృతి' సిద్ధాంతాన్ని కొనియాడారు. సావర్కర్ క్విట్ ఇండియా ఉద్యమాన్ని బహిష్కరించారు. మీ పదవులను అంటిపెట్టుకొని ఉండండని స్థానిక సంస్థల హిందూ మహాసభ ప్రతినిధులకు ఉత్తరాలు రాశారు. సావర్కర్ రాజకీయ తీవ్రవాదాన్ని మత సమూహాల్లోకి చొప్పించారు. భారతీయులంతా హిందువులేనన్న సావర్కర్ హిందూత్వం, మతాలన్నీ కలిసి జీవించాలన్న గాంధీ హిందూమతానికి వ్యతిరేకం. గాంధీ హిందుత్వానికే వ్యతిరేకమని గాంధీ హత్య నిరూపిస్తోంది.

దేశాన్ని హిందుత్వ ప్రాతి పదికన పునర్నిర్మించాలన్న ఆశయంతో జైలు నుండి బయటకు రావడానికి సావర్కర్ బ్రిటిష్‌వారికి క్షమాపణలు రాసిచ్చి వచ్చాడు. రత్నగిరిలో హిందూ మహాసభను ప్రారంభించారు. హిందూ మతమార్పిళ్ళను ఆపడానికి కులవివక్ష వ్యతిరేక ప్రచారం చేశారు. క్రైస్తవానికి, ఇస్లామిజానికి మారినవారిని హిందుమతానికి మార్చారు. ఇది మత కలహాలకు దారితీసింది. హిందువులు రక్షణ కొరకు లాఠీలను, మరతుపాకులను, జలాంతర్గాములను వాడాలని బోధించారు. హైందవ ఉగ్రవాదానికి, బజరంగ్ సైనికీకరణకు, సాయుధ హిందుసేన నిర్మాణానికి ఇదే ప్రాతిపదిక. హిందు జాతీయవాదానికి అనుగుణంగా పురాణాల ప్రాతిపదికన చరిత్రను తిరగరాశారు సావర్కర్. వైదిక హిందుత్వానికి అన్వయించారు. మనుస్మృతిని ప్రశంచించిన మేధాతిథిని మెచ్చుకున్నారు. బుద్ధయిజాన్ని వ్యతిరేకించారు. అక్బర్ గొప్పవాడయినా అతని విదేశీయత, పరమత నీచగుణాలను హిందు వులు దూషించాలన్నారు. ఆగస్టు 1, 1938న బహిరంగసభలో హిట్లర్ నాజీయిజాన్ని, ముసోలిని ఫాసిజాన్ని సమర్థించారు. జర్మనీ, ఇటలీలను ఖండించారని నెహ్రూను విమర్శించారు. 1939లో ముస్లిం లీగ్‌తో పొత్తు పెట్టుకున్నారు. ద్విజాతి సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ముస్లింలందరూ మరో దేశానికిపోతే ఇండియా హిందూదేశంగా మారుతుందని సావర్కర్ ఆశ. "రాజకీయాలను హైందవీకరించండి. హిందుత్వాన్ని సైనికీకరించండి" అని హిందుమహాసభ అధ్యక్షునిగా రెండవ ప్రపంచ యుద్ధంలో నినదించారు. హిందువులకు సైనిక శిక్షణనివ్వమని బ్రిటిష్ అధికారులను వేడుకున్నారు. రెండవ ప్రపంచ యుద్ధంలో ఆంగ్లేయులకు మద్దతిస్తూనే హిట్లర్‌ను సమర్థించారు. "హిట్లర్ యూదులను శిక్షించినట్లు మనం ముస్లింలను హింసించాలి. ముస్లింలు యూదులతో సమానం. దళితులు దేవాలయాల్లోకి వెళ్లరాదు. ఇండియాకు ఇంగ్లండ్ నుండి స్వాతంత్ర్యం కంటే హిందువులకు క్రైస్తవులు, ముస్లింల నుండి స్వేచ్ఛ కావాలి. మోసగాళ్లైన ముస్లింలను పోలీసు, సైన్యం, ప్రజాసేవల్లో నియమించరాదు. వంటిల్లు, పిల్లల పెంపకాలే స్త్రీల విధులు. అందమైన ముస్లిం యువతులను బంధించి,



హిందూవులుగా మార్చి మరాఠా యోధులకు కానుకగా ఇవ్వాలి. హిందువులు ముస్లిం స్త్రీలను లైంగిక వేధింపులకు గురిచేయాలి. ముస్లిం స్త్రీలు, పిల్లలు తెల్లగా ఉండటం పాపం. వారి తలలను నల్ల ఖడ్గాలతో నరకాలి. నమ్మకద్రోహులైన ముస్లింలకు వారి వాటాకు మించి ఇస్తున్నారు. హిందువులను దోచుకుంటున్నారు" ఇవీ సావర్కర్ భావాలు. ముస్లింలతో పాటు హిందుతీవ్రవాదులూ దేశ విభజనకు కారణమే. ముస్లింలు తప్పుడు తోవలోపోయే అశుద్ధులు. వారితో సహజీవనం కుదరదని హిందుతీవ్రవాదుల వాదన. పరస్పర అపనమ్మకం హిందూ, ముస్లింలు రెండు భిన్నజాతులన్న భావనను, మత అసహనాన్ని, ద్వేషాన్ని పెంచి సమర్థించింది. సావర్కర్ ఈ భావజాలాన్ని తీవ్రతరం చేశారు. విభజనవాదనకు మతవాదాన్ని జోడించి ఆజ్యంపోశారు.

హిందూత్వం... రాజకీయ అధికారం పొందే పిడివాదం

బెంగాలి సంప్రదాయ సాహిత్యకారుడు, హిందూత్వ సూత్ర స్థాపకుడు చంద్రనాథ్ బసు 1892లో ముద్రించిన పుస్తకం 'హిందుత్వ'లో హిందుత్వ పదం మొట్టమొదట నమోదయింది. హిందూ సాంస్కృతిక జాతీయవాద ప్రధాన రూపం హిందుత్వ. సావర్కర్ రత్నగిరి జైలులో హిందూత్వ కరపత్రం రాశారు. హిందూత్వను రాజకీయ నిఘంటువులో చేర్చారు. ఇది హిందుత్వవాదులకు హిందూదేశ సిద్ధాంత వర్ధనగా, లౌకికవాదులకు మత ప్రాతిపదికన దేశాన్ని చీల్చేదిగా, ముస్లింలను బలిపశువులను చేసేదిగా అర్థమైంది. సావర్కర్‌కు ముందు వివేకానంద, దయానంద సరస్వతి వంటి సాధువులు, లోకమాన్య తిలక్ వంటి రాజకీయ నాయకులు హిందూ పునరుద్ధరణ చేపట్టారు. జైనబౌద్ధాలను అడ్డుకున్నారు. క్రైస్తవానికి మతమార్పిళ్ళను విమర్శించారు. హిందూత్వ పురోగతికి పునాదులు వేశారు. సావర్కర్ హిందూ పునరుజ్జీవనాన్ని మత చర్యగా కాక రాజకీయ కోణంలో నిర్వచించారు. హిందూత్వం, హిందూమతం వేరన్నారు. హిందూ పదం వేదకాలానిదన్నారు. హిందూదేశ నిర్మాణం సావర్కర్ ఉద్దేశం కాదు. సహజ మూలభావంలో ప్రాచీనకాలం నుండే భారత్ హిందుదేశమని వివరించారు. 'ఈ దేశాన్ని పితృభూమిగా, పుణ్యభూమిగా పరిగణించే వారంతా హిందువులే. ఈ ప్రాతిపదికన సిక్కులు బౌద్ధులు, జైనులు హిందువులు. ముస్లింలు, క్రైస్తవులు దేశభక్తులైనా వారి పుణ్యభూములు అరేబియా, ఇజ్రాయిల్‌లలో ఉన్నాయి. వారు హిందువులు కారు' అని వ్యాఖ్యా నించారు. సావర్కర్ హిందూత్వ పదాన్ని 1923లో విస్తృతంగా ప్రచారం చేశారు. వ్యంగ్య పోటీతో ముస్లింలను అనుకరించి, వారిని అపకీర్తి పాల్జేసి, బెదిరించటం ద్వారా గుర్తింపు పొందడానికి సావర్కర్ చేసిన అపూర్వ కృషి ఇది. ఆయన జర్మనీ, ఇటలీల జాత్యాహంకార, సాంస్కృతిక జాతీయవాద భావాలను దిగుమతి చేసుకున్నారు. మతం-సంస్కృతి, దేశం-రాజ్యం వంటి విభిన్న ఇరుసు సిద్ధాంతాలను ప్రవేశ పెట్టారు. హిందు జాతీయవాద సంస్థ ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంఘ్ పరివార్ సంస్థలు హిందూత్వ పదానికి మద్దతుపలికి తీవ్ర ప్రచారం చేశాయి. సావర్కర్ హిందుత్వ నిర్వచనంలో ఉమ్మడి దేశం, ఉమ్మడి జాతి, ఉమ్మడి సంస్కృతి అత్యవసర అంశాలు. హిందుత్వంలో హిందు, జైన, బౌద్ధ, సిక్కు మతాలను కలిపారు. నాస్తికుడైన సావర్కర్‌కు ముస్లింలు శత్రువులు. బ్రిటిష్ వారు కాదు. ఆంగ్లేయుల ఆర్థిక దోపిడీ కంటే ముస్లింల సాంస్కృతిక కాలుష్యం అపాయకరమని ప్రచారం చేశారు. మతం మారిన క్రైస్తవులు, ముస్లింలను ఉమ్మడి సంస్కృతిలో చేర్చారు. హిందూమతం నుండి హిందు, హిందూత్వ భావాలను సావర్కర్ వేరు చేశారు. 'హిందుత్వం విశాల భావాల మానవ భాష. ప్రజల ఆధ్యాత్మిక చరిత్ర కాదు. సంపూర్ణ మానవ చరిత్ర' అని అతిశయించారు. హిందూ జాతీయ వాదానికి సావర్కర్ భావం గట్టి పునాది వేసింది. హిందూ విశ్వాసాల, ఛాందస ఆచారాల, 'ఉన్నత' ఉగ్రాగ్ర కుల పెత్తనాల రాజకీయ

> "హిట్లర్ యూదులను శిక్షించినట్లు మనం ముస్లింలను హింసించాలి. ముస్లింలు యూదులతో సమానం. దళితులు దేవాలయాల్లోకి వెళ్లరాదు. ఇండియాకు ఇంగ్లండ్ నుండి స్వాతంత్ర్యం కంటే హిందువులకు క్రైస్తవులు, ముస్లింల నుండి స్వేచ్ఛ కావాలి. మోసగాళ్ళైన ముస్లింలను పోలీసు, సైన్యం, ప్రజాసేవల్లో నియమించరాదు. వంటిల్లు, పిల్లల పెంపకాలే స్త్రీల విధులు. అందమైన ముస్లిం యువతులను బంధించి, హిందూవులుగా మార్చి మరాఠా యోధులకు కానుకగా ఇవ్వాలి. హిందువులు ముస్లిం స్త్రీలను లైంగిక వేధింపులకు గురిచేయాలి. ముస్లిం స్త్రీలు, పిల్లలు తెల్లగా ఉండటం పాపం. వారి తలలను నల్ల ఖడ్గాలతో నరకాలి. నమ్మకద్రోహులైన ముస్లింలకు వారి వాటాకు మించి ఇస్తున్నారు. హిందువులను దోచుకుంటున్నారు" ఇవీ సావర్కర్ భావాలు.

ఉద్యమం హిందుత్వ. రాజ్యాధికారం పొందటానికి మార్గాలు చూపిన పిడివాదం.

గాంధీ హత్యలో సావర్కర్ సహకుట్రదారుడు!

హిందూత్వంతో అతి సన్నిహిత సంబంధం గల హిందుమతోన్మాది సంఘ్, హిందు మహాసభల సభ్యుడు నాథురామ్ గాడ్సే సావర్కర్ సలహా సంప్రదింపులతో గాంధీని చంపారు. గాంధీ హత్యలో సావర్కర్ సహకుట్రదారుడు. ఆధారం లేదని కోర్టు ఆయనను వదిలేసింది. సావర్కర్, గోల్వాల్కర్ ఇజ్రాయిల్ ఏర్పాటుకు మద్దతిచ్చారు. హిట్లర్ 'స్వచ్ఛ జాతి' ఆదర్శాన్ని, యూదు వ్యతిరేక 'మతం, భాష, సంస్కృతి' సిద్ధాంతాన్ని కొనియాడారు. సావర్కర్ క్విట్ ఇండియా ఉద్యమాన్ని బహిష్కరించారు. మీ పదవులను అంటిపెట్టుకొని ఉండండని స్థానిక సంస్థల హిందూ మహాసభ ప్రతినిధులకు ఉత్తరాలు రాశారు. సావర్కర్ రాజకీయ తీవ్రవాదాన్ని మత సమూహాల్లోకి చొప్పించారు. భారతీయులంతా హిందువులేనన్న సావర్కర్ హిందూత్వం, మతాలన్నీ కలిసి జీవించాలన్న గాంధీ హిందూమతానికి వ్యతిరేకం. గాంధీ హిందుత్వానికే వ్యతిరేకమని గాంధీ హత్య నిరూపిస్తోంది. హిందుమతాన్ని గాంధీ అధికంగా ప్రేమించినా ఏ మతాన్నీ అగౌరవించలేదు. గాంధీ మతం మానవత్వం, మానవ సేవ, సర్వోదయం అని లౌకికవాదుల భావన. గాంధీని జాతిపిత అనరాదని, జాతీయతకు ఆధారం హిందూత్వమేనని 1961లో సావర్కర్ ఉద్బోధించారు. హిందుత్వవాద సావర్కర్ స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తినిచ్చారనడం చారిత్రక ఎగతాళి, చౌకబారు ప్రచారమని నేతాజీ, ఖుదిరామ్ బోస్ కుటుంబ సభ్యులన్నారు. సావర్కర్ హిందూ దేశవాది. ఆయనను నేతాజీ వ్యతిరేకించారు. వైదికమత ఛాందసులు చరిత్రను దేశ నిర్మాణానికి కాక సామాజిక విచ్ఛిత్తికి వాడుతున్నారు. సావర్కరీయులు ప్రక్షిప్త చరిత్రను ప్రచారం చేస్తున్నారు. తమ దేశద్రోహ చరిత్రను మార్చి దేశాభివృద్ధిని సాధించగలరా?

సెల్: 9490204545

రాజదండం వెనుక కట్టుకథ!


మే 28న కొత్త పార్లమెంట్ భవన ప్రారంభోత్సవాన్ని 20 ప్రతిపక్ష పార్టీలు బహిష్కరించాయి. ప్రభుత్వ, పార్లమెంట్ అధినేత అయిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పక్కకు పెట్టి కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఆ కారణంతోనే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బహిష్కరించాయి. ప్రభుత్వ అధినేతను పార్లమెంట్‌పై బలవంతంగా రుద్దుతూ రాజ్యాంగపరంగా తీసుకున్న అనౌచిత్య చర్య ప్రతిపక్షాల నిరసనకు చట్టబద్ధమైన కారణంగా ఉంది.

వాస్తవానికి ప్రారంభోత్సవం రోజున జరిగిన పరిణామాలు ఈ కార్యక్రమానికి దూరంగా ఉండాలన్న ప్రతిపక్షాల నిర్ణయాన్ని మరింత బలపరిచాయి. ఆనాడు వైస్రాయ్ లార్డ్ మౌంట్‌బాటన్, జవహర్‌లాల్ నెహ్రూకు అధికారాల బదలాయింపునకు గుర్తుగా అందచేసిన రాజదండాన్ని పార్లమెంట్ లోపల నెలకొల్పనున్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా అకస్మాత్తుగా ప్రకటించారు. అమిత్ షా మాటల్లో చెప్పాలంటే... "పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు రాజదండాన్ని అప్పగించడం ద్వారా భారతదేశ అధికార బదలాయింపు జరిగింది" అని పేర్కొన్నారు. ఆ రకంగా బ్రిటిష్ వారి నుండి కొత్త ప్రభుత్వానికి 'అధికార బదలాయింపు'ను సూచించేలా హిందూ మతపరమైన కల్పిత కథనం రూపొందించబడింది.

అధికార బదిలీని ప్రతిబింబించేలా భారతీయ కార్యక్రమం ఏదైనా ఉందా అని లార్డ్ మౌంట్‌బాటన్, జవహర్‌లాల్ నెహ్రూను అడిగినట్లు అధికారికంగా తెలియచేయబడింది. అప్పుడు నెహ్రూ, కాంగ్రెస్ నేత రాజగోపాలాచారిని దీని గురించి సంప్రదించగా... ఆయన తమిళనాడులోని మతపరమైన మఠాలను సంప్రదించి, అధికార బదిలీకి ప్రతీకగా రాజదండం ఉండాలని సూచించారు. రాజ్యాంగ నిర్ణాయక సభ అధికారిక సమావేశానికి ముందుగా ఆగస్టు 14వ తేదీ రాత్రి లార్డ్ మౌంట్‌బాటన్ ఆ రాజదండాన్ని నెహ్రూకు అందచేశారని తెలియచేయబడింది. అయితే, రాజదండం గురించి అసలు వాస్తవం, చరిత్ర ఏమిటి? అధికార బదిలీకి ఉపయోగించే గుర్తు గురించి మౌంట్‌బాటన్, నెహ్రూను అడిగినట్లుగా ఎలాంటి ఆధారాలు లేదా రికార్డులు లేవు. అసలు ఈ విషయంలో రాజాజీ పాత్ర ఉందన్నట్లుగా కూడా ఎలాంటి ఆధారం లేదు. వాస్తవానికి మౌంట్‌బాటన్, నెహ్రూకు రాజదండాన్ని అందచేయలేదు. ఆగస్టు 13వ తేదీ సాయంత్రం మౌంట్‌బాటన్ కరాచి వెళ్ళారు. తిరిగి ఆగస్టు 14వ తేదీ రాత్రి పొద్దుపోయిన తర్వాత వచ్చారు.

తమిళనాడులోని శైవమఠం ఆధ్వర్యంలో ఈ దండం తయారుచేయబడింది. దాన్ని ఢిల్లీకి తీసుకువచ్చి 14వ తేదీ రాత్రి నెహ్రూ నివాసంలో ఆయనకు అందచేశారు. దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక కార్యక్రమం లేదు. ఇదంతా కేవలం అనధికారిక వ్యవహారం మాత్రమే. ఇతర అనేక బహుమతు ల్లాగానే దీన్ని కూడా నెహ్రూ స్వీకరించారన్నది వాస్తవం. తర్వాత దాన్ని అలహాబాద్ మ్యూజియంలో పెట్టారంటేనే నెహ్రూ ఆ విషయాన్ని ఎలా చూశారన్నది అర్థమవుతోంది.

14వ తేదీ రాత్రి ఈ రాజదండాన్ని అప్పగించడం ద్వారా అధికార బదిలీ జరిగిందంటూ కట్టు కథలు చెప్పడాన్ని చూస్తుంటే, హిందూ రాజ్యాన్ని పునరుద్ధరించడం ద్వారా శతాబ్దాల తరబడి సాగిన బానిసత్వ పాలన ఎలా అంతమొందించబడిందో చెప్పడానికి ఆర్ఎస్ఎస్-బీజేపీ అల్లిన కథనానికి సరిపోతుంది. ఆనాటి నేతలకు కల్పిత



పాత్రలను అంటగడుతూ చారిత్రాత్మకంగా దీనికో కథనాన్ని కల్పించడం ద్వారా అధికార బదిలీ కార్యక్రమానికి హిందూ మతం రంగు పులమగలిగారు. ఈ రాజదండం అధ్యాయం కల్పిత గాథను రూపొందించింది ఆర్ఎస్ఎస్ సైద్ధాంతికవేత్త ఎస్.గురుమూర్తి. 2021లో తమిళ పత్రికలో దీని గురించి ఆయన రాశారు.

మే 28వ తేదీ ఉదయం ఈ రాజదండాన్ని పట్టుకుని ప్రధాని నరేంద్ర మోడీ మత గురువులు, మతాధిపతుల ప్రదర్శనకు ముందు నడవడం, దాన్ని లోక్‌సభలో సభాపతి కుర్చీ వెనుక ప్రతిష్ఠించడమన్నది, హిందూ దేశాన్ని అనుకరిస్తూ కొత్త భారతదేశాన్ని ప్రతిష్ఠించడంలో భాగంగానే ఉంది. ఇది లౌకిక ప్రజాతంత్ర రిపబ్లిక్ భావజాలానికి పూర్తి విరుద్ధం. రాజ్యాన్ని ధర్మబద్ధంగా పాలించాలంటూ కొత్తగా నియమితుడైన రాజుకు సాంప్రదాయంగా ప్రధాన మత గురువు అందించే రాజదండమే ఇది. ప్రజలు ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రజాస్వామ్య రిపబ్లిక్‌లో ఇటువంటి భావనకే స్థానం లేదు. పైగా పార్లమెంట్‌లో ప్రధాన స్థానంలో ఇటువంటి మతపరమైన చిహ్నాన్ని ఉంచడమనేది లౌకిక ప్రజాస్వామ్య రిపబ్లిక్ స్వభావానికే పూర్తి విరుద్ధం.

వి.డి.సావర్కర్ జయంతి అయినందునే మే 28వ తేదీని కొత్త పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి ఎంచుకున్నారు. కొత్త భారతదేశం ఎలా నిర్మించబడుతుందో చెప్పడానికి ఇది కూడా ఒక సంకేతం. తొలుత స్వాతంత్ర్య సమరయోధునిగా పోరాటం మొదలుపెట్టిన సావర్కర్ తదనంతర కాలంలో అండమాన్ సెల్యులార్ జైలు నుండి విడుదలైన తర్వాత బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని విరమించుకున్నాడు. పదే పదే క్షమాభిక్ష కోరుతూ పిటిషన్లు పెట్టుకున్న అనంతరం ఆయనను జైలు నుండి విడుదల చేశారు. ఇక ఆ తర్వాత పూర్వపు పాలకులు, ముస్లింలకు వ్యతిరేకంగా పోరాటం జరపడంపై, హిందూత్వను పునరుద్ధరించడంపై ఆయన తన దృష్టిని మరల్చాడు. ఆయన హిందూత్వ భావనను సమర్థించిన బీజేపీ పాలకులు, వేలాది సంవత్సరాల బానిసత్వ పాలనను అంతమొందించడమే హిందూ రాష్ట్ర స్థాపనగా చూశారు.

> మే 28వ తేదీ ఉదయం ఈ రాజదండాన్ని పట్టుకుని ప్రధాని నరేంద్ర మోడీ మత గురువులు, మతాధిపతుల ప్రదర్శనకు ముందు నడవడం, దాన్ని లోక్‌సభలో సభాపతి కుర్చీ వెనుక ప్రతిష్ఠించడమన్నది, హిందూ దేశాన్ని అనుకరిస్తూ కొత్త భారతదేశాన్ని ప్రతిష్ఠించడంలో భాగంగానే ఉంది. ఇది లౌకిక ప్రజాతంత్ర రిపబ్లిక్ భావజాలానికి పూర్తి విరుద్ధం. రాజ్యాన్ని ధర్మబద్ధంగా పాలించాలంటూ కొత్తగా నియమితుడైన రాజుకు సాంప్రదాయంగా ప్రధాన మత గురువు అందించే రాజదండమే ఇది.

అదే రోజున కొత్త పార్లమెంట్ భవనానికి కొద్ది వందల మీటర్ల దూరంలోనే శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న మహిళా రెజ్లర్లను పోలీసులు దారుణంగా ఈడ్చుకెళుతూ అరెస్టు చేశారు. దీంతో ఈ రాజదండం ధర్మపాలనను ప్రతిబిం బిస్తుందన్న బీజేపీ పాలకుల వాదన ఘోరంగా దెబ్బ తింది. ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొంటున్న నూతన భారతదేశ చిహ్నాలు... అయోధ్యలో రామాలయ నిర్మాణం, సెంట్రల్ విస్టా, కొత్త పార్లమెంట్ భవనం... ఇవన్నీ కొత్త నిరంకుశ హిందూత్వ రాజ్య లక్షణాలుగా ఉన్నాయి. ఈ భాష్యానికి అనుగుణంగా చరిత్రను వక్రీకరించడం, సృష్టించడం చేస్తున్నారు.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)



నీడనివ్వని అడ్డా!

బారెడు పొద్దెక్కంగానే చద్ది అన్నంతిని
ఉరుకులు పరుగులతో
అడ్డా చేరుకొంటారు కూలీలు

భాగ్యనగరంలో బస్తీ బస్తీలో
అభాగ్య కూలీలకు అడ్డా ఉంటోంది.
అడ్డా అంటే ప్రత్యేక విడిది కాదు
నీడనిచ్చే షెల్టరు కాదు
మూసి ఉన్న దుకాణాల ముందు
నిలిచి ఉండటమే ఘనమైన అడ్డా

ఉదయం పది గంటలకు
దుకాణదారుడొచ్చి షాపు తీసి
కసురుకొంటే...
అడ్డాకూలీలు రోడ్లపై ఎండావానల్లో
నిలిచి పనికోసం ఎదురుచూస్తుంటారు

సూర్యుడు నడినెత్తికొచ్చి మధ్యాహ్నమైన
పనిదొరుకుతోందని పడిగాపులు కాస్తారు
ఆ రోజు పిలుపురాకపోతే
ఉసూరుమంటూ
గుడిసె చేరి కాళ్లు ముడుచుకు
పడుకొంటారు.

భవన నిర్మాణ పనుల్లో
కర్మాగాల్లో సరుకులు దింపే
చోటుకు మైళ్లకొద్ది దూరం
బ్రోకర్ల వెంట వెళ్తుంటారు.

తమకొచ్చే డబ్బులో పని చూపిన
దళారికి వాటా ఇస్తారు
లేదంటే పని దొరకక
పస్తులు పడి ఉంటారు.

చంటిబిడ్డలను గుడిసెల్లో
వదిలి వచ్చిన బాలింతలు, గర్భిణీలు
నిలువనీడలేని... మరుగుదొడ్లులేని
అడ్డాలో పడే వెతలు చెప్పనలవి కాదు.

నిలిచేందుకు జానెడు
చోటుపై హక్కులేకున్నా
ఎనవాబో కూలీలకిచ్చిన జాగీరులా
ధీరుల వీరుల గడ్డలా
కూలీల అడ్డా అని ఎందుకంటున్నారో
అర్థం కావడం లేదు.
ఈ అడ్డాలో కనీస వసతుల కల్పన ఎప్పుడో మరి!

- సంగంబండ జగన్నాథరెడ్డి,
9014539458

రానున్నది వర్షాకాలం.. ఎండ వేడి నుంచి చల్లదనంలోకి వాతావరణం మారబోతోంది. ఈ సమయంలో శరీరంలో రోగనిరోధక శక్తి పెంచుకోకపోతే అనారోగ్య సమస్యలు వేధించడం ఖాయం. ముఖ్యంగా జలుబు వంటివి త్వరగా వ్యాప్తి చెందుతాయి. అదే మన శరీరంలో రోగనిరోధక శక్తి ఉంటే ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవు. రోగనిరోధిక శక్తిని పెంచే ఆహారాన్ని తీసుకోవడం మన చేతుల్లో వున్నదే. ఇందుకోసం పెద్దగా డబ్బు ఖర్చుపెట్టాల్సిన అవసరం లేదు. ఖరీదైన ఆహారం తీసుకోవాల్సిన అవసరం అంతకన్నా లేదు. వంటగదిలోనే సులభంగా లభించే వాటితో చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే చాలు రోగనిరోధక శక్తిని పెంచుకుని ఆరోగ్యంగా ఉండవచ్చు. ఆ ఆహార పదార్థాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం...

రోగనిరోధక శక్తిని పెరగాలంటే..

వసువు : పసుపుని మనం వంటలకు మాత్రమే కాక గాయాలకు కూడా వాడతాం. ఎన్నో రకాల సమస్యలకు పసుపు మేలు చేస్తుంది. పసుపులో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి వుండటమే ఇందుకు కారణం. ఇది వ్యాధిని కలిగించే బ్యాక్టీరియా, వైరస్‌లకు వ్యతిరేకంగా పోరాడేందు మన శరీరాన్ని సిద్ధం చేస్తుంది.



తేనె : తేనె చేసే మేలు గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇందులో అద్భుత మైన ఔషధ గుణాలున్నాయి. వ్యాధులను తగ్గించే గుణాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. శరీరంలోని సూక్ష్మ క్రిములను నాశనం చేసే శక్తి తేనెకి ఉంది. తేనెలో హైడ్రోజన్ పెరాక్సైడ్, పుప్పొడి ఉన్నాయి. ఇవి క్రిమినాశక మందులుగా తయారవుతాయి. కాలానుగుణంగా వచ్చే అలెర్జీల నుండి రక్షించడంలో ఇది బాగా ఉపయోగపడుతుంది.

అల్లం : నిత్యం కూరల్లో వాడే అల్లంలో కూడా అనేక ప్రయోజనాలున్నాయి. అల్లం గొంతు, ఛాతి సమస్యలకు ఉపశమనం ఇస్తుంది. అలాగే మన శరీరానికి అవసరమైన రోగనిరోధక శక్తికి అందిస్తుంది. అల్లాన్ని పచ్చిగా తినడం అలవాటు చేసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల ఇన్‌ఫెక్షన్లు మన దరికి చేరకుండా కాపాడగలుగుతుంది.

వెల్లుల్లి : వ్యాధినిరోధక శక్తి పెంచడంలో వెల్లుల్లి పవర్ ఫుల్‌గా పనిచేస్తుంది. జింక్, సల్ఫర్, సెలీనియమ్, విటమిన్ ఏ, ఈ పుష్కలంగా ఉంటాయి. వీటితో పాటు యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ వంటి గుణాలు కూడా ఉంటాయి. వీటి వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ముఖ్యంగా జీర్ణాశయంలో పుండ్లు, క్యాన్సర్‌కు కారణమయ్యే బ్యాక్టీరియాను వెల్లుల్లి బాగా ఎదుర్కొంటుంది. రోజుకి ఒక పచ్చి వెల్లుల్లి రెబ్బని తినడం వల్ల జలుబు, దగ్గును దరి చేరనివ్వదు.

నల్ల మిరియాలు : నల్ల మిరియాలు రుచి కోసమే కాకుండా ఆరోగ్యాన్ని కూడా అందిస్తాయి. ఘాటుగా ఉండే ఈ నల్ల మిరియాలను ఏదో ఒక రూపంలో రోజూ భోజనంలో తీసుకుంటే అనేక లాభాలున్నాయి. వీటిని కాలిమిర్చి అని కూడా పిలుస్తారు. రోగ నిరోధక శక్తిని పెంచడంలో ఎంతో సహాయ పడుతుంది. మసాలాలో సహజంగా విటమిన్ సి అధికంగా ఉంటుంది. మిరియాలలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్, రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు ఎక్కువగా ఉన్నాయి.

నిమ్మ : అనారోగ్య సమస్యల నుంచి బయటపడటానికి విటమిన్ సి చాలా అవసరం. అంతేకాదు.. వైరస్, బ్యాక్టీరియా నుంచి కూడా కాపాడటానికి విటమిన్ సి చాలా అవసరం. సాధారణ జలుబును దూరంగా ఉంచడానికి సిట్రస్ అద్భుతంగా పని చేస్తుంది. నిమ్మ మంచి యాంటీ ఫంగల్, క్రిమినాశిని. నిమ్మకాయలో అధికంగా లభించే విటమిన్ సి కంటెంట్ రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది.

వీటితో పాటు ఆరోగ్యంగా ఉండటానికి, సహజంగా రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడే కొన్ని చిట్కాలున్నాయి. రోజూ వ్యాయామం చేయడం, బరువు, రక్తంలో చక్కెర శాతాలను పరిశీలించుకుంటూ ఉండటం, ఆహారంలో తగినన్ని పోషకాలు ఉండేలా చూసుకుంటూ సమతులాహారం తీసుకుంటూ 8 గంటలు నిద్ర పోతుండాలి.

జావలతో ఆరోగ్యంగా...

జూన్ వచ్చినా భానుడి ప్రతాపం ఇంకా తగ్గలేదు. ఎండల తాపానికి శరీరం త్వరగా నీరసించిపోతోంది. దీని నుంచి బయట పడేందుకు ఇంట్లో పండ్లతో చేసుకునే జ్యూస్‌లు, బయట దొరికే జ్యూస్‌లతో పాటు కాస్త వెరైటీగా హెల్దీగా జావలు కూడా చేసుకోవచ్చు. వీటి వల్ల శరీర తాపం తగ్గుతుంది. శరీరానికి అందవలసిన పోషకాలు కూడా అందుతాయి. తద్వారా ఆరోగ్యమూ చేకూరుతుంది. అవేంటో తెలుసు కుందామా...!



జొన్న అంబలి

కావాల్సిన పదార్థాలు : జొన్నలు - ముప్పావు కప్పు, శెనగ పప్పు- పావు కప్పు, నూనె లేదా నెయ్యి - ఒక టేబుల్ స్పూన్, వెల్లుల్లి - ఒక స్పూన్ (తరిగిన ముక్కలు), ఉల్లిగడ్డ - 1 (సన్నగా తరిగిన ముక్కలు), క్యారెట్ ముక్కలు - పావు కప్పు, బఠానీ - పావు కప్పు, మిరియాల పొడి - ఒక టేబుల్ స్పూన్, కొత్తిమీర - కొద్దిగా, ఉప్పు - తగినంత

తయారు చేసే విధానం : జొన్న రవ్వ, శెనగ పప్పును బాగా కడిగి మూడు కప్పుల నీళ్ళు పోసి ప్రెషర్ కుక్కర్‌లో ఐదు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. వేరే కడాయిలో ఒక టేబుల్ స్పూన్ నూనె లేదా నెయ్యి వేసి, అందులో తరిగిన వెల్లుల్లి వేసి సన్న మంట మీద కొంచెం వేగనివ్వాలి. ఇందులో సన్నగా తరిగిన ఉల్లిగడ్డ ముక్కలు వేసి కొంచెం మగ్గనివ్వాలి. ఇందులోనే క్యారెట్ ముక్కలు, ఒక విజిల్ వచ్చే వరకు ఉడికించిన బఠానీ వేసి బాగా మగ్గనివ్వాలి. ఇందులోనే మిరియాల పొడి, కొత్తిమీరను కూడా వేసి ఒక నిమిషం కలపాలి. ఈలోపు కుక్కర్‌లో ఉడికించిన జొన్న రవ్వ, శెనగపప్పు మిశ్రమంలో ఒకటి లేదా రెండు కప్పుల నీళ్ళు పోసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ఇందులో వేసి కలిపాలి. తగినంత ఉప్పు వేసి ఐదు నిమిషాల పాటు మూత పెట్టి బాగా ఉడకనివ్వాలి. అంతే రుచితో పాటు ఆరోగ్యాన్నిచ్చే జొన్న అంబలి లేదా జొన్న జావ రెడీ.

బియ్యం, గోధుమలతో పోలిస్తే తక్కువ క్యాలరీలు ఉంటాయి. ఎక్కువ ఫైబర్ ఉంటుంది. ప్రోటీన్ కూడా ఎక్కువగానే ఉంటుంది. షుగర్ పేషంట్‌లకు మంచి ఆహారం. బరువు తగ్గాలనుకునే వారికి కూడా బాగా ఉపయోగపడే ఆహారం.

బార్లీ జావ



కావాల్సిన పదార్థాలు : బార్లీ గింజలు : మూడు టేబుల్ స్పూన్‌లు (పొడిగా చేసుకోవాలి), పెరుగు - ఒక కప్పు, జీలకర్ర పొడి - ఒక టేబుల్ స్పూన్, పెరుగు - ఒక కప్పు

తయారు చేసే విధానం : బార్లీ గింజలను మిక్సీజార్‌లోకి తీసుకుని కొంచెం బరకగా గ్రైండ్ చేసు కోవాలి. ఒక లీటరు నీటిని ఒక గిన్నెలోకి తీసుకుని స్టవ్‌మీద పెట్టి బాగా మరిగించాలి. బార్లీ గింజల పొడిని ఒక గిన్నెలోకి తీసుకుని ఉండలు లేకుండా కొంచెం నీటిని పోసి కలుపుకోవాలి. నీరు వేడయ్యాక బార్లీ మిశ్ర మాన్ని అందులో మెల్లగా వేస్తూ కలుపుకోవాలి. అడుగు అంటకుండా 20 నిమిషాల పాటు బాగా కలుపుకుంటూ ఉండాలి. పెరు గును పల్చటి మజ్జిగలా చేసు కోవాలి. అందులోనే రుచికి సరిపడా ఉప్పు, జీలకర్ర పొడి వేసి బాగా కలుపు కోవాలి. ఉడికించుకున్న బార్లీ మిశ్రమం లోకి ఈ మజ్జిగను తీసు కుని బాగా కలిపి సర్వింగ్ గ్లాస్‌లో పోసుకుని సర్వ్ చేసుకోవాలి.

జీవ క్రియను వేగవంతం చేస్తాయి. శరీరానికి చల్లదానాన్ని అందిస్తాయి. ఇందులో ఉండే పోషకాలు జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి. బీటా గ్లూకాన్ విసర్జన క్రియను సక్రమంగా ఉంచుతుది. ఫలితంగా కడుపులో మందం ఏర్పడదు.శరీరంలో కొవ్వు ఏర్పడదు.

సగ్గు బియ్యం జావ



కావాల్సిన పదార్థాలు : సగ్గుబియ్యం - ఒక కప్పు, పటిక బెల్లం : అర టేబుల్‌స్పూన్, ఉప్పు - చిటికెడు

తయారు చేసే విధానం : సగ్గుబియ్యాన్ని కనీసం నాలుగు గంటలు నీటిలో నానబెట్టుకోవాలి. స్టవ్ మీద గిన్నె పెట్టి అందులో నానిన సగ్గుబియ్యాన్ని కొంచెం నీటిని వేసి పదిహేను నిమిషాల పాటు సిమ్‌లో పెట్టి కలుపుకుంటూ ఉడికించుకోవాలి. ఇందులో పటిక బెల్లం వేసుకుని కలుపుకోవాలి. ఇందులోనే ఉప్పు కూడా వేసి కలుపుకుని స్టవ్ ఆఫ్ చేసి దించి గ్లాసుల్లో పోసి సర్వ్ చేసుకుంటే సరి.

ఇందులో కార్బోహైడ్రేట్‌లు రోజంతా శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తాయి. మలబద్ధకం, అజీర్తి , కడుపుబ్బరం సమస్యలకు మంచి పరిష్కారం. కాల్షియం, ఐరన్, విటమిన్ కె వంటివి ఎముకల్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి. హై బీపీని తగ్గిస్తుంది. బరువు పెరగాలనుకునే వారికి సగ్గుబియ్యం మంచి ఆహారం.

రాగి జావ



కావాల్సిన పదార్థాలు : రాగులు - ఒక కప్పు, పాలు - ఒక కప్పు, పంచదార - తగినంత, ఉప్పు - చిటికెడు

తయారుచేసే విధానం : రాగులను ఒక రోజంతా నానబెట్టాలి. ఉదయం వాటిని ఒక బట్టలో వేసి మూటగట్టి పెట్టాలి. నీళ్ల వడిసిపోయాక నాలుగు గంటల పాటు ఎండబెట్టాలి. రాగులను కడాయిలో పోసి దోరగా వేయించాలి. వీటిని పిండి పట్టాలి. తర్వాత పిండిని కొద్దిగా నీళ్లపోసి ఉండలు కట్టకుండా కలుపు కోవాలి. ఇప్పుడు ఒక గిన్నెలో నీళ్ల పోసి వేడిచేయాలి. నీళ్ల వేడెక్కాక నీళ్లతో తడిపిన రాగుల మిశ్రమాన్ని ఇందులో పోస్తూ కలుపుతూ ఉడికించాలి. కొద్దిగా ఉడికాక పాలు, పంచదార. ఉప్పు వేసి బాగా కలపాలి. వేడి.. వేడి.. రాగి జావ రెడీ.

బలవర్ధకమైన ఆహారం. ఇందులోని కాల్షియం పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుంది. ఎముక పుష్టికి అద్భుతమైన ఆహారం. ఇందులో అయోడిన్ పుష్కలంగా ఉంటుంది. మూత్ర పిండాలలో రాళ్లు ఏర్పడకుండా చేస్తుంది.

ఇంట్లోనే థ్రెడింగ్...



కనుబొమ్మలు చక్కగా తీర్చిదిద్దినట్లు ఉండాలంటే థ్రెడింగ్ తప్పనిసరి చేయించుకోవాలి. ఒకోసారి బయట పార్లర్‌కు వెళ్ళి వెయిట్ చేసి చేయించుకునే సమయం ఉండకపోవచ్చు. అలాంటి సమయంలో ఇంట్లోనే థ్రెడింగ్ చేసుకోవచ్చు. కాకుంటే కొంచెం ప్రాక్టీస్ చేయాల్సి ఉంటుంది. అది ఎలాగో తెలుసుకుందాం...

- థ్రెడింగ్‌కు మంచి హై-కాటన్ థ్రెడ్ అవసరం. సింథెటిక్ థ్రెడ్ కంటే కాటన్ థ్రెడ్‌తోనే గ్రిప్ గట్టిగా ఉంటుంది. థ్రెడింగ్ యేసుకునేపుడు దారాన్ని 14 ఇంచులు ఉండేలా చూసుకోవాలి.
- చిన్న ఐబ్రో కత్తెర అవసరం. కత్తెర చిన్నగా, షార్ప్‌గా ఉండాలి. థ్రెడింగ్‌కి ముందు ఐబ్రోస్‌ని ట్రిం చెయాల్సి ఉంటుంది. శుభ్రమైన ఐబ్రో బ్రష్ ఉండాలి.
- ఐబ్రో పెన్సిల్ కూడా అందుబాటులో ఉండాలి. కావాల్సిన షేప్ డ్రా చేసుకునేందుకు పనికొస్తుంది. ఈ పెన్సిల్ ఐబ్రోస్ కంటే డార్కర్ షేడ్‌లో ఉన్నది ఎంచుకోవాలి. ఈ పెన్సిల్ మార్క్ మేకప్ రిమూవర్‌తో లేదా నీటితో కానీ పోయేలా ఉండాలి. అలాగే అలోవెరా జెల్ గానీ, ఐస్ క్యూబ్స్ కానీ దగ్గర పెట్టుకోండి. థ్రెడింగ్ అయిన తర్వాత ఇవి అప్లై చేస్తే హాయిగా ఉంటుంది. లేదంటే మంటగా ఉంటుంది.

టీచర్లు కావాలి

(మొదటిపేజీ తరువాయి)

పదవ తరగతి విద్యార్థులు ఈ ఏడాది ఎస్ఎస్‌సీ పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో ఒక్కరు కూడా ఉత్తీర్ణత సాధించలేదు. అలాగే వికారాబాద్ జిల్లాలోని పలు పాఠశాలల్లో సైతం సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైంది. టీచర్ల కొరత ఉన్న చోట్ల ఫలితాలు ఎలా ఆశిస్తామనేది ప్రశ్న.

జిల్లెలగూడలో 1300 మందికి 26 మందే,,

"రంగారెడ్డి జిల్లా జిల్లెలగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1240 మంది విద్యార్థులున్నారు. ఇందులో ఈ సంవత్సరం 220 మంది ఉన్నత చదువులకు వెళ్లారు. ఈ యేడు మరో 300 మంది చేరే అవకాశం ఉంది. ఈ పాఠశాలల్లో ప్రతియేటా సుమారు 1300 మంది చదువుతారు. అయితే వీరికి 56 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్‌తో కలిపి 26 మంది ఉపాధ్యాయులే ఉన్నారు. ఒక్కరే హిందీ టీచర్ ఉన్నారు. దీంతో ఒక్కో సెక్షన్‌కు హిందీ టీచర్ రావడానికి వారం రోజులు పడుతోంది. 40 మంది విద్యార్థులకు ఒక సెక్షన్ చేయాల్సి ఉండగా స్కూల్లో గదులు లేక 70 మందికి ఒక సెక్షన్ చేశారు."

600 మందికి పది మందే..

"రాజేందర్‌నగర్ పద్మశాలిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 600 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి 10 మంది మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారు. 600 మంది విద్యార్థులకు ఒక్కరే గణిత ఉపాధ్యాయుడు ఉన్నారు. బయోసైన్స్, సోషల్ సబ్జెక్ట్‌లకు కూడా ఒక్కరే ఉన్నారు. ఇదే పరిస్థితి చాలా పాఠశాలల్లో నెలకొంది."

మా డిమాండ్లు ఐదు..

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

డబ్ల్యూఎఫ్ఐ చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ రెజ్లర్లు చేపట్టిన ఆందోళన బుధవారం మరో కీలక మలుపు తిరిగింది. కేంద్ర క్రీడలశాఖమంత్రి అనురాగ్ ఠాకూర్ ఆహ్వానం మేరకు రెజర్లు భజరంగ్ పూనియా, సాక్షి మాలిక్ సుమారు ఆరు గంటల సేపు ఆయన నివాసంలో సమావేశమయ్యారు. ఐదు డిమాండ్లతో కూడిన లిఖిత పూర్వక ప్రతిపాదనను మంత్రికి రెజ్లర్లు సమర్పించారు. ఈనెల 15వ తేదీతో దర్యాప్తు పూర్తవుతుందని, అంతవరకూ వేచిచూడాలని కేంద్రం రెజ్లర్లను కోరింది.

15 వరకు ఆగమన్నారు.: భజరంగ్ పూనియా

కేంద్ర మంత్రితో సమావేశానంతరం రెజ్లర్ భజరంగ్ పూనియా మాట్లాడుతూ పలు అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించామని, పోలీసు విచారణ జూన్ 15తో పూర్తవుతుందని, అంతవరకూ ఎలాంటి నిరసన చేపట్టవద్దని మంత్రి కోరారని చెప్పారు. మహిళా రెజ్లర్ల భద్రతను తాము చూసుకుంటామని కూడా హామీ ఇచ్చారని తెలిపారు. తాము రెజర్లపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను వెనక్కి తీసుకోవాలని కోరామని, అందుకు మంత్రి అంగీకరించారని చెప్పారు.

15న దర్యాప్తు పూర్తి, 30న డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికలు

రెజ్లర్లతో సమావేశానంతరం మీడియాతో మంత్రి అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ, ఆరు గంటల సేపు సుదీర్ఘంగా రెజ్లర్లతో తాను చర్చలు జరిపినట్టు చెప్పారు. ఈనెల 15వ తేదీ కల్లా దర్యాప్తు పూర్తవుతుందని, చార్జిషీటు సమర్పిస్తారని తాను రెజ్లర్లకు హామీ ఇచ్చినట్టు తెలిపారు.

రెజ్లర్ల డిమాండ్లు ఇవే..

కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ముందు రెజ్లర్లు ఐదు డిమాండ్లను ఉంచారు. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని, భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్ష పదవిని మహిళకు అప్పగించాలని, సమాఖ్యలో బ్రిజ్ భూషణ్, ఆయన కుటుంబ సభ్యులకు చోటు కల్పించరాదని, రెజ్లింగ్ సమాఖ్యలో అవినీతి ఆరోపణల నేపథ్యంలో పాలక మండలికి ఎన్నికలు నిర్వహించాలని, జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్తతల కారణంగా తమపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయాలని రెజ్లర్లు డిమాండ్ చేశారు.

శవగోస..!

(మొదటిపేజీ తరువాయి)

20 మంది నుండి నమూనాలు సేకరించారు. ఇదిలావుండగా మృతుల సంఖ్యను రైల్వే శాఖ సవరించింది. తొలుత 288 మంది చనిపోయారని ప్రకటించి ఇప్పుడు ఆ సంఖ్యను 275గా చూపుతోంది. బాలాసోర్ జిల్లా కలెక్టర్ పంపిన తుది నివేదిక ప్రకారం 193 మృతదేహాలను భువనేశ్వర్ పంపామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పీకే జెనా చెప్పారు. శవాలకు డీఎన్ఏ పరీక్షలు కూడా చేస్తున్నామని, ఒకవేళ ఒకరి కంటే ఎక్కువ మంది మృతదేహం తమ బంధువుదేనని చెబితే అప్పుడు వారికి కూడా పరీక్ష చేసి నిజనిర్ధారణ చేస్తామని వివరించారు.

జూన్ 23న పాట్నాలో ప్రతిపక్షాల భేటీ


(ఫైల్)

పాట్నా: పాట్నాలో ప్రతిపక్ష పార్టీల సమావేశానికి ముహుర్తం ఖరారైంది. జూన్ 23న జరగనుంది. గతంలో జూన్ 12న జరగాల్సిన సమావేశం ఇప్పుడు జూన్ 23న జరుగుతుందని బీహార్ సీఎం నితీశ్ కుమార్ , జేడీయూ అధ్యక్షుడు లాలన్ సింగ్ బుధవారం తెలిపారు. ఇందులో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కూడా పాల్గొననున్నారు. వీరితో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, మమతా బెనర్జీ, ఉద్ధవ్ ఠాక్రే, శరద్ పవార్, కేజ్రీవాల్, హేమంత్ సోరెన్, స్టాలిన్, అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్‌లు కూడా పాల్గొననున్నారు.. అందరి అంగీకారంతో సమావేశం తేదీని ఖరారు చేశారు. సీతారాం ఏచూరి, డి రాజా, దీపాంకర్ భట్టాచార్య వంటి వామపక్ష నేతలు కూడా ఈ సమావేశానికి హాజరుకానున్నారు.

నితీశ్ చొరవతో..

ప్రతిపక్షాల ఐక్యతకు సంబంధించి నితీశ్ కుమార్ చొరవతో ఈ సమావేశం నిర్వహించబడుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 2022 నుంచి నితీశ్ కుమార్ ప్రతిపక్ష పార్టీలను కలుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీని కలిసిన తర్వాత మే నెలలోనే ఢిల్లీకి తిరిగి వచ్చారు. నితీశ్ కుమార్ తన రాజకీయ శక్తిని, ప్రతిపక్ష పార్టీలతో కలిసి...ఐక్యత చాటాలని మొదటిసారి ప్రయత్నిస్తున్నారు. బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ మాట్లాడుతూ ప్రతిపక్షాల సమావేశ కార్యక్రమం పాట్నాలో జరుగుతుందని చెప్పారు. ఇది నితీష్, లాలూజీల కృషి, ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి రావాలి. నితీశ్‌తో పాటు నేను చాలా మంది నేతలను కలిశాను. దేశంలో అవలంబిస్తున్న నియంతృత్వ వైఖరిని దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశం కీలకం కానుంది. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది. అయితే ఈ విపక్షాల సంఘీభావ సభకు కేసీఆర్, నవీన్ పట్నాయక్ మాత్రం హాజరుకాకపోవటం గమనార్హం..

ఆ 100 సీట్లలో బీజేపీని ఓడిస్తే...?

బీజేపీని అధికారం నుంచి గద్దె దించాలని నితీశ్ కుమార్ పదే పదే పునరుద్ఘాటించారు. కేవలం 100 స్థానాల్లోనే బీజేపీని ఓడించాలి. ఇందుకోసం ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాలు, పట్టు ఉన్న రాష్ట్రాల్లో మహాకూటమి ఏర్పాటు చేసి బీజేపీకి వ్యతిరేకంగా ఒకే ఒక్క అభ్యర్థిని నిలబెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో ప్రధానంగా యూపీలో 80, బీహార్‌లో 40, బెంగాల్‌లో 42, మహారాష్ట్రలో 48, ఢిల్లీలో 7, పంజాబ్‌లో 13, జార్ఖండ్‌లో 14 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఇందులో వంద స్థానాల్లో బీజేపీని కట్టడి చేస్తే..బీజేపీయేతర ప్రభుత్వం ఢిల్లీ గద్దెనెక్కటం ఖాయమని బీహార్ సీఎం భావిస్తున్నారు.

ఖరీఫ్‌కు ఎంఎస్పీ పెంపు

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

2023-24 మార్కెటింగ్ సీజన్ కోసం 17 ఉత్పత్తులకు ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ను పెంచినట్టు కేంద్రమంత్రి పియూష్ గోయల్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ప్రధాని మోడీ నేతృత్వంలో జరిగిన కేంద్రమంత్రివర్గ సమావేశంలో 2023-24 మార్కెటింగ్ సీజన్ కోసం ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కి ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఈఏ) నిర్ణయం తీసుకుంది.

కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన ఎంఎస్పీ ధరలు

సాధారణ వరి క్వింటాలుకు కనీస మద్దతు ధర 2022-23లో రూ.2,040 ఉండేది. దీనిని 2023-24 కోసం రూ.2,183కు పెంచారు. అంటే రూ.143 పెంచారు. గ్రేడ్ ఏ వరి క్వింటాలుకు ఎంఎస్పీని రూ.2,060 నుంచి రూ.143 పెంచి, రూ.2,203 చేశారు. మూంగ్ దాల్ ఎంఎస్పీని క్వింటాలుకు రూ.7,755 నుంచి రూ.8,558కి పెంచారు. హైబ్రిడ్ జొన్నలు క్వింటాలుకు ఎంఎస్పీని రూ.2,970 నుంచి రూ.210 పెంచి, రూ.3,180 చేశారు. రాగులు (చోళ్లు) క్వింటాలుకు రూ.3,578 నుంచి రూ.3,846కు పెంచారు. అంటే రూ.268 పెరిగింది. వేరుశనగలు (పల్లీలు) క్వింటాలుకు రూ.527 పెంచి, రూ.6,377 చేశారు. అంతకు ముందు ఏడాది రూ.5,850 ఉండేది. ప్రత్తికి రూ.6,080 నుంచి రూ.6,620కి పెంచారు. సన్ ఫ్లవర్ కి రూ.6,400 నుంచి రూ.6,760కి పెంచారు.

'బొగ్గు, లిగ్నైట్ అన్వేషణ స్కీమ్' కొనసాగింపుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం

15వ ఆర్థిక సంఘం సైకిల్‌తో 2021-22 నుండి 2025-26 కో-టెర్మినస్ రూ.2,980 అంచనా వ్యయంతో "బొగ్గు, లిగ్నైట్ అన్వేషణ పథకం" సెంట్రల్ సెక్టార్ స్కీమ్ కొనసాగింపును ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఐఏ) ఆమోదించింది. ప్రమోషనల్ (ప్రాంతీయ) అన్వేషణ, నాన్-కోల్ ఇండియా లిమిటెడ్ బ్లాక్‌లలో వివరణాత్మక అన్వేషణ చేస్తారు. ప్రమోషనల్ (ప్రాంతీయ) అన్వేషణ కోసం రూ.1,650 కోట్లు, నాన్-సీఐఎల్ ఏరియాల్లో డిటైల్డ్ డ్రిల్లింగ్ కోసం రూ.1,330 కోట్లు ఖర్చు చేయనున్నారు. సుమారుగా, 1,300 చదరపు కిలోమీటర్ల ప్రాంతం ప్రాంతీయ అన్వేషణ, దాదాపు 650 చదరపు కిలోమీటర్ల ప్రాంతం వివరణాత్మక అన్వేషణ కింద కవర్ చేయబడుతుంది. దేశంలో అందుబాటులో ఉన్న బొగ్గు వనరులను అన్వేషణ, బొగ్గు, లిగ్నైట్ కోసం అన్వేషణ అవసరం జరుగుతుంది. బొగ్గు మైనింగ్ ప్రారంభించడానికి వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికను తయారు చేయడంలో సహాయపడుతుంది. ఈ అన్వేషణతో తయారు చేయబడిన జియోలాజికల్ నివేదికలు కొత్త బొగ్గు బ్లాకులను వేలం వేయడానికి ఉపయోగించబడతాయని ప్రభుత్వం తెలిపింది.

బీఎస్ఎన్ఎల్‌కు మూడో పునరుద్ధరణ ప్యాకేజీకి ఆమోదం

బీఎస్ఎన్ఎల్‌కు మూడో పునరుద్ధరణ ప్యాకేజీకి రూ. 89,047 కోట్లకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందులో ఈక్విటీ ఇన్ఫ్యూషన్ తో బీఎస్ఎన్ఎల్‌కు 4జీ/5జీ స్పెక్ట్రమ్ కేటాయింపు ఉంటుంది. బీఎస్ఎన్ఎల్ అధీకృత మూలధనం రూ.1,50,000 కోట్ల నుంచి రూ. 2,10,000 కోట్లకు పెరుగుతుంది. ఈ పునరుద్ధరణ ప్యాకేజీతో దేశంలోని మారుమూల ప్రాంతాలకు కనెక్టివిటీని అందించడంపై దృష్టి సారించిన స్థిరమైన టెలికాం సర్వీస్ ప్రొవైడర్‌గా బీఎస్ఎన్ఎల్ ఉద్భవిస్తుంది. కేంద్ర మంత్రివర్గం హుడా సిటీ సెంటర్ నుంచి సైబర్ సిటీ వరకు స్పర్ తో గురుగ్రామ్ లోని ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే వరకు 27 స్టేషన్లతో 28.50 కిలోమీటర్ల మేర మెట్రో కనెక్టివిటీకి ఆమోదం తెలిపింది.

తక్కువ ఎంఎస్పీతో రైతులకు ద్రోహం ఏఐకేఎస్ ఉపాధ్యక్షుడు హన్నన్ మొల్లా

తక్కువ ఎంఎస్పీ ప్రకటించి రైతులకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసిందని ఏఐకేఎస్ ఉపాధ్యక్షుడు హన్నన్ మొల్లా విమర్శించారు. వరికి క్వింటకు సి2ం50 ప్రకారం రూ.2707.5 ప్రకటించాలని, కాని ప్రభుత్వం ఎంఎస్‌పి రూ.2,183 ప్రకటించిందని, దీనివల్ల రైతులకు రూ. 524.5 నష్టమని తెలిపారు. వేరుశెనగకు సి2ం50 ప్రకారం రూ. 7,411.5 ప్రకటించాల్సి ఉందని, కాని ప్రభుత్వం రూ.6,377 ప్రకటించిందని తెలిపారు. దీనివల్ల క్వింటాల్‌కు రైతులు రూ.1,100.5 నష్టపోతున్నారని పేర్కొన్నారు. మొక్కజొన్నకి సి2ం50 ప్రకారం రూ. 2,569.5 ప్రకటించాల్సి ఉండగా, ప్రభుత్వం రూ. 2,090 ప్రకటించిందని, దీనివల్ల రైతులకు క్వింటాల్‌కు 479.5 నష్టం జరుగుతుందని అన్నారు. పత్తికి సి2ం50 ప్రకారం రూ. 8,095.5 ప్రకటించాల్సి ఉందని, కాని ప్రభుత్వం రూ.6,620 ప్రకటించిందని, దీనివల్ల క్వింటాల్‌కు రూ.1,475.5 నష్టం జరుగుతుందని పేర్కొన్నారు.

2022-23 ధర నిర్ణయంలో నీటిపారుదల ఖర్చులు, ఎరువుల ధరలు తదితరాల పెరుగుదలను పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. ఒక సంవత్సరం తర్వాత సి2 ఖర్చులు దీని కంటే చాలా ఎక్కువ అని తెలిపారు. సి2ం50 శాతం కంటే తక్కువ ఎంఎస్‌పిని ప్రకటించి ప్రభుత్వం రైతులకు ద్రోహం చేసిందని, ఇది 2023-24 సీజన్‌లో ఖరీఫ్ పంటల ధరల విధానంపై నివేదికను స్పష్టం చేయలేదని తెలిపారు. గత ఏడాది కాలంలో ముఖ్యంగా ఎరువులు, ఇతర ఇన్‌పుట్‌లతో పాటు నీటిపారుదల ఖర్చులు పెరిగాయని అన్నారు.

బీజేపీకి వ్యతిరేక గాలి

న్యూఢిల్లీ : ఎన్సీపీ చీఫ్ శరద్‌పవార్ బీజేపీపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం బీజేపీ వ్యతిరేక గాలి వీస్తున్నదని అన్నారు. కర్నాటకలోని ఇటీవలి అసెంబ్లీ ఫలితాలను పరిగణలోకి తీసుకొని దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు. ప్రజల ఆలోచన ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికల్లో దేశంలో మార్పు వస్తుందని అన్నారు. ఎన్నికల్లో ఈ విషయాన్ని ఏ జ్యోతిష్యుడు చెప్పాల్సిన అవసరం లేదు అని పవార్ మీడియా సమావేశంలో చెప్పారు. షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది దేశంలో లోక్‌సభ ఎన్నికలు, ఆ తర్వాత మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శరద్‌పవార్ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

మహారాష్ట్రలో చిన్న సంఘటనలకు కూడా మతం రంగు పులుముతున్నారనీ, ఇది మంచి సంకేతం కాదని ఆయన తెలిపారు. లోక్‌సభ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగే అవకాశం గురించి శరద్ పవార్ మాట్లాడుతూ.. మిత్రపక్షాలకు చెందిన చాలా మంది ఇదే అభిప్రాయంతో ఉన్నారని అన్నారు. అయితే, కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పరిగణలోకి తీసుకుంటే దేశాన్ని పాలించే వారు (అధికార బీజేపీ) లోక్‌సభ ఎన్నికలతోనే అసెంబ్లీ ఎలక్షన్స్‌కు వెళ్తారని తాను అనుకోవటం లేదని చెప్పారు. వారు కేవలం లోక్‌సభ ఎన్నికల మీదనే దృష్టి పెడతారని తెలిపారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పాల్సిన బాధ్యత పాలకులకు ఉన్నదనీ, దీనిపై అధికార పార్టీలకు చెందినవారు రోడ్ల మీదకు వచ్చి రెండు మతాల మధ్య చిచ్చు పెట్టటం మంచి పరిణామం కాదని అన్నారు. అధికారంలో ఉన్న పార్టీలు వీటిని ప్రోత్సహిస్తున్నాయని చెప్పారు. ఎవరో ఔరంగబాద్‌లో ఒక పోస్టర్ చూపిస్తే పూణేలో హింస ఎందుకు అవసరం? అని శరద్‌పవార్ ప్రశ్నించారు. మహారాష్ట్రలో వ్యవసాయ సంబంధ సమస్యలపై ఎన్సీపీ చీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ దృక్పథం సానుకూలంగా లేదని అన్నారు. కొనసాగుతున్న ఆర్థిక వ్యవస్థ వ్యవసాయ ఉత్పత్తిదారులకు ప్రయోజనకరంగా లేదని పవార్ తెలిపారు.

అక్కడ ఇవ్వలే.. ఇక్కడ డైలాగులు

(మొదటిపేజీ తరువాయి)

భవనానికి, రూ.కోటితో శ్మశానవాటిక నిర్మాణానికి, రూ.15 లక్షలతో సమాచార పౌర సంబంధాల శాఖ సమావేశ మందిర నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.12కోట్ల 50లక్షలతో జిల్లాలో నిర్మించిన 5 మార్డెన్ పోలీస్ స్టేషన్లను, రూ.2 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్‌లాంటి మేధావుల సహకారం, సారథ్యంలో తెలంగాణ ప్రజలను చైతన్యవంతం చేసి ఎత్తిన జెండా దించకుండా పోరాటం చేసి నాడు దాశరథి అన్న 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' మాత్రమే కాదు.. కోటిన్నర ఎకరాల మాగాణి అని రుజువు చేసిన మహానాయకుడు కేసీఆర్ అని అన్నారు. ముఖ్యమంత్రి సారథ్యంలో ఇవాళ సాగునీటి దినోత్సవ సంబురాలు జరుపుకుంటున్నామని, ఇక్కడికి హెలికాప్టర్‌లో హోం మంత్రి మహమ్మద్ అలీ, డీజీపీ అంజని కుమార్, రాష్ట్ర రైతుబంధు అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లె రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డిలతో వచ్చిన సమయంలో అంతా చూసుకుంటూ వచ్చామని తెలిపారు. ఎక్కడ చూసినా చెరువులు నిండుకుండల్లా కనిపిస్తున్నయన్నారు. ఒకప్పుడు ఎండకాలం వచ్చిందంటే సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు ఊళ్లకు వెళ్లాలంటే భయపడేవారన్నారు. నాడు కాంగ్రెస్ పాలనలో, సమైక్య రాష్ట్ర పాలనలో ఎంతో గోస ఉండేదో అందరూ గుర్తు చేసుకోవాలన్నారు. నేడు ఆ గోస రాష్ట్రంలో లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో తాగునీటి కటకట ఉండేదన్నారు. ప్రజా పక్షపాతి సీఎం కేసీఆర్‌ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర జల వనరుల అభివృద్ధి సంస్థ చైర్మెన్ ప్రకాష్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, జడ్పీ చైర్మెన్ కుసుమ జగదీష్, వైస్ చైర్మెన్ బడే నాగజ్యోతి, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సంపతమ్మ మృతికి సీఎం కేసీఆర్ సంతాపం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న పాలమూరు జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు ఏ కష్టారావు, హిందుస్థాన్ టైమ్స్ అసోసియేట్ ఎడిటర్ ఏ శ్రీనివాసరావుల తల్లి సంపతమ్మ (88) మరణం పట్ల ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో మఖ్దూమ్ మొహియుద్దీన్‌తో ఆమె భర్త అప్పరుసు శేషగిరిరావు కలిసి పనిచేశారు. సంపతమ్మ కరుడుగట్టిన తెలంగాణ వాది. సీఎం కేసీఆర్‌కు వీరాభిమాని. సంపతమ్మ తెలంగాణ ఉద్యమం, ఆ తర్వాతా అనేక సందర్భాల్లో తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించేవారు. వీరికి ఐదుగురు కుమారులున్నారు.

ఏడాదికి 200 రోజుల పని

రోజుకు కనీస వేతనం రూ.600 ఇవ్వాలి

- కేంద్రానికి వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు వినతి



న్యూఢిల్లీ : ఏడాదికి 200 రోజుల పని, రోజుకు కనీస వేతనం రూ.600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. బుధవారం ఉపాధి హామీ సమస్యలపై గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శైలేష్ కుమార్ సింగ్‌కు వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు వినతిపత్రం అందజేశారు. ప్రతినిధి బృందంలో ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్, రాజ్యసభ ఎంపీ, సహాయ కార్యదర్శి వి. శివదాసన్, బీకేఎంయూ సంయుక్త కార్యదర్శి విఎస్ నిర్మల్, ఏఐఎస్‌కేఎస్ నుంచి అసిత్ గంగూలీ ఉన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివిధ ఉదాహరణలతో వివరించారు. గ్రామీణ మంత్రిత్వ శాఖ కార్యదర్శితో జరిగిన చర్చ సానుకూల దిశలో జరిగిందనీ, అవసరమైన స్థాయిలో సమస్యలను చేపట్టేందుకు ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారని బి.వెంకట్ తెలిపారు.

డిమాండ్లు

- ఏడాదికి 200 రోజుల పని, రోజుకు కనీస వేతనం రూ.600 కల్పించాలి.
- కులాల వారీగా నిధుల కేటాయింపు, ఉపాధి హామీ అమలుకు సంబంధించిన సూచనలను ఉపసంహరించుకోవాలి.
- ఎన్‌ఎంఎంఎస్ తో ఆన్‌లైన్ హాజరును ఉపసంహరించుకోవాలి.
- ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ (ఏబీపీఎస్) నుంచి వేతన చెల్లింపును డీలింక్ చేయాలి.
- ఉపాధి హామీ కోసం రూ. 2.56 లక్షల కోట్లు కేటాయించాలి.
- ఉపాధి హామీ డిమాండ్ ఆధారిత పాత్రను నిర్ధారించాలి.
- పెండింగ్‌లో ఉన్న వేతనాలన్నింటినీ వెంటనే చెల్లించాలి.
- సామాజిక తనిఖీతో ఉపాధి హామీ పనుల కింద అవినీతిని తనిఖీ చేయాలి. సామాజిక తనిఖీ కోసం బడ్జెట్‌ను పెంచాలి.
- 60 ఏండ్లు దాటిన ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయం, గ్రామీణ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి.
- ఉపాధి హామీ వర్క్ సైట్లలో ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలి.

ఉద్యోగాల భర్తీపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- రాష్ట్రసర్కారును డిమాండ్ చేసిన ఎంపీ లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 1.27 లక్షల ఉద్యోగాలు ఎక్కడిచ్చారని ప్రశ్నించారు. టీఎస్‌ఐపాస్ ద్వారా ఎన్ని కంపెనీలు, ఎన్ని ఉద్యోగాలొచ్చాయని నిలదీశారు. దానిపేరుతో బినామీలకు, బంధువులకు భూములను అప్పనంగా కట్టబెడుతున్నారని ఆరోపించారు. కుల, చేతివృత్తులకు సహాయం పేరిట రాష్ట్ర ప్రభుత్వం కేవలం లక్ష రూపాయలిచ్చి బీసీలను మోసం చేయచూస్తున్నదని విమర్శించారు. బతుకమ్మ చీరలను గుజరాత్ నుంచి తెప్పించింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. సింగరేణిని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. మోడీ విజన్ ఉన్న లీడర్ అనీ, దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటేనే మేలు జరుగుతుందన్నారు.

మనమెక్కడున్నాం...?

- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న

నవతెలంగాణ -హైదరాబాద్

తొమ్మిది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రం ప్రస్థానంలో మనం ఎక్కడ ఉన్నామో ఆలోచించుకోవాల్సిన అవసరమున్నదని తెలుగుదేశం జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న ప్రశ్నించారు. స్వరాష్ట్రాన్ని సిద్ధించుకుంటే బతుకులు బాగుపడతాయని కార్మికులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు భావించారని చెప్పారు. అందుకే ప్రతి ఒక్కరూ పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని తెలిపారు. జూన్ రెండు నుంచి 22వ తేదీ వరకు రోజూ ఒక ప్రభుత్వ శాఖ గత తొమ్మిదేండ్లల్లో సాధించిన ప్రగతిని ప్రజల ముందు ఉంచుతున్నదన్నారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ ఇచ్చిన హామీలు ఎంత వరకు అమలు జరిగాయో పరిశీలించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికులు స్వరాష్ట్రం కోసం వీరోచితంగా పోరాడి సకల జనుల సమ్మెను విజయవంతం చేయడంలో దోహదపడ్డారని అన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం 2019లో స్వరాష్ట్రంలోనే సమ్మెబాట పట్టారని గుర్తు చేశారు. అప్పట్లో ఆర్టీసీకి ప్రతియేటా రూ. 1000 కోట్లు ఆర్టీసీకి విడుదల చేస్తామన్న కేసీఆర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈ నిధులలో 50 శాతం కూడా ఇవ్వలేదని విమర్శించారు. . 10 వేల మందిని ఆర్టీసీలో నియమిస్తామని చెప్పి తొమ్మిది సంవత్సరాలలో ఒక్క నియామకం కూడా జరపలేదన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేయకపోగా వారిపై వేధింపులు పెరిగాయని గుర్తు చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు.

నేడు పీజీఈసెట్ ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీఈసెట్ రాతపరీక్షల ఫలితాలు గురువారం విడుదల కానున్నాయి. ఈ మేరకు పీజీఈసెట్ కన్వీనర్ బి రవీంద్రారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లోని జేఎన్టీయూ హైదరాబాద్‌లో గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి ఈ ఫలితాలను విడుదల చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ హైదరాబాద్ వీసీ కట్టా నర్సింహారెడ్డి, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ వి వెంకటరమణ, కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు, పాల్గొంటారని పేర్కొన్నారు. కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష (సీబీఆర్టీ) విధానంలో గతనెల 29 నుంచి ఈనెల ఒకటో తేదీ వరకు పీజీఈసెట్ రాతపరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. పీజీఈసెట్‌కు 16,563 మంది దరఖాస్తు చేస్తే 14,882 (89.85 శాతం) మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు.

మాసబ్‌చెరువులో నిర్మాణాలు వద్దు : హైకోర్టు ఆదేశం

బఫర్ జోన్‌లో భూమిని ఎలా కొనుగోలు చేస్తారంటూ నిలదీత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తుర్కయాంజాల్‌లోని మాసబ్‌చెరువులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హైకోర్టు ఆదేశించింది. నీటివనరులు ప్రజలకు ఎంతో అవసరమని,అందువల్ల అలాంటి ప్రదేశాల్లో నిర్మాణాలను అనుమతించరాదని స్పష్టం చేసింది. మాసబ్‌చెరువులో అక్రమ నిర్మాణాలను అధికారులు తొలగించకపోవడాన్ని సవాల్ చేస్తూ సీపీఐ(ఎం) నాయకులు డి.కిషన్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీలతో కూడిన ధర్మాసనం ఈ పిల్‌ను విచారించింది. చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో భూములను ఏ విధంగా కొనుగోలు చేస్తారని నిర్మాణ సంస్థ బూరుగు ఇన్‌ఫ్రాను న్యాయస్థానం ప్రశ్నించింది.

పిటిషనర్ తరుపున సీనియర్ న్యాయవాది ఆర్.ప్రశాంత్ వాదనలు వినిపిస్తూ...చెరువు ఎఫ్‌టిఎల్ ప్రాంతంలో ఇసుక, మట్టితో చదును చేస్తున్నారని తెలిపారు. అక్రమంగా నిర్మాణాలు కూడాచేపట్టారనే విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వర్షపు నీరు చెరువులోకి రాకుండా నాలాలకు అడ్డుకట్ట వేస్తున్నారని తెలిపారు. ఈ దశలో బూరుగు ఇన్‌ఫ్రా న్యాయవాది జోక్యం చేసుకుని..తాము పట్టా భూమిని కొనుగోలు చేసి అందులోనే నిర్మాణాలు చేపడుతున్నామని వాదనలు వినిపించారు. 2016లోనే మాసబ్‌చెరువు బఫర్‌జోన్‌ను ఖరారు చేశారని, ఇప్పటికే తాము కొనుగోలు చేసిన 2.5 ఎకరాలు నష్టపోయామని కోర్టుకు వివరించారు. బఫర్‌జోన్ నిర్ధారణ అయినందున నిర్మాణాలకు అనుమతించాలని కోరారు. దీనికి సీజే స్పందిస్తూ, బఫర్ జోన్‌లో భూములను ఎలా కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేసినప్పుడు ఇలాంటివి తప్పవని అన్నారు. చెరువులో అక్రమనిర్మాణాలపై పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని న్యాయస్థానం రెవెన్యూ అధికారులను ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్టు 8కి వాయిదా వేసింది.

మిషన్ కాకతీయతో 47 వేల చెరువుల పునరుద్ధరణ

15 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ

- రూ. 5,350 కోట్ల వ్యయం
- 3,825 కోట్లతో 1200 చెక్ డ్యామ్‌ల నిర్మాణం



నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన వెనువెంటనే చేపట్టిన బృహత్తరమైన పథకం మిషన్ కాకతీయ. తెలంగాణ భూభౌతిక పరిస్థితికి అనుగుణంగా కాకతీయ రాజులు నిర్మించిన గొలుసుకట్టు చెరువుల సాగునీటి వ్యవస్థ తెలంగాణకు ప్రాణప్రదమైంది. సమైక్యపాలనలో చెరువుల వ్యవస్థ చిన్నాభిన్నమైపోయింది. గంగాళాల వంటి చెరువులు పూడిక నిండి తాంబాళాల్లా నవజీవం తెచ్చే పథకానికి కాకతీయుల స్మరణలో మిషన్ కాకతీయగా ప్రభుత్వం నామకరణం చేసింది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 47 వేలకు పైగా చెరువులను పునరుద్ధరించి, చెరువు కట్టలను పటిష్టపరిచి, కాలువలకు, తూములకు మరమ్మతులు చేసి, పూడిక తొలగించిన ఫలితంగా నేడు రాష్ట్రంలోని చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరిగిపోయింది. 5,350 కోట్ల రూపాయలు వెచ్చించి చెరువులను పునరుద్ధరించడంతోపాటు, విరివిగా చెక్ డ్యాముల నిర్మాణం చేపట్టి వాగులను పునరుజ్జీవింప చేయటంతో లక్షలాది ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడింది. దాదాపు 15 లక్షల ఆయకట్టు స్థిరీకరణ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం 3,825 కోట్లతో 1200 చెక్ డ్యామ్‌ల నిర్మాణం చేపట్టింది. వీటిలో మొదటి దశ 650 చెక్ డ్యామ్‌ల నిర్మాణం పూర్తయింది. మిగతా చెక్‌డ్యామ్‌ల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరించబడిన చెరువులకు భారీ, మధ్య తరహా ప్రాజెక్టుల నుండి కాలువల ద్వారా నీటిని తరలించి ఎండాకాలంలో సైతం పూర్తి స్థాయి నీటి నిల్వతో చెరువులు నిండుగోలాలుగా తయారయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

నేడు దేశంలో చాలాచోట్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. కానీ, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఉబికిఉబికిపైకి వస్తున్నాయి. చెరువుల కింద ఆయకట్టుకు సాగునీరు సమృద్ధిగా లభిస్తుండటంతో ఆకుపచ్చ తివాచీ పరిచినట్టు కనిపిస్తూ పంట పొలాలు కనువిందు చేస్తున్నాయి.ఈ మేరకు రాష్ట్ర పౌరసంబంధాల స్పెషల్ కమిషనర్ ఒక ప్రకటన విడుదల చేశారు.

కరీంనగర్ మెడికల్ కాలేజీకి అనుమతి

- ఇదే సీఎం కేసీఆర్ సంకల్పానికి నిదర్శనం :మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వంద ఎంబీబీఎస్ సీట్లతో కరీంనగర్ ప్రభుత్వం మెడికల్ కాలేజీకి అనుమతి లభించినట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి టి.హరీశ్ రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ట్వీట్ చేశారు. జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న సీఎం కేసీఆర్ సంకల్పానికి ఇదే నిదర్శనమని తెలిపారు. ఈ ఏడాదిలో అనుమతి పొందిన తొమ్మిది మెడికల్ కాలేజీలకు అభినందనలు తెలిపారు. వీటితో అదనంగా 900 ఎంబీబీఎస్ సీట్లు వచ్చాయని పేర్కొన్నారు. వైద్యవిద్యలో మరో మైలురాయికి చేరుకున్నామని హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్లలో తెలంగాణలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య ఐదు నుంచి 26కు చేరుకున్నాయని తెలిపారు. వైద్యవిద్యతో పాటు ఆరోగ్యసంరక్షణ సేవలకు ఇవి ఊతమిచ్చాయని మంత్రి తెలిపారు. కొత్తగా కరీంనగర్‌కు ప్రభుత్వ మెడికల్ కాలేజీ రావడం ప్రత్యేక వైద్యసేవలను ప్రజలకు చేరువ చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పురోగతిలో ఉన్న పనులను వేగంగా పూర్తి చేయాలి

తెలంగాణ రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్‌ఎంఐడీసీ) పరిధిలో పురోగతిలో ఉన్న పనులను వేగంగా పూర్తి చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. బుధవారం టీఎస్‌ఎంఐడీసీ, ఎన్ హెచ్‌ఎం కార్యక్రమాలపై మంత్రి నెలవారీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్ సెంటర్‌తో పాటు గాంధీ, ఎంజీఎం, పేట్లబుర్జు ఆస్పత్రుల్లో ఏర్పాటు చేస్తున్న సంతాన సాఫల్య కేంద్రాలను త్వరగా పూర్తి చేయాలని కోరారు. సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్, నర్సింగ్ కాలేజీలు నిర్మాణాలను లక్ష్యంలోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న బస్తీ దవాఖానలు, తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్స్ ప్రారంభించాలని ఆదేశించారు.ఈ సంవత్సరం ప్రారంభం కానున్న మెడికల్ కాలేజీల పనులు సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 14న ప్రారంభించనున్న కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి చెప్పారు. ఈ సమావేశంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, టీఎస్‌ఎంఐడీసీ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఆయా ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె. వెంకటేష్, ప్రధాన కార్యదర్శి జె.కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు జె. కుమారస్వామి తదితరులు కలిసి మెమోరాండం అందజేశారు. రాష్ట్రంలో 40 శాఖల్లో 1,40,000 వేల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారనీ, వారికి ఎక్కడా కనీస వేతనం దక్కకపోగా ఐదారు నెలలకోసారి వేతనాలు ఇస్తున్నారని సీఎస్ దృష్టికి వారు తీసుకెళ్లారు. అతి తక్కువ వేతనాలతో పని చేస్తుండటంతో వారి కుటుంబాలు కూడా గడవటం కష్టమవుతున్న తీరును వివరించారు. జూలై నుంచి ప్రభుత్వోద్యోగులతో పాటు వారికి కొత్త వేతనాలు అమలు చేయాలని కోరారు. యూనివర్సిటీలు, వైద్య ఆరోగ్య, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయితీ కేంద్ర - రాష్ట్ర పథకాల్లోని సిబ్బందితో సహా వివిధ డిపార్ట్‌మెంట్లలో ఏజెన్సీలు రిక్రూట్ చేసిన ఉద్యోగులతో సహా అందర్నీ పీఆర్సీ జీవో పరిధిలోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. పాలిటెక్నిక్ విభాగంలో సుమారు 200 మందిని రెన్యూవల్ చేయలేదనీ, వారి సమస్యను పరిష్కరించాలని కోరారు. టెర్మినేట్ చేసిన 23 మందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వారికి డీఏ, హెచ్‌ఆర్‌ఏ ఇవ్వడంతో పాటు ప్రతి నెలా మొదటి వారంలోనే వేతనాలు ఇవ్వాలని కోరారు. పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సామాజికి మార్పు, సానుకూల దృక్పథం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సామాజిక మార్పు, సమాజంపై సానుకూల ప్రభావాన్ని సృష్టించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) కీలకపాత్ర పోషిస్తున్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్ అన్నారు. తెలంగాణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్(ఏఐ) మిషన్ ఆధ్వర్యంలో 'ఏఐ ఫర్ సోషల్ గుడ్' అవార్డుల విజేతలను ప్రకటించింది. ఆ అవార్డుల కార్యక్రమం ప్రభుత్వ ప్రత్యేక సలహాదారులు సోమేష్ కుమార్ అధ్యక్షతన బుధవారం హైదరాబాద్‌లోని టీ-హబ్‌లో నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని ఉపయోగించి 15 విజయవంతమైన ఆవిష్కరణల సంకలనమైన 'ఫ్రం కోడ్ టు కంపాషన్'ను ఈ సందర్భంగా ప్రారంభించారు. అనంతరం జయేష్‌రంజన్ మాట్లాడుతూ ఈ పోటీల్లో వినూత్న పరిష్కారాలు, విధానాలు, ఈ క్లిష్టమైన ప్రాంతాలను విప్లవాత్మకంగా మార్చగల శక్తిని కలిగిన స్టార్టప్‌లు ఉన్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజల జీవితాలను అవి మెరుగుపరుస్తాయని అన్నారు. సమాజాభివృద్ధి కోసం నిబద్ధతతో స్టార్టప్‌లను తయారుచేసిన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. తెలంగాణ ఏఐ మిషన్ అనేది తెలంగాణ ప్రభుత్వ ఐటీ విభాగానికి చెందిన ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమంగా రూపొందించినట్టు చెప్పారు. రాబోయే రోజుల్లో తెలంగాణ, హైదరాబాద్‌లను గ్లోబల్ ఏఐ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్ డైరెక్టర్ రమాదేవిలంక, కాప్‌జెమినీ వైస్‌ప్రెసిడెంట్ అనురాగ్‌ప్రతాప్, నాస్కామ్ ఫౌండేషన్ సీఈఓ నిధి బాసిన్, లీడ్-తెలంగాణ ఏఐ మిషన్ ప్రతినిధి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

స్టార్టప్‌లు ఇలా...

ఆరోగ్యం, పారిశుద్ధ్యం, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి, స్థిరమైన వాతావరణంలో పనిచేస్తున్న ఏఐ స్టార్టప్‌ల నుంచి 128 నామినేషన్లను స్వీకరించారు. గెలుపొందిన మూడు స్టార్టప్‌లలో ప్రతి ఒక్కటి సామాజిక రంగం కోసం ఆవిష్కరించబడిందని నిర్వాహకులు తెలిపారు. ఒక్కోదానికి రూ.7లక్షల సీడ్ ఫండింగ్‌తో అవార్డు అందజేశారు. హెల్త్ అండ్ శానిటేషన్ విభాగంలో స్పార్కోలైఫ్ డిజిటల్ హెల్త్ టెక్నాలజీస్ విజేతగా నిలిచింది. ఇప్పటి వరకు ఈ స్టార్టప్ మహిళల శ్రేయస్సు, పునరుత్పత్తి ఆరోగ్యం, సంతానోత్పత్తి సంరక్షణ కోసం పనిచేసిందని నిర్వాహకులు తెలిపారు.

భద్రతకు ప్రాధాన్యత ఇవ్వండి

- ద.మ.రైల్వే జీఎమ్ అరుణ్‌కుమార్ జైన్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో సిగ్నలింగ్, ట్రాక్‌ల భద్రతకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఆ సంస్థ జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. బుధవారంనాడాయన సికింద్రాబాద్ - వికారాబాద్ సెక్షన్ మధ్య తనిఖీలు నిర్వహించారు. సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఏకే గుప్తా ఇతర అధికారులు కూడా ఆయనతో ఉన్నారు. సికింద్రాబాద్ నుండి వికారాబాద్ వరకు లోకోమోటివ్ ద్వారా సమగ్ర తనిఖీ నిర్వహించారు. ట్రాక్స్, సిగ్నలింగ్ వ్యవస్థ, భద్రతా అంశాలను పరిశీలించారు. లోకో పైలట్లు అనుసరిస్తున్న భద్రతా విధానాలు, స్పీడోమీటర్, స్పీడోగ్రాఫ్, బ్రేకులు వాటి పనితీరును చూశారు. వికారాబాద్ రైల్వేస్టేషన్‌లో బుకింగ్ కార్యాలయం, ప్యాసింజర్ రిజర్వేషన్ విధానం, వెయిటింగ్ హాల్, టాయిలెట్స్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి తదితర సౌకర్యాలను సమీక్షించారు. అక్కడి రిలే గది, 'ఏ క్యాబిన్'ని కూడా పరిశీలించి, దానిలోని ఎంట్రీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడారు. అభివృద్ధి ప్రణాళికలపై అధికారులతో చర్చించారు.

భూ పోరాటాలను ఉధృతం చేయండి : జి.నాగయ్య



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం, సాగుభూమి, పోడు భూముల హక్కు పట్టాల కోసం భూ పోరాటాలను ఉధృతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో వ్యకాస రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ..గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇంటి జాగా పట్టా ఇచ్చి ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదున్నర లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోడు సాగుదారులందరికీ హక్కు పట్టాలివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వాలు అనేక మందికి ఇండ్ల పట్టాలిచ్చారనీ, వారికి భూమిని చూపించకపోవడం వల్ల పట్టాలు పేదవాళ్ల చేతుల్లో ఉన్నాయనీ, నివాస భూమి లేక కిరాయి ఇండ్లలో బతకలేక అల్లాడుతున్నారని చెప్పారు. పాత ఇంటి జాగా పట్టా ఉన్న వాళ్లకు ప్రభుత్వమే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నారిఐలయ్య, బి.ప్రసాద్, మచ్చ వెంకటేశ్వర్లు, పొన్నం వెంకటేశ్వర్లు, రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.పద్మ, కె.జగన్, ఆర్.శశిధర్, నరసింహులు, వెంకటయ్య, గోపాల్, ఎం.ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

దాదూస్ స్వీట్స్ ఎదుట పర్యావరణ కియోస్క్‌లు

- అది మా సామాజిక బాధ్యత-ఎమ్‌డీ రాజేష్‌దాదు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పర్యావరణ పరిరక్షణలో తమవంతు పాత్రను పోషించేందుకు దాదూస్ స్వీట్స్ సంస్థ ముందుకు వచ్చింది. హైదరాబాద్, పూనాల్లోని తమ స్టాల్స్ ఎదుట ఖాళీ స్వీట్ బాక్సుల్ని కియోస్క్‌ల్లో డిపాజిట్ చేస్తే పదిశాతం డిస్కౌంట్ ఇస్తామని ప్రకటించింది. దీన్ని తమ సంస్థ సామాజిక బాధ్యతగా భావిస్తుందని దాదూస్ స్వీట్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ దాదూ తెలిపారు. ఒక్క టన్ను స్వీట్‌బాక్సుల తయారీలో 17 చెట్లను కొట్టాల్సి వస్తుందనీ, 1,450 లీటర్ల ఆయిల్, 26,500 లీటర్ల నీరు, 4వేల యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతుందని ఆయన చెప్పారు. కియోస్కుల ద్వారా ఖాళీ స్వీట్‌బాక్సుల్ని సేకరించి, వాటిని రీసైకిల్ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు, ఖర్చునూ నివారించవచ్చని వివరించారు. పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా తాము ఈ కియోస్కుల్ని ఏర్పాటు చేశామనీ, వాటిని రీసైకిల్ చేస్తామని రీసస్టైనబిలిటీ సంస్థ సీఈఓ మసూద్ మల్లిక్ తెలిపారు. భారతదేశంలో 48 శాతం మందికి మాత్రమే పర్యావరణంపై అవగాహన ఉన్నదని ఓ సర్వేలో తేలిందనీ, మిగిలిన వారికీ దీనిపై బాధ్యతను పెంచాల్సిన అవసరం ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు.

నిమ్స్ డైరెక్టర్‌గా బీరప్ప

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిమ్స్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్, డాక్టర్ బీరప్ప నగరి నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం.రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగం అధిపతిగా కొనసాగుతున్నారు.

సాయికుమార్ అరెస్టుకు పీడీఎస్‌యూ ఖండన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యార్థి నాయకుడు పోకల సాయికుమార్ అక్రమ అరెస్టును పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థుల రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఆయన్ను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఆర్ గురువారెడ్డి, కోకన్వీనర్లు కొండా నాగేశ్వర్, ఎ వినయ్‌బాబు, ఈ రఘునందన్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సాయికుమార్ మీద బైండోవర్ చేసి పోలీసులు ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు. రాజ్యాంగ బద్ధంగా సాయికుమార్ విద్యార్థుల పక్షం ఉంటే తప్పుడు ఆరోపణలతో కుట్ర కేసుకు పోలీసులు తెరదించుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో హోంమంత్రి, డీజీపీ జోక్యం చేసుకుని సాయికుమార్‌ను విడుదల చేయాలని కోరారు.

ప్రజాసంఘాల ఉమ్మడి వేదిక ఖండన

సాయికుమార్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక ప్రతినిధులు విమలక్క, మోహన్ బైరాగీ, మల్సూర, మల్లేశం, బాపురావ్, విజయ్, నాగిరెడ్డి, అనసూయ, సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థిగా పాల్గొన్నారని, ప్రగతిశీల ఉద్యమంలో కొనసాగాడని తెలిపారు. ఆయన్ను పోలీసులు అరెస్టు చేయడాన్ని ప్రజాస్వామికవాదులు, మేధావులందరూ ఖండించాలని కోరారు.

హైకోర్టును ఆశ్రయించిన నటి డింపుల్ హయాతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని కోరుతూ నటి డింపుల్ హయాతి హైకోర్టును ఆశ్రయించారు. ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే ఒత్తిడి కారణంగానే తనపై కేసు నమోదు చేశారనీ, ఆయన కారు డ్రైవర్ చేతన్ కమార్ ఇచ్చిన ఫిర్యాదును నమోదు చేశారని తెలిపారు. కారుపై దాడి చేశారనే ఆరోపణలకు ఆధారాలు చూపలేదన్నారు. ఈ పిటిషన్ జస్టిస్ అనుపమ చక్రవర్తి బుధవారం విచారించారు. ఆమెతోపాటు న్యాయవాది విక్టర్‌కు 41ఎ నోటీసులు ఇచ్చాకే విచారణ చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. 41 ఎ నోటీసు అందుకున్న తర్వాత వాళ్లిద్దరూ పోలీసుల విచారణకు హాజరుకావాలని ఆదేశించారు.

20న కోర్టుకు హాజరుకండి

- రంగారెడ్డి జిల్లా అధికారులకు హైకోర్టు ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం ఖానాపూర్‌లో 20 ఎకరాలకు పట్టాదార్ పాస్ బుక్స్ ఇవ్వాలంటూ హైకోర్టు, ఆపై సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసినా ఎందుకు అమలు చేయలేదని రంగారెడ్డి జిల్లా అధికారులను హైకోర్టు ప్రశ్నించింది. 2019లో హైకోర్టు, 2021లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయలేదంటూ ప్రతాప్ ఎంటర్‌ప్రైజెస్ గ్రూప్ ప్రయివేట్ లిమిటెడ్, ఇతరులు దాఖలు చేసిన కోర్టు ధిక్కార పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ బుధవారం విచారించింది. కోర్టు ఆదేశాల్ని ఎందుకు అమలు చేయలేదో ఈ నెల 20న జరిగే విచారణ సమయంలో స్వయంగా చెప్పాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్.హరీష్, రాజేంద్రనగర్ ఆర్డీవో కె.చంద్రకళ, గండిపేట తహసీల్దార్ ఎ రాజశేఖర్‌లను ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు రెడీ చేసినట్టు చెబుతున్న పట్టాదార్ పాస్‌బుక్స్ తీసుకుని విచారణకు రావాలని షరతు విధించింది. ఈ ఉత్తర్వులు అమలు చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తేల్చి చెప్పింది.

సోషల్ మానియా...

పార్టీలన్నింటికీ ఇప్పుడు సామాజిక మాధ్యమాలే వేదిక...

- వాటిని విస్తృతంగా వాడుకుంటున్న వైనం
- ప్రతీ సందర్భం సద్వినియోగం
- స్వపక్షంపై పొగడ్తలు.. విపక్షంపై విమర్శనాస్త్రాలు
- ప్రకటనల స్థానంలో ట్వీట్లు- రీట్వీట్లు
- నేతల స్పందనలకు వాట్సాప్, ఫేస్‌బుక్‌లే వేదికలు
- ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ పెరుగుతున్న ప్రాధాన్యత

ఓ ఇరవై ఏండ్ల క్రితం వరకూ రాజకీయ పార్టీల ప్రచారానికి గోడల మీదల రాతలు (వాల్ రైటింగులు), వాల్ పోస్టర్లు, మైకులు వేదికలుగా ఉండేవి. ఆ తర్వాత బ్యానర్లు, ఫ్లెక్సీలు, కటౌట్లు దర్శనమిచ్చాయి. తదనంతర కాలంలో రేడియోలు, టీవీలు, ఎఫ్ఎమ్ రేడియోలు కూడా ప్రచార సాధనాలుగా మారాయి. కానీ ఇప్పుడు కాలం మారింది. సాంకేతికత నిమిష నిమిషానికి కొత్త పుంతలు తొక్కుతూ శరవేగంగా పరుగులు పెడుతున్నది. జెట్ స్పీడుతో దూసుకుపోతున్న ఈ టెక్నాలజీని అందిపుచ్చుకుంటేనే మనుగడ సాధ్యమని అందరూ గ్రహించారు. దీనికి రాజకీయ పార్టీలు, నేతలు మినహాయింపేమీ కాదు. ఈ క్రమంలో పొలిటికల్ పబ్లిసిటీకి ఇప్పుడు సామాజిక మాధ్యమాలే అసలు సిసలు వేదికలవుతున్నాయి. వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్ అనేవి నేతలకు ఇప్పుడు అత్యంత క్రియాశీలకంగా మారాయి.

బి.వి.యన్.పద్మరాజు

పార్టీకి, ప్రభుత్వానికి సంబంధించిన కార్యక్రమాలను ఏకరువు పెట్టాలన్నా.. అధినేతలను ప్రసన్నం చేసుకోవాలన్నా వారికి ఇవే అత్యుత్తమ మార్గాలుగా మారాయి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై తాజా సమాచారాన్ని క్రోడీకరించి, తమ గొప్పతనాన్ని చాటుకునేందుకు రాష్ట్ర స్థాయి నుంచి కింది స్థాయి వరకూ నాయకులందరూ వాట్సాప్, ఫేస్‌బుక్కునే వేదికగా ఎంచుకోవటం పరిపాటిగా మారింది. మరోవైపు ప్రతిపక్ష పార్టీలపై విమర్శనాస్త్రాలు సంధించాలి.. ఎదురు దాడి చేయాలని అనుకున్నప్పుడు సదరు నేతలు ఒక ఆడియోనో లేక వీడియోనో రూపొందించి, సామజిక మాధ్యమాల్లో వేస్తున్నారు. వాటి ఆధారం గానే పత్రికలు, ఛానళ్లు తిరిగి వార్తలను ప్రసారం చేయటమనే ఒక కొంగొత్త పరిస్థితి ఇప్పుడు తలెత్తటం గమనార్హం. ఈ క్రమంలో పత్రికా ప్రకటనలు, వాటిని మొన్నటిదాకా మోసుకొచ్చిన ఫ్యాక్సులు, ఈ మెయిళ్ల వాడకం దాదాపు కనుమరుగైందనే చెప్పాలి. వాటి స్థానంలో ట్వీట్లు (ట్విటర్), రీ ట్వీట్లు ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలో రాజకీయ నేత లు ఇలా ఒక కార్యక్రమాన్ని నిర్వహించారో లేదో.. అలా ఫొటోలు, సంబం ధిత సమాచారం సోషల్ మీడియాలో వచ్చిపడుతు న్నాయి. దాన్ని వైరల్ చేయటం కార్యకర్తల పనిగా మారింది. శాసనసభకు ఎన్నికలు దగ్గరకొస్తున్న కొద్దీ ఈ ట్రెండ్ మరింత జోరందుకోనుంది.



ప్రజలే అసలు సిసలు మీడియాగా లెఫ్ట్...

అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలన్నీ ఈ రకంగా సోషల్ మీడియాలో హంగూ, ఆర్భాటాలతో హల్‌చల్ చేస్తుండగా... వామపక్షాలు మాత్రం నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలకే సామాజిక మాధ్యమాల్లో ప్రాధాన్యతనిస్తున్నాయి. గుడిసెల పోరాటం, ఐకేపీ వీవోఏలు, జేపీఎస్‌లు, విద్యుత్ ఆర్టిజన్లు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై కొనసాగుతున్న పోరాటాలకు 'లెఫ్ట్ సోషల్ మీడియా' అత్యంత ప్రాధాన్యనిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ అభ్యుదయ, ప్రగతిశీల భావాల వ్యాప్తికి సామాజిక మాధ్యమాలను వాడుకుంటూ వామపక్షాలు ముందుకెళుతున్నాయి.

రాష్ట్రంలోనూ జోరు...

రాష్ట్రంలోనూ ఈ సోషల్ మీడియా 'మానియా...' రోజు రోజుకూ పెరిగిపోతోంది. దాన్ని నిర్వహించేందుకు దాదాపు అన్ని పార్టీలూ వేతనాలిచ్చి మరీ సిబ్బందిని నియమించుకుంటున్న పరిస్థితి. మరోవైపు అధికారం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అన్ని పార్టీలూ సామాజిక మాధ్యమాల్లో ముందుండేందుకు తహతహలాడుతున్నాయి. తమ తమ స్థాయిలో సామాజిక మాధ్యమాలను వినియోగిం చుకుంటూ పార్టీ కార్యక్రమాలను ప్రచారం చేసుకుం టున్నాయి. ఇలా ప్రచారం చేసుకోవటంలో బీఆర్ఎస్ చాలా ముందుంది. ముఖ్యమంత్రి స్థాయిలో కేసీఆర్‌కు సంబంధిం చిన ప్రతీ అధికారిక సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో సంబంధిత బాధ్యులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతున్నారు. దానికి ఫొటోలు, వీడియో లను జత చేసి వదులుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడి స్థాయిలో ఆయన నిర్వహించే పర్యటనలు, సభలు, సమా వేశాలు, చేరికలు.. ఇలా ప్రతీ దాన్ని క్షణాల్లో సోషల్ మీడియాలో ఉంచుతున్నారు. సీఎంతోపాటు మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, కవిత పాల్గొనే కార్యక్రమాలన్నింటినీ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో వదులుతుంటారు. ఆ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కూడా ఇదే ఒరవడిని కొనసాగిస్తున్నారు. అది పుట్టిన రోజైనా, పెండ్లి రోజైనా, ఆఖరికి ఒక మొక్క నాటినా వదల కుండా అదే పనిగా పోస్టులు పెడుతూ ప్రచార మోత మోగిస్తున్నారు.

జోరు పెంచిన హస్తం...

మొన్నటి వరకూ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవటంలో కొంత వెనుకబడిన కాంగ్రెస్...కర్నాటక ఫలితాల తర్వాత కాస్త స్పీడ్ పెంచింది. పీసీసీ చీఫ్ రేవంత్, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్ తదితరుల అనుచరులు సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా రాజకీయాల నుంచి వైదొలగటం గురించి ఉత్తమ్ చేసిన వ్యాఖ్యలు వైరలయ్యాయి. ఇక బీజేపీ విషయానికొస్తే... ఆ పార్టీ 2014, 2019లో కేంద్రంలో అధికారంలోకి రావటానికి సోషల్ మీడియానే కారణం. ఆ పార్టీ సామాజిక మాధ్యమాలను వాడుకునే తీరే వేరు. అసత్యాలు, అర్ధ సత్యాలను జనం మీదికి వదలటంలో ఆ పార్టీ నేతలది అందెవేసిన చెయ్యి. దానికి వారు ఏర్పాటు చేసుకున్న వ్యవస్థ చాలా పెద్దది. తమ మతతత్వ విధానాలు, ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణను సమర్థించుకుంటూ ఆ పార్టీ నేతలు చేసే వాదనలు, వాగ్వాదాలు సామాజిక మాధ్యమాల్లో రచ్చకు దారితీస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఆ పార్టీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యేలు ఈటల, రఘునందర్‌రావు తదితరులు ఎప్పుడూ వాట్సాప్, ఫేసుబుక్కుల్లో నానుతూనే ఉంటారు. బీజేపీ నుంచి సస్పెండైన ఎమ్మెల్యే రాజాసింగ్ మాత్రం ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కువగా కనబడటం లేదు.

'సంగమేశ్వర' పూర్తయితే బీడు భూములుండవ్..

వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

- ఎత్తిపోతల నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-మునిపల్లి

సంగమేశ్వర్ ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తయితే సంగారెడ్డి, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ ప్రాంతాల్లో బీడు భూములుండవని.. అంతా సాగులోకి వస్తుందని వైద్యారోగ్య ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సాగునీటి దినోత్సవం సందర్భంగా బుధవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం చిన్నచెల్మడ గ్రామంలో సంగమేశ్వర ఎత్తిపోతల పథకం నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాడు ఈ ప్రాంతంలో కనీసం తాగునీరు లేని దుస్థితి ఉండేదని, నేడు ఇదే ప్రాంతంలో సాగునీటికి ప్రాజెక్ట్‌లు కడుతున్నామని చెప్పారు. సంగమేశ్వర పథకం ఏడాదిలో నిర్మాణం పూర్తి అవుతుందని, దాంతో అంతా సస్యశ్యామలంగా మారుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో సింగూరు, గోదావరి నీళ్లను తీసుకొచ్చారన్నారు. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి రూ.2653 కోట్లతో సంగమేశ్వర ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. ఇది పూర్తయితే రెండు లక్షల 19 వేల ఎకరాల సాగు జరుగుతుందన్నారు. ఇంతకాలం ఇక్కడ వర్షాధారంపైన ఆధారపడి పత్తి, మక్కజొన్న పంటలు వేసేవారని.. వర్షం సరిగా లేకుంటే అవి కూడా ఎండిపోయేవన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయితే ఏడాదికి రెండు పంటలు పండుతాయని చెప్పారు. సింగూర్ నీళు మెదక్, నిజామాబాద్ జిల్లాల బిడ్డలకు దక్కాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టారని తెలిపారు. ఈ ప్రాజెక్టు ఏడాదిలో పూర్తి అవుతుందని.. బీడు భూములు ఉండవని చెప్పారు. సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు సాగు నీరందించి.. కరువు ప్రాంతాన్ని మెతుకు ప్రాంతంగా మారుస్తామన్నారు. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ స్థానికుడని, చురుకుగా పని చేసే వ్యక్తి అని అన్నారు. ఇక్కడే ఉంటూ ప్రజల మధ్యలో ఉండి సాధారణ జీవితాన్ని గడుపుతున్న క్రాంతిని మరోమారు గెలిపించాలని ప్రజలను కోరారు.

బీసీ కులవృత్తుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- 9న సీఎం చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కుల పంపిణీ : మంత్రులు గంగుల, హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ కుల వృత్తుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్నదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం మంత్రి హరీశ్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర దశాబ్ది అవతరణ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 9న నిర్వహించనున్న సంక్షేమ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కులవృత్తులలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందించి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం బ్యాంకు లింకేజీ లేకుండా లక్ష రూపాయల గ్రాంటును అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ నెల 9న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా మంచిర్యాలలో లబ్దిదారులకు చెక్కులను అందిస్తారని తెలిపారు. మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ నిరుపేద చేతివృత్తిదారులను గుర్తించి వారికి ఆర్థిక చేయూతనిచ్చేలా కలెక్టర్లు అత్యంత శ్రద్ధ వహించాలని కోరారు. జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో లబ్దిదారులను గుర్తించాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో స్థానిక ప్రజాప్రతినిధులు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కాన్ఫరెన్స్‌లో పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్ సిన్హా, బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బి వెంకటేశం, ఎస్సీ డెవలప్‌మెంట్ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఆర్థికశాఖ కార్యదర్శి టీకే శ్రీదేవి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్‌చొంగ్తు, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, అన్ని జిల్లాల కలెక్టర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కాళేశ్వరం జలానికి-లక్ష జనహారతి రికార్డ్

- వండర్ వరల్డ్ ఆఫ్ బుక్ రికార్డ్‌లో చోటు
- మంత్రి జగదీశ్‌రెడ్డికి మెడల్, ప్రశంశాపత్రం అందజేత



నవతెలంగాణ - చివ్వేంల

సూర్యాపేట జిల్లాలో బుధవారం కాళేశ్వరం జలానికి-లక్ష జనహారతి ప్రోగ్రాంకు వండర్ వరల్డ్ ఆఫ్ బుక్ రికార్డ్‌లో చోటు దక్కింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కాళేశ్వరం జలానికి లక్ష జన హారతి కార్యక్రమం ప్రకటించగానే వండర్ వరల్డ్ ఆఫ్ బుక్ సంస్థ ప్రతినిధులు అధ్యయనం నిర్వాహకులు ఐడబ్ల్యూ ఎస్ఆర్ ఇండియా చీఫ్ డాక్టర్ బి.నరేందర్‌గౌడ్, తెలంగాణ కో-ఆర్డినేటర్ ఏ.గంగాధర్ మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం మధ్యాహ్నం 12 గంటల వరకు 7 మండలాల్లో పర్యటించారు. కార్యక్రమంలో లక్షా 16 వేల 142 మంది పాల్గొన్నట్టు బృందం నిర్ధారించింది. అందులో 65 వేల 42 మంది మహిళలు ఉండగా, 51,100 మంది పురుషులు పాల్గొన్నట్టు వెల్లడించారు. చివ్వేంల మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కాళేశ్వరం జలానికి- లక్ష జన హారతి కార్యక్రమం పూర్తయ్యాక నిర్వాహకులు నరేందర్ గౌడ్, గంగాధర్ వేదిక మీద మంత్రి జగదీశ్ రెడ్డికి ఘనంగా పురస్కారం మెడల్‌తో పాటూ మెమెంటో ప్రశంసాపత్రం అందజేశారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌తో పాటు కార్యక్రమాన్ని ఆసాంతం పర్యవేక్షించిన కలెక్టర్ వెంకట్రావు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు.

ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

- అతని పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలి : సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ డిమాండ్
- మహిళా రెజ్లర్లకు మద్దతుగా నిరసన కార్యక్రమాలు





నవతెలంగాణ- విలేకరులు

మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. అతని పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయాలని కోరారు. మహిళా రెజ్లర్లకు మద్దతుగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. దిష్టిబొమ్మలు దహనం చేశారు.

సిద్దిపేట జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. తమను లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని మహిళా రెజ్లర్లు ఢిల్లీ నడిబొడ్డులో పోరాటం చేస్తున్నా కేంద్ర ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా స్పందించకపోవడం దారుణమన్నారు. భరతమాత ముద్దు బిడ్డలమని, మహిళలకు అత్యంత గౌరవాన్ని ఇస్తున్నామని చెప్పుకునే బీజేపీ ప్రభుత్వానికి ఢిల్లీలో కొంతకాలంగా రెజ్లర్లు చేస్తున్న న్యాయమైన పోరాటం కనబడటం లేదా అని ప్రశ్నించారు. మహిళా రెజ్లర్లు ప్రపంచ వ్యాప్తంగా, దేశం గర్వపడే విధంగా ఎన్నో పతకాలు సాధిస్తే.. వారిని ఈ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్రం ప్రభుత్వం స్పందించి బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని శాంతి థియేటర్ ఎదురుగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు, ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించి, అరెస్టు చేయాలని కోరారు. రెజ్లర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీజేపీ నిర్లక్ష్య వైఖరి నశించాలన్నారు.

మహిళా రెజ్లర్లకు సంపూర్ణ మద్దతుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం ఎదుట తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అలాగే, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.

హనుమకొండ కాజీపేట చౌరస్తాలో కండ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్‌లో దిష్టిబొమ్మ దహనం చేసి, రాస్తారోకో నిర్వహించారు. నక్కలగుట్ట కాలోజి సెంటర్‌లో, వరంగల్ జిల్లా నాయుడు పంపు జంక్షన్ వద్ద నిరసన తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలోని అంబేద్కర్ సెంటర్‌లో పీఓడబ్ల్యూ, పీవైఎల్, ఐఎఫ్‌టీయూ, పీడీఎస్‌యూ, ఐకెఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. బొమ్మలరామారం మండలంలో రాస్తారోకో చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ సమీపంలో రాస్తారోకో నిర్వహించారు.

గిరిజన యువకులకు ఉపాధి కల్పించాలి : ఎం ధర్మానాయక్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన యువకుల ఉపాధి కోసం ప్రత్యేక పథకం రూపొందించాలని తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మానాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ట్రైకార్ జీఎం శంకర్రావుకు వినతి పత్రాన్ని అందించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి అనేక గిరిజన ప్రాంతాల నుంచి నగరానికి ఎక్కువ సంఖ్యలో వలస వస్తున్నారని తెలిపారు. కారు, ఆటో, అడ్డమీది కూలీలుగా పనిచేసుకుంటూ పొట్ట పోసుకుంటున్నారని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదివినా.. ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి ఆయా సంస్థలలో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలనీ, ఉపాధి పొందే విధంగా రుణాలు ఇవ్వాలని కోరారు. వారికోసం ప్రత్యేక పథకం ఏర్పాటుచేసి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శంకర్రావు స్పందిస్తూ యువకులను కచ్చితంగా సహకరించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎ కృష్ణ, ఎస్. కిషన్, భరత్ పాల్గొన్నారు.

వర్సిటీల్లోని నాన్‌టీచింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి

- మంత్రి సబితా ఇంద్రారెడ్డికి సీఐటీయూ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యూనివర్సిటీల్లోని టైమ్ స్కేల్, డైలీవేజ్, ఎన్ఎంఆర్, కంటింజెంట్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ తదితర నాన్ టీచింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలని తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డికి ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు జె.వెంకటేశ్, సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెట్టు రవి, వి.నారాయణ, ఉపాధ్యక్షులు మహేందర్, తదితరులు కలిసి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రంలోని 18 వర్సిటీల్లో సుమారు 10 వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. విశ్వవిద్యాలయాల కార్యకలాపాల్లో నాన్‌టీచింగ్ సిబ్బంది పాత్ర చాలా కీలకమని రాష్ట్ర ప్రభుత్వమే పలుమార్లు చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. వారికి ఇచ్చే వేతనాల్లో చాలా వ్యత్యాసాలున్నాయనీ, మూడేండ్లుగా ఏజెన్సీల ద్వారానే నియామకాలు జరుగుతున్నాయని చెప్పారు. యూనివర్సిటీలు నిర్ణయించిన కనీస వేతనాలే అతి తక్కువనీ, అందులోనూ ప్రభుత్వమిచ్చే దాంట్లో ఏజెన్సీలు పర్సెంటేజీలు తీసుకుంటుండటంతో చాలా తక్కువ అందుతుందని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీలో టైం స్కేల్ గ్రూప్-డి ఉద్యోగికి రూ.31వేలు, శాతవాహనలో రూ.26వేలు ఇస్తున్నారని తెలిపారు. డైలీవేజ్‌లో అటెండర్, స్వీపర్ కేటగిరీలో ఉన్నవారికి, గ్రూపు వర్కర్లకు రూ.16 వేలు, గార్డెనింగ్ వర్కర్‌కు రూ.13 వేలు, హాస్టల్స్‌లో కుక్‌కు రూ.10వేలు, హెల్పర్‌కు రూ.8వేలు చెల్లిస్తున్నారని వివరించారు. వేతనాల్లో ఈ వ్యత్యాసాలుండటం సరిగాదన్నారు. నాన్‌టీచింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరారు.

లారీలు లభించక.. బస్తాలు తరలించక..

నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల్లోనే వడ్ల బస్తాలు

- అధికారుల వైఖరితో కర్షకులకు తప్పని అవస్థలు
- తూకం వేసినా మిల్లులకు తరలించడంలో తీవ్రజాప్యం
- పెద్ద రైతులకు ఓ న్యాయం.. సన్నకారుకు మరో తీరు
- నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో దుస్థితి

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన రైతు నిమ్మల శ్రీనివాస్.. 240వడ్ల బస్తాలను పండించారు. వీటిని తూకం వేసేందుకు నెల రోజుల క్రితం కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చారు. తూకం పూర్తయినా లారీలు లభించకపోవడంతో బస్తాలను అక్కడే ఉంచి కంటికి రెప్పలా కాపాడుతున్నారు. నెల రోజుల నుంచి కేవలం ఒకే లారీ ఈ కేంద్రానికి వచ్చిందని చెబుతున్నారు. లారీలను మాట్లాడితే ఒక్కో బస్తాకు రూ.20అదనంగా అందజేయాలని కోరుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తూకం జరిగి లారీల కోసం ఎదురుచూస్తున్న అనేక మంది రైతులదీ ఇదే పరిస్థితి.

ఆరుగాలం అష్టకష్టాలు పడి పండించిన పంటను అమ్ముకునేందుకు కర్షకులు పడరాని పాట్లు పడుతున్నారు. పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించడంలో చోటుచేసుకుంటున్న జాప్యం అన్నదాతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో తీవ్ర ఆలస్యం జరుగుతున్నట్టు నవతెలంగాణ పరిశీలనలో తేలింది. దిలావర్‌పూర్ ప్రాంతాన్ని నవతెలంగాణ ప్రతినిధులు సందర్శించగా కొంతమంది రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. పెద్ద రైతుల ధాన్యం తూకం వేసిన వెంటనే మిల్లులకు తరలుతుండగా.. చిన్న, సన్నకారు రైతుల ధాన్యం మాత్రం రోజుల తరబడి అక్కడే ఉంటోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానకు తడుస్తూ.. ఎండకు ఎండుతున్న వడ్ల బస్తాలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నా.. అధికారులు కనీసం కేంద్రాల వైపు కన్నెత్తి చూడటం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, దిలావర్‌పూర్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా యాసంగిలో సుమారు రెండు లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఇందులో ఎక్కువగా మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లోనే వరి అధికంగా సాగు చేశారు. ప్రస్తుతం ఆయా జిల్లాల్లో వరి కోతలు పూర్తయి వడ్ల బస్తాలను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చారు. ప్రభుత్వం ఐకేపీ, పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి ధాన్యం కొనుగోళ్లు చేపట్టింది. ఇప్పటికి సగం వరకు కొనుగోళ్లు పూర్తయినా ఆ ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో జాప్యం జరుగుతోంది. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని లారీలను సమకూర్చి మిల్లులకు జిల్లా పౌరసరఫరాల సంస్థ తరలించాల్సి ఉంటుంది. లారీ కొరత రైతులను ఇబ్బందులకు గురిచేస్తోంది. తూకం పూర్తయినప్పటికీ మిల్లులకు తరలించే వరకు వడ్ల బస్తా బాధ్యత రైతులదే కావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

కంటికి రెప్పలా కాపాడుతున్నాం



పక్షం రోజుల క్రితం కొనుగోలు కేంద్రానికి వడ్లు తీసుకొచ్చాను. తూకం పూర్తయింది. కానీ లారీలు దొరకడం లేదు. వర్షం వస్తుండటంతో వడ్ల బస్తాలను కాపాడుకోవడం కోసం కంటిమీద కునుకు ఉండటం లేదు. రాత్రి, పగలు ఇక్కడే ఉండాల్సి వస్తోంది. చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి వడ్ల బస్తాలను మిల్లులకు తరలించాలి.

– శ్రీనివాస్, రైతు, దిలావర్‌పూర్





అదనంగా బస్తాకు రూ.20వసూలు..?

జిల్లావ్యాప్తంగా అనేక చోట్ల వడ్లబస్తాలను తూకం వేయడం పూర్తయినప్పటికీ ఆ ధాన్యాన్ని మిల్లులకు తరలించకపోవడం రైతులకు సవాల్‌గా మారుతోంది. అధికారులు సరిపడా లారీలను సమకూర్చకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు.

రైతులు లారీలను మాట్లాడుకుంటే ఒక్కో బస్తా తరలించేందుకు అదనంగా రూ.20 అందజేయాలని లారీ డ్రైవర్లు అడుగుతున్నారని.. ఒక్కో లారీలో సుమారు 240 బస్తాల వరకు వెళ్తే.. రూ.4800 లారీల డ్రైవర్లకే అందించాల్సి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వింటాల్ వడ్లకు కనీసం రూ.50వరకు అదనంగా లారీలకు చెల్లించాల్సి రావడంతో ఆర్థికభారం భరించాల్సి వస్తోందని చెబుతున్నారు.

లారీలు రావడంలో తీవ్ర జాప్యం



వడ్లను నెల రోజుల క్రితం కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చాను. తూకం పూర్తయింది. కానీ వడ్లను మిల్లులకు తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇప్పటికే కొందరి రైతుల ధాన్యం తీసుకెళ్లారు. మాలాంటి సన్నకారు రైతులను మాత్రం పట్టించుకోవడం లేదు. దాంతో వర్షానికి వడ్ల బస్తాలు తడుస్తాయనే ఆందోళనతో రోజూ కంటికి రెప్పలా కాపాడుతున్నాం.

– రాజన్న, దిలావర్‌పూర్

'నాదర్‌గుల్' పాఠశాలలో తాత్కాలిక ఉపాధ్యాయ దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్ గుల్‌లోని నోబుల్ కళాశాలలో నిర్వహిస్తున్న (కందుకూర్ శాఖ బాలురు) తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో తాత్కాలిక అధ్యాపక, ఉపాధ్యాయ భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రఘునందన్ రావు బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. సంబంధిత సబ్జెక్టులో బీఈడీ, పీజీ విద్యార్హత కలిగి ఉండాలని తెలిపారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ జేఎల్, గణిత శాస్త్రం జేఎల్, హిందీ తెలుగు, గణిత శాస్త్రం, సాంఘిక శాస్త్రం, భౌతిక శాస్త్రంలో పీజీటీ ఉపాధ్యాయులకు అవకాశం ఉందని వివరించారు. అధ్యాపకులకు జీతం రూ. 23000, ఉపాధ్యాయులకు రూ. 18 వేలు ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫోన్ నెంబర్ 7995010637ను సంప్రదించాలని సూచించారు.

టీపీసీసీ ఓబీసీ అధికార ప్రతినిధిగా సుజీత్ కుమార్



నవతెలంగాణ -ఎల్బీనగర్

తెలంగాణ కాంగ్రెస్ ఓబీసీ అధికార ప్రతినిధిగా సుజీత్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాపై నమ్మకం ఉంచి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ శాఖ అధికార ప్రతినిధిగా నియమించినందుకు టీపీసీసీ ఓబీసీ విభాగం చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

నేను ఉన్నవంత వరకూ ఒక్క ఇటుక కదల్చలేరు

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ- వనస్థలిపురం

నేను ఉన్నంత వరకూ వనస్థలిపురం డివిజన్ పరిధిలోని బస్తీల్లో ఒక్క ఇటుక కూడా కదలకుండా చూసే బాధ్యత నాదే అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్య కాలనీలో బుధవారం ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్తీవాసులు 58, 59 జీవో కింద దరఖాస్తు చేసుకున్నారు. అయితే 59 జీవో కింద నమోదు చేసుకున్న వారికి అధిక రుసుము వస్తున్న నేపథ్యంలో రెండు నెలల కిందట బస్తీవాసులు సుధీర్ రెడ్డిని కలిశారు. అంతేకాదు ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఇంకా తక్కువ రుసుము వచ్చేలా ప్రతిపాదనలు చేయాలని కోరారు. రుసుము తగ్గినవారు మాత్రమే డబ్బులు చెల్లించాలని తెలిపారు. అలాగే కొందరు 58జీవో కింద నమోదు చేసుకోవడం జరిగింది. కానీ వారికి అట్టి దరఖాస్తు 59 జీవోలో రావడం జరిగింది. ఈ జీవో వద్దు అనుకుంటే 58 జీవోలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే అత్యధిక రుసుము వచ్చిన వారు మమ్మల్ని సంప్రదిస్తే వారికి కూడా కొంతమేర తగ్గిస్తామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను ఉన్నంత వరకు మీ యొక్క బస్తీలో ఒక ఇటుక కూడా కదలకుండా చూసుకుంటానని భరోసా ఇచ్చారు. బస్తీలో కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తూ ఇండ్లు కూలగొడతారు అంటూ బస్తీ వాసులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారి మాటలు నమ్మకూడదని, మీకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, ఖైసర్, దశరథ్, ప్రకాష్, రవి నాయక్ , బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

కుక్కల నియంత్రణకు జీహెచ్ఎంసీ పక్కా ప్రణాళిక

- రోజుకు 300 ఆపరేషన్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ పరిధిలో కుక్కల బెడదను నియంత్రించడంతోపాటు కుక్కకాటు సంఘటనలు నిరోధించేందుకు అధికారులు పక్కా ప్రణాళికను అమలు చేస్తున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాలల్లో కుక్క కాటుతో చిన్నారుల ప్రాణాల మీదకు వచ్చిన సంఘటనలు సంచలనం రేపిన విషయం తెలిసిందే. ముఖ్యంగా అంబర్‌పేట ఘటన ఆందోళన కలిగించింది. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా కుక్కల నియంత్రణ కోసం జీహెచ్ఎంసీ, వెటర్నరీ అధికారులు పక్బందీ వ్యూహాలను అనుసరిస్తున్నారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో కుక్కల నియంత్రణకు ఏర్పాటైన కమిటీలోని సభ్యులు సిఫార్స్ చేసిన వివిధ అంశాలను పక్కాగా అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా అత్యధిక సంఖ్యలో స్టెరిలైజేషన్ చేయని వీధి కుక్కలను పట్టుకునేందుకు రాత్రి షిఫ్టులో సైతం కుక్కలను పట్టుకునే వాహనాలను నడుపుతున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో చెత్తను సక్రమంగా పారవేసేలా చర్యలు చేపట్టిన అధికారులు, కుక్కలు గుమిగూడకుండా ఫంక్షన్ హాళ్లు, హెూటళ్ల నుంచి మాంసాహార (ఆహార) వ్యర్థాలను తరలించేందుకు ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేశారు. గ్రేటర్ పరిధిలో ఆరు యానిమల్ కేర్ పాయింట్లున్నాయి. వాటిలో కుక్కల సంరక్షణకు ఇప్పటికే మెరుగైన వసతులు కల్పించారు. అంతేకాకుండా వెటర్నరీ విభాగం సేవలు వార్డుల వారిగా పటిష్టంగా అమలు చేసేందుకు వెటర్నరీ ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేస్తున్నారు.

సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు కుక్కలకు స్టెరిలైజేషన్

సుప్రీం కోర్టు మార్గదర్శకాలను అనుసరిస్తూ కుక్కలకు స్టెరిలైజేషన్ ఆపరేషన్లు, వ్యాక్సినేషన్ చేస్తున్నట్టు జీహెచ్ఎంసీ చీఫ్ వెటర్నరీ ఆఫీసర్ అబ్దుల్ వకీల్ తెలిపారు. సర్కిళ్లలో వెటర్నరీ ఆఫీసర్లు ఈ నియంత్రణ చర్యలను పర్యవేక్షిస్తుండగా, జోన్లలో డిప్యూటీ డైరెక్టర్ స్థాయి అధికారులు వెటర్నరీ ఆఫీసర్ల పని తీరుకు సంబంధించి ఎప్పటికపుడు దిశా నిర్దేశం చేస్తున్నారన్నారు. గ్రేటర్ పరిధిలోని అన్ని జోన్లలోని 30 సర్కిళ్లలో రోజుకు దాదాపు 300 కుక్కలకు స్టెరిలైజేషన్ ఆపరేషన్‌లు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలోని కుక్కలకు స్టెరిలైజేషన్ ఆపరేషన్లు నిర్వహించేందుకు 18 మంది వెటర్నరీ వైద్యులున్నారని, మరో 11 మంది వైద్యులు అవుట్ సోర్స్ ప్రాతిపదికన పనిచేస్తున్నారని తెలిపారు. వీది కుక్కలను పట్టుకొచ్చి, వాటికి వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేస్తున్నామని కోలుకున్న అనంతరం వాటిని తీసుకొచ్చిన ప్రాంతంలోనే వదిలేస్తున్నామన్నారు. స్టెరిలైజేషన్ చేసిన కుక్కల వల్ల స్థానికులకు ఎలాంటి ముప్పు ఉండబోదని అభిప్రాయపడ్డారు. కుక్కలను ఎవరు హింసించినా చర్యలు తీసుకుంటామన్నారు. కొద్ది రోజుల క్రితం జీహెచ్ఎంసీకి చెందిన ఓ కార్మికుడు కుక్కను పద్దతితోనే పట్టుకున్న తర్వాత దాన్ని వాహనంలోకి ఎక్కించే క్రమంలో కర్రతో కొట్టినట్టు తేలడంతో చర్యలు తీసుకున్నామని తెలిపారు. కుక్క కాటు నియంత్రణకు వెటర్నరీ, శానిటేషన్, హెల్త్ విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.

'దర్పల్లి చిల్లర రాజకీయాలు మానుకోవాలి'



నవతెలంగాణ -ఎల్బీనగర్

లింగోజీ గూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి..చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఆ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వర ప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దర్పల్లి రాజశేఖర్ రెడ్డి పై ఎలాంటి దాడి జరగలేదని, కావాలనే ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమంలో ఎంతఃరెడ్డి గార్డెన్‌లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నుండి దర్పల్లి రాజశేఖర్ రెడ్డి మైక్ తీసుకోవడంతో గొడవ జరిగిందని లింగోజీ గూడ డివిజన్ మాజీ అధ్యక్షులు తిలక్ రావు తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో మన్సూరాబాద్ డివిజన్ ఎంతఃరెడ్డి గార్డెన్‌లో కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డికి మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు..రాజకీయాల గురించి మాట్లాడి గొడవ చేశారని చెప్పారు. అంతేకాదు దర్పల్లి అనుచితంగా ప్రవర్తించి సమావేశాన్ని రాజకీయం చేశారని పేర్కొన్నారు. సభలో ఎమ్మెల్యే అభిమానులను రెచ్చగొట్టింది దర్పల్లి కాదా అని వర ప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. దర్పల్లి మాట్లాడిన దానికి ఎమ్మెల్యే సమాధానం ఇచ్చారని గుర్తుచేశారు. ప్రసంగం తర్వాత సుధీర్ రెడ్డి వారిని భోజనానికి తీసుకెళ్లాలని కోరుతుంటే..రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే వద్దకు వచ్చి ఎమ్మెల్యే నుండి మైక్‌ను లాక్కొని గొడవ సృష్టించారని తెలిపారు. ధర్పల్లి 22 ఏండ్లు ఆయనతో మమేకమై ఉన్నప్పుడు కనిపించలేదా కబ్జాలు అని ఎద్దేవా చేశారు. ఎలక్షన్లు దగ్గర పడుతుంటే కబ్జాలు కనిపిస్తున్నాయా అని వాపోయారు. రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్‌లో చేరి పదేపదే విమర్శలు చేయడం మానుకోవాలని హితావు పలికారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు తిలక్ రావు, బీఆర్ఎస్ నాయకులు నర్రే శ్రీనివాస్, అర్థం వెంకట్ రెడ్డి, రాకేష్ ఠాకూర్, మధు సాగర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బాలాజీ నగర్ కాలనీ వాసులు



నవతెలంగాణ- వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బాలాజీ నగర్ కాలనీ వాసులు డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు కాలనీలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కాలనీ ఎంట్రన్స్‌లో సౌత్ ఈస్ట్ బేకరీ దగ్గర రెండు వైపుల బైకులు పార్క్ చేయడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఈ విషయంపై ట్రాఫిక్ డీసీపీతో ఫోన్లో మాట్లాడారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూడవల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బుడ్డా లచ్చి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముడుపు సందీప్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, యాదయ్య గౌడ్, సత్యనారాయణ, అశోక్, క్రిష్టా, సుధాకర్, సుదర్శన్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ప్రయాణికుల
భద్రతకు విఘాతం కలిగించే విధానాలు విడనాడాలి



నవతెలంగాణ -సంతోష్‌నగర్

అత్యంత ఘోరమైన కోరమండల్ ఎక్స్ ప్రెస్ రైలు ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫెడరేషన్ (సీసీజీజీఓఓ) సంతాపం తెలియజేసింది. గాయపడిన వారికి సత్వరమే సక్రమమైన వైద్య సహాయం అందేలా చూడాలని జాతీయ ఉపాధ్యక్షులు వి. కృష్ణ మోహన్ ప్రధాన మంత్రికి రాసిన లేఖలో కోరారు. సీసీజీజీఓఓ, దాని అనుబంధ గుర్తింపు పొందిన ఇండియన్ రైల్వే ప్రమోటీ ఆఫీసర్స్ ఫెడరేషన్ (ఐఆర్‌పీఓఎఫ్) తదితరులు పలుమార్లు వివిధ అంశాలపై సమర్పించిన వినతి పత్రాలను జత చేశారు. రైల్వే భద్రతకు సంబంధించిన అన్ని అంశాలపై తలెత్తుతున్న ప్రశ్నలకు సమగ్ర దర్యాప్తులో ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

హౌరా- విశాఖపట్నం - విజయవాడ - చెన్నై మార్గంలో 2011-12లో అభివృద్ధి చేసిన ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ 'కవచ్' నెలకొల్పక పోవడం, సిగ్నలింగ్ టెలీ కమ్యూనికేషన్ కింద బాలాసోర్ వున్న సౌత్ ఈస్ట్ రైల్వే (ఎస్ఈఆర్) కు కేటాయించిన బడ్జెట్లో అత్యధికంగా ట్రాఫిక్ ఉన్న రైల్వే మార్గంలో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్, సెంట్రలైజ్డ్ ట్రాఫిక్ కంట్రోల్ తదితరములకు ఒక్క పైసా కూడా ఖర్చు చేయకపోవడం, రైల్వే లైన్లు, సిగ్నల్ వ్యవస్థ, ట్రాకుల ఆధునీకరణ చేపట్టకపోవడం శోచనీయమన్నారు.

రైల్వేలలో కనీస అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, సాధారణ ప్రయాణికుడిని విస్మరిస్తూ ఆదాయాన్ని గడిస్తున్న రైల్వే శాఖలో 3.11 లక్షల గ్రూప్- సి పోస్టులు, 3,018 గెజిటెడ్ క్యాడర్ సాంక్షన్ అయిన పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీకి నోచుకోకపోవడంతో సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటంతో మిగిలిన ఉద్యోగులపై తీవ్రమైన పనిభారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెలలో ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ దక్షిణ రైల్వేలో 392 లోకో పైలట్ పోస్టులను భర్తీ చేయాలని, సెలవు , విశ్రాంతి నిరాకరింపబడిందని, దీని వలన ఒత్తిడి స్థాయి పెరిగిందని, ఇది రైలు కార్యకలాపాల భద్రతకు హానికం "మని ఆందోళన చేసినప్పటికీ వ్యవస్థాగత వైఫల్యాలను సరిదిద్దుకోలేదని తెలిపారు.

గతేడాది కాగ్ నిర్వహించిన రైల్వే పనితీరు ఆడిట్, తర్వాత అందించిన నివేదిక, ప్రభుత్వ వాదనలకు పూర్తి భిన్నంగా ఉందన్నారు. ట్రాక్ ల నిర్వ హణ, బడ్జెట్ కేటాయిం పులు, వ్యయం, పోస్టుల ఖాళీలపై కేంద్రానిది తీవ్ర నిర్లక్ష్యమని కాగ్ 2022 సెప్టెంబర్ నివేదికలో అక్షింతలు వేసినా, రైలు భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినా, లోపాలు ప్రస్తావించినా ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ట్రాక్ ల సమర్థవంతమైన నిర్వహణ, సిగ్నలింగ్ వ్యవస్థ, రోలింగ్ స్టాక్ మొదలైన వాటితో పాటు తగిన సంఖ్యలో నైపుణ్యం కలిగిన సిబ్బందిని నియమించడం.. అన్నింటి కంటే ముఖ్యంగా రైల్వే ఆపరేషన్ వివిధ విధుల మధ్య సమర్థవంతమైన సమన్వయంపై ఆధారపడి ఉంటాయి. వీటన్నింటినీ నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ఇక ప్రయివేటు కార్పొరేట్లకు లాభాలను ఆర్జించే మార్గాన్ని సృష్టించేందుకు భారతీయ రైల్వేలను ప్రయివేటీకరించవద్దని కోరారు.

తమ వైఫల్యం, అసమర్థతలను, చేతగానితనాన్ని కప్పి పుచ్చుకునేందుకు, ప్రజల దృష్టి మళ్లించేందుకే ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో కుట్ర కోణాన్ని తెరపైకి తెచ్చారని పేర్కొన్నారు. ఐటీ సెల్ లోని పెయిడ్ ఆర్టిస్టులు దానికి అన్ని రకాల అబద్ధాలూ గుప్పించి, మతపరమైన మసాలా జోడించి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని, దర్యాప్తు నివేదిక బయటకు వచ్చేసరికి ప్రజలు దాన్ని మర్చిపోతారన్నారు. రైల్వే ప్రయాణికుల భద్రతకు విఘాతం కలిగించే విధానాలను విడనాడాలని, కాగ్, పార్లమెంటరీ ప్యానెల్, నిపుణుల సిఫార్సులను అమలు పరచాలని వి. కృష్ణ మోహన్ ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు.

సంఘాల అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి



నవతెలంగాణ- ఉప్పల్

సంఘాల అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. మాల సంఘం నూతన కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంఘాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తూ.. సంఘాల బలోపేతానికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం మాల సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, సంఘం ప్రధాన కార్యదర్శి బెజ్జం రవికుమార్, ఉపాధ్యక్షులు మాస దామోదర్, కోశాధికారి కోండ్ర కనకరాజు, సంఘం సలహాదారులు కొండ్ర రాములు తదితరులు పాల్గొన్నారు.

మాసబ్ చెరువుపై హైకోర్టు తీర్పు హర్షనీయం



నవతెలంగాణ - తుర్కయాంజల్

తుర్కయాంజల్ మాసబ్ చెరువు సంరక్షణపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆ చెరువు పరిరక్షణ సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తుర్కయాంజల్ మాసబ్ చెరువు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రెండు నెలలుగా చేస్తున్న చెరువు సంరక్షణ పోరాటంలో భాగంగా కమిటీ ఉపాధ్యక్షుడు డి.కిషన్ హైకోర్టులో వేసిన పిటిషన్ ఆధారంగా విచారణ చేపట్టింది. న్యాయస్థానం చెరువును పరిరక్షించాలని, ఆక్రమణలు, కట్టడాలు, డంపింగ్‌లు జరగకుండా చూడాలని, చెరువును ఆక్రమించి నిర్మించిన కట్టడాలను వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారి చేసింది. గౌరవ న్యాయస్థానం తీర్పు ఇచ్చిన నేపథ్యంలో బుధవారం మాసబ్ చెరువు సంరక్షణ సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంరక్షణ సమితి అధ్యక్షుడు బచ్చుగల్ల రమేష్, ఉపాధ్యక్షుడు డి.కిషన్ లు మాట్లాడుతూ కొంతకాలంగా పలువురు అధికారులకు ఈ ఆక్రమణలపై ఫిర్యాదు చేయగా ఇది కోర్టు పరిధిలో అంశమని, మేము జోక్యం చేసుకోలేం అంటూ దాటవేశారని గుర్తుచేశారు. మరి నేడు న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను పాటించి వెంటనే ఆక్రమణలను ఆపడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం చెరువు పరిరక్షణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన గౌరవ న్యాయస్థానానికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితి మాసబ్ చెరువు పరిరక్షణ సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ రొక్కం చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారి కోషిక ఐలయ్య, ఉపాధ్యక్షులు రమవత్ కళ్యాణ్ నాయక్, కొంతం యాదిరెడ్డి, ముఖ్య సలహాదారుడు అరుణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, ఆశీర్వాదం, రావుల వీరేశం, విజయనంద్ రెడ్డి, కాకు మను చిన్నయ, మేతరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారుల దౌర్జన్యం..!

- అన్ని ఆధారాలున్నా ఇండ్లు కూల్చేశారు
- నోటీసులు, ఎలాంటి సమాచారం లేదు
- బాధితుల ఆరోపణ



నవతెలంగాణ-ఘట్కేసర్

పోచారం మున్సిపల్ పరిధి 5వ వార్డు సాయి గణేష్ కాలనీలో నిర్మించుకున్న తమ ఇంటిని మున్సిపల్ అధికారులు దౌర్జన్యంగా కూల్చివేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు బుధవారం వారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణంలో అన్ని ఆధారాలు, డాక్యుమెంట్స్ ఉన్నా..ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా బుధవారం ఉదయం 6 గంటలకు ఇంటిని కూల్చివేసినట్టు తెలిపారు. మా పట్టా భూముల్లో ఇల్లు కట్టుకుంటే మున్సిపల్ అధికారులు ఎందుకు ఇలా దౌర్జన్యం చేస్తూ అడ్డుపడుతున్నారని ప్రశ్నించారు. అంతేకాదు మున్సిపల్ సిబ్బంది కులం పేరుతో దూషిస్తూ...ఇల్లు కడితే చంపుతామని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

అభివృద్ధిని తట్టుకోలేకే ఈ దొంగ ధర్నాలు

- కార్పొరేటర్ బన్నాల గీత



నవతెలంగాణ - ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ లోని అభివృద్ధిని చూసి తట్టుకోలేక కొంతమంది ప్రతిపక్ష పార్టీ నాయకులు దొంగ ధర్నాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. బుధవారం మల్లికార్జున్ నగర్ లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివద్దే లక్ష్యంగా చిల్కానగర్ డివిజన్ దూసుకెళ్తుంటే..అది ఓర్వలేని కొందరు నాయకులు విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులకు డిజిటల్ ఫోటోల మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని విమర్శించారు. డివిజన్లోని అన్ని సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్, కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, ఉపేందర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే తెలంగాణ నంబర్ వన్

- హెూం మంత్రి మహమూద్ అలీ



నవతెలంగాణ- సంతోష్ నగర్

సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్‌గా నిలిచిందని రాష్ట్ర హెూం మంత్రి మహమ్మద్ అలీ అన్నారు. మలక్ పేట్ నియోజకవర్గం పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అంగోత్ అనిత నాయక్ బుధవారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'డీఆర్‌డీవో ఉద్యోగుల డిమాండ్‌లను పరిష్కరించాలి'



నవతెలంగాణ - సంతోష్ నగర్

డీఆర్‌డీవో ఉద్యోగుల డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని యూనియన్ అధ్యక్షుడు సురేష్ బాబు అన్నారు. ఈ నెల 5న చేపట్టిన రిలే నిరాహారదీక్ష బుధవారం నాటికి 3వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో యూనియన్ ఉపాధ్యక్షుడు రఘునాథ్, జనరల్ సెక్రెటరీ ఆస్రా, జేసీఎం ఎం.సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నరసింహారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్.శ్రీశైలంతో కలిసి సురేష్ బాబు కుర్చున్నారు. వారు మాట్లాడుతూ అన్ని శాశ్వత, క్రమమైన పనులపై కాంట్రాక్ట్, క్యాజువల్, కన్సాలిడేటెడ్ వర్కర్లను ఎంగేజ్ చేయడం ఆపాలని కోరారు. అడ్మిన్ అండ్ అనుబంధ వర్గాల ప్రస్తుత ఖాళీలన్నింటినీ భర్తీ చేస్తూ, క్యాజువల్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. క్యాంటీన్, ఎంటీఎస్, వెహికల్ ఆపరేటర్లు, మిగిలిన అన్ని ఇతర వర్గాలకు సంబంధించి క్యాడర్ సమీక్షను సమీక్షిం చాలన్నారు. డీఆర్ డీవో ఉద్యోగులకు టీఏఈ, డీవోఎస్ (ఐఎస్ ఆర్ వో)తో సమానంగా 20 శాతం పీఆర్ఐఎస్‌ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ల్యాబ్‌లలో పారిశ్రామిక సంబంధాల యంత్రాంగాన్ని తక్షణమే మెరుగుపరచాలని కోరారు.

బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్‌ను అరెస్ట్ చేసేదాక ఉద్యమం ఆగదు



నవతెలంగాణ- బడంగ్ పేట్

బీజేపీ పార్ల మెంట్ సభ్యులు బ్రిజ్ భూషణ్ క్రీడాకారుల పట్ల అసభ్యంగా ప్రవ ర్తించారని.. అతన్ని వెంటనే అరెస్టు చేసి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బాలాపూర్ మండల సీఐటీయూ కన్వీనర్ జే.పెంటయ్య డిమాండ్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో రాష్ట్ర సీఐటీయూ పిలుపు మేరకు బుధవారం బ్రిజ్ భూషణ్ క్రీడాకారుల పట్ల చేసిన అసభ్య మాటలకు వ్యతిరే కంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షులు దాసరి బాబు, పురాణం మల్లి కార్జున, నరసింహ, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఘట్కేసర్ :



మహిళా రెజ్ల ర్లను లైగింకంగా వేధి ంచిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్ ను వెం టనే అరెస్ట్ చేసి కఠి నంగా శిక్షించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్. సబిత డిమాండ్ చేశారు. పోచా రం మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో సీఐటీయూ ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం బ్రిజ్ భూషణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెజ్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్ చరణ్ సింగ్ పై మహిళా రెజ్లర్లు ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదని ఆరోపిం చారు. ఐద్వా మండల అధ్యక్షురాలు గుర్రం నాగమణి, మండల కార్యదర్శి చల్ల గొండ అరుణ, కె.అలివేల, బీహార్ సునీత, సీఐటీయూ నాయకు రాలు ఏ.బుచ్చమ్మ, కె.లక్ష్మి, బి. మంజుల, డి. ప్రిన్సి, జి. సహజ, కె.జయ, శ్రీను పాల్గొన్నారు.

చైతన్యపురి :



మహిళా రెజ్ల ర్లను లైంగిక వేధింపులకు గురి చేసిన ఆలిండియా రేంజింగ్ ఫెడరేషన్ అధ్యక్షు డు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను వెంటనే అరెస్టు చేయాలనీ సరూర్నగర్ సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ మల్లెపాక వీరయ్య, రంగా రెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి జి. చైతన్యలు డిమాండ్ చేశారు. బుధవారం చైతన్యపురిలో భవన నిర్మాణ కార్మిక సంఘం పెయింటర్స్ లేబర్ అడ్డా దగ్గర బుధవారం ప్లే కార్డ్స్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెయింటర్స్ నాయకులు డి. మల్లేష్, వెంకన్న, మల్లయ్య పాల్గొన్నారు.

హయత్ నగర్:



మహిళా రెజ్లర్స్‌ను శారీరకంగా, మానసిక ంగా వేధిస్తున్న రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేసేదాక ప్రజా ఉద్యమం ఆగదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సీ రెడ్డి హెచ్చరించారు. హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ లేద న్నారు. జీహెచ్ఎంసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ పాలకులు మహిళ లను చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఉపాధ్యక్షురాలు జి. చొక్కమ్మ, రాములమ్మ, లావణ్య, లలిత, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్:

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన



బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సీఐటీ యూ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద నిరస న చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఉప్ప ల్ సర్కిల్ కార్యదర్శి జె.వెంకన్న మాట్లాడుతూ బీజేపీ ఎంపీని వెంటనే అరెస్ట్ చేయాలని కొన్ని రోజులుగా రేజ్లర్లు చేస్తున్న నిరసన కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం అణిచివేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి ఎం.వినోద, సీఐట ీయూ నాయకులు ఊర్మిళ, అంజనేయులు, స్వామి, వెంకటేష్, జోసెఫ్, కృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కత్తితో అత్త మామలపై అల్లుడు దాడి



నవతెలంగాణ - బోడుప్పల్

అత్తామామలను దారుణంగా కత్తితో గొంతు కోసి అల్లుడు పరారైన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషను పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ వీధి నెంబరు 6లో సూరయ్య, రుక్మిణి వద్ధ దంపతులు నివాసముంటున్నారు. పీర్జాదిగూడ లో నివాసముంటున్న అల్లుడు అనిల్ కుమార్ వారి ఇంటికి వచ్చి కత్తితో దాడి చేశాడు. అత్త గొంతు కోసి, మామ తల పగలగొట్టి అనిల్ కుమార్ పరారయ్యాడు. వారికి తీవ్ర రక్త స్రావం కావడంతో స్థానికులు 108కి సమాచారం అందించారు. వారిని గాంధీ హాస్పిటల్ తరలించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మహారాష్ట్రంలోని షిరిడి సాయినాథుడిని బుధవారం రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్, ఐవీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాసగుప్త కుటుంబ సమేతంగా దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలను నిర్వహించారు.

నవతెలంగాణ -నాగోల్



రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని నేరెడ్‌మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆమె డివిజన్ పరిధిలోని ఆర్‌కెపురం బాలాజీ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో నేరేడ్‌మెట్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. కాలనీలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి వస్తే తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, ఏఈ సజన, చెన్నారెడ్డి, కాలనీ అధ్యక్షుడు జయరామ్, మహేష్, రాజు, శ్యామ్, రాజేష్, నవీన్, అవినాష్, గోపి, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

భార్యతో గొడవపడి భర్త అదృశ్యం

నవతెలంగాణ-జవహర్‌నగర్



భార్యతో గొడవపడిన భర్త అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరధిలో బుధవారం చోటు చేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం వివరాల ప్రకారం జవహర్‌నగర్ కార్పొరేషన్ జ్యోతికాలనీలో దొంగిల్ దేవిదాస్ నాగనాథ్, భార్య లవణ్యతో కలిసి నివాసముంటున్నాడు. టైలర్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. మద్యానికి బానిసైన దేవిదాస్ నాగనాథ్ తరచూ భార్యతో గొడవపడేవారు. ఈ నెల 6వ తేదీన మద్యం తాగొద్దన్నందుకు భార్యతో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్ళి పోయాడు. గతంలోనూ ఇంటి నుంచి బయటకు వెళ్ళి తిరిగివచ్చేవాడని తెలిపారు. నాగనాథ్ ఆచూకీ కోసం చుట్టు పక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు భార్య లావణ్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాలకు అడ్డాగా జీహెచ్‌ఎంసీ

- మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం
- రూ.లక్షల్లో ముడుపులు తీసుకుంటున్న ఆఫీసర్లు
- భవన నిర్మాణాలు పూర్తి కాకుండానే ఆక్యుపేషన్ సర్టిఫికెట్ జారీ
- విజిలెన్స్, ఆపై స్థాయి అధికారులకు ఫిర్యాదులు భయపడని టౌన్ ప్లానింగ్ సిబ్బంది



నవతెలంగాణ-మల్కాజిగిరి



మల్కాజిగిరి సర్కిల్‌లో జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతుంది. అయినా చలనం లేనట్టుగా ఉంది పరిస్థితి. సర్కిల్ పరిధిలోని మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్ బాగ్‌లో ఇండ్లు నిర్మించుకునే ఇంటి యజమానులు టౌన్ ప్లానింగ్ విభాగం నిభంధనలకు పాటించకుండా జీహెచ్‌ఎంసీ అధికారులును మేనే జ్ చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారనీ, అధికారుల అండ దండలతోనే ఈ తతంగమంతా నడుస్తుందని పలువురు అను కుంటున్నారు. సర్కిల్‌లోని మల్కాజ్‌గిరి, గౌతంనగర్, ఈస్ ఈనం ద్‌బాగ్ డివిజన్లలో అక్రమంగా భవన నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయి. గౌతంనగర్ డివిజన్‌లోని గోపాల్ నగర్ ప్రధాన రహదారిపై ఉన్న ఇంటిపైనే అదనపు ఇంటి నిర్మా ణం చేస్తూ ఓ ప్రజా ప్రతినిధి పేరు చెప్పుకుంటూ నిబంధనలను తుంగలో తొక్కడమేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మా ణంపై సంబంధిత సెక్షన్ అధికారికి (టౌన్ ప్లానింగ్ అధికారి) పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదని పలువురు చెబుతున్నారు. మల్కాజిగిరి సర్కిల్‌లో ప్రధాన రహదారులపై కాలనీల్లో ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు, అటు విజిలెన్స్ అధికారులు పట్టించుకోకపోవడం పనితీరుపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుందని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తు న్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది లేరని సాకు చెపుతూ పరోక్షంగా అక్రమ నిర్మాణాల వద్ద బేరసారాలు కుదుర్చుకుంటు న్నారని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. ఎఫ్‌టీఎల్ చెరువు లోతట్టు ప్రాంతాల్లో నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణదారుల వద్ద నుంచి రూ.7-8 లక్షలు టౌన్ ప్లానింగ్ అధికారులు వసూలు చేస్తున్నార ని ఇంటి యజమానులు లబోదిబోమంటున్నారు. బ్రోకర్లతో టౌన్ ప్లానింగ్ అధికారులు కుమ్మక్కై ఇంటి యజమానులను భయభ్రాం తులకు గురి చేస్తున్నారని యజమానులు చెబుతున్నారు. అను మతులకు విరుద్ధంగా అక్రమ సెల్లార్లు, అదనపు అంతస్తుల నిర్మా ణాల సంఖ్య దిన, దినం పెరిగిపోతుంది. వీటికి తోడు భవనాల మీద, భవనాలు నిర్మించుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. అక్రమ నిర్మాణాలకు మల్కాజిగిరి సర్కిల్ పెట్టింది పేరుగా మారింది. ఏసీపీ, సెక్షన్ ఆధికారి అక్రమ నిర్మాణాలపై స్పందించకపోవడం గమనార్హం. రాజకీయ నాయకులు అక్రమ నిర్మాణాలకు తమ సహాయ సహకారాలు అందించడంతో వీరు రెచ్చిపోతున్నారు. అవసరమైతే అధికారులను బెదిరించి అక్రమ నిర్మాణాలు చేయిస్తున్నారనీ, కొంత మంది ప్రజా ప్రతినిధులు మల్కాజిగిరి డివిజన్ పరిదిలోని నర్సింహారెడ్డి నగర్‌లో ఇంటి నెంబర్ 24-103 ఆనంద్‌బాగ్, పక్కింటి నెంబర్ 3-55 నర్సింహారెడ్డినగర్‌లో అనుమతులు జీప్లస్ 2కి తీసుకుని అదనపు అంతస్తుల నిర్మాణం నిబందనలకు విరుద్ధంగా జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు నిర్లక్షం వహిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రైల్వే స్థలాలను కబ్జా చేసి నిర్మణాలు చేపడుతుంటే స్థానికులు సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ప్రజలు చర్చించుకుంటు న్నారు. అక్రమ కట్టడాలపై వివరణ కోసం ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్లకు ఫోన్ స్తే స్పందించలేదు.

అధికారుల కనుసన్నల్లోనే అవినీతి

టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసన్నల్లోనే అవినీతి జరుగుతుంది. అక్రమ కట్టడాలను కూల్చివేసి ప్రజలకు భరోసా కల్పించాల్సిన భాధ్యత అధికారులపై ఉంది. నేడు ప్రభుత్వ స్థలాలు, చెరువు ఎఫ్‌టీఎల్‌లో అక్రమ కట్టడాలను అధికారులు ప్రోత్సహించడం సరికాదు ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లక ముందే అధికారులు మేల్కొని అక్రమ కట్టడాలను కూల్చాలి.

గుంటి లక్ష్మణ్, కేవీపీఎస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు

శాంత్రి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీస్‌శాఖ అగ్రస్థానం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసు శాఖ అగ్రస్థానంలో ఉన్నదని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం అమీర్‌పేట డివిజన్ ప్రశాంత్ కాలనీలో నియోజకవర్గం అభివృద్ధి నిధులు రూ.2.30 లక్షలు, కాలనీ ప్రజల భాగస్వామ్యం రూ.2.30 లక్షలు మొత్తం రూ.4.60 లక్షలు కాలనీలో హాస్టల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.6.80 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఆపరేటింగ్‌ను నగర్ పోలీస్ స్టేషన్‌లో మంత్రి ప్రారంభించి మాట్లాడారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమైందిన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానమని తెలిపారు. సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలో అన్ని కాలనీలు, బస్తీల్లో నూరు శాతం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం నియోజకవర్గం అభివృద్ధి నిధుల నుంచి గతేడాది రూ.2 కోట్లు మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా రూ.1.20 కోట్లు కేటాయించనున్నట్టు వివరించారు. ఇంకా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సిన కాలనీలు, బస్తీల ప్రజలు 50 శాతం నిధులు భరించేందుకు ముందుకొస్తే మిగిలిన 50 శాతం నిధులను తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసు శాఖ పటిష్టానికి పెద్ద ఎత్తున నిధులను కేటాయించారని తెలిపారు. పోలీసు సిబ్బందికి వివిధ రకాల వాహనాలు, అత్యాధునిక పరికరాల కొనుగోలు కోసం ప్రభుత్వం రూ.500 కోట్లు ఖర్చు చేసినట్టు వివరించారు. ఇవే కాకుండా కార్పొరేట్ కార్యాలయాలను తలపించే విధంగా నూతన పోలీస్ స్టేషన్ భవనాలను నిర్మిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. శాంతిభద్రతలను కాపాడటంలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమన్నారు. రాష్ట్రంలో ప్రజలతో పోలీసులు స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ పాటిస్తున్నారని పేర్కొన్నారు. అత్యాధునిక పరిజ్ఞానం గల కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఏ మూలన ఏం జరిగినా క్షణాల్లో సమాచారం అందుతుందని వివరించారు. హైదరాబాద్ పోలీసులకు దేశంలోనే అత్యంత గుర్తింపు ఉందనీ, ఇది మనకెంతో గర్వకారణం అన్నారు. ఘటన జరిగిన గంటల వ్యవధిలో నేరస్తులను గుర్తించే పరిజ్ఞానం మన పోలీసుల సొంతం అన్నారు. శాంతిభద్రతలు సవ్యంగా ఉంటేనే ఆ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందనీ, ప్రజలు కూడా ఎంతో సంతోషంగా జీవించగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో జోయల్ డేవిస్, మోహన్ కుమార్, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సైదులు, ప్రశాంత్ కాలనీ అధ్యక్షులు శ్రీకాంత్, కాలనీ అద్యక్షులు శ్రీనివాస్, శివరాజ్, రాజారాం, వివేక్, నరేందర్ రెడ్డి, సునీల్ పసారి, ఇంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత సీసీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ ఇందిరా గృహకల్ప కాలనీలో అంతర్గత సీసీ రోడ్డు పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు డప్పు గిరిబాబు, ప్రధాన కార్యదర్శి సారా అనిల్ ముదిరాజ్, నాయకులు, గంప కృష్ణ, సత్యనారాయణ, చంద్రమౌళి, రెడ్డి నాయక్, లవణం ఉపేందర్, ఇందిరా గృహకల్ప కాలనీ వాసులు సాగర్ గౌడ్, వెంకన్న, రాజు యాదవ్, ప్రవీణ్, సోమేశ్, చిన్న, రమేష్, హరిబాబు, జయరాం, వెంకట్ గౌడ్, లక్ష్మణ్, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు నవనీత రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి



నవతెలంగాణ-మల్కాజిగిరి/నేరెడ్‌మెట్

రెజ్లర్లపై లైంగిక దాడికి పాల్పడిన ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను అరెస్టు చేసి, దర్యాప్తు చేయాలని మహిళా రెజ్లర్ల ఆందోళనకు మద్దతుగా సీఐటీయూ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తా, నేరేడుమెట్ డివిజన్ ఆర్కే పురం- అంతయ్య కాలనీలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగ రావు మాట్లాడుతూ దేశానకి గోల్డ్ మెడల్స్ తీసుకొచ్చి, మన ప్రతిష్టను ప్రపంచానికి చాటిన మహిళా రెజ్లర్లు తమపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ను అరెస్ట్ చేయాలనీ, కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 40 రోజులకు పైగా ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద పోరాటం నిర్వహిస్తున్నారన్నారు. మే 28వ తేదీన నూతన పార్లమెంట్ భవనం ఎదుట నిరసనను అడ్డుకోవడమే కాకుండా పోలీసులు అత్యంత పాశవికంగా దాడి, లాఠీ చార్జి చేసి పోరాడుతున్న మహిళా క్రీడాకారుల పై కేసులు బనాయించారన్నారు. జంతర్ మంతర్ వద్ద ధర్నా శిబిరాలను దారుణంగా తొలగించారన్నారు. ఇండియా గేట్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు అనుమతినివ్వకుండా కేంద్ర ప్రభుత్వం నిర్బంధ కాండను ప్రయోగిస్తున్నదనీ, అయినా రెజ్లర్లు తమ పోరాటాన్ని పట్టుదలతో కొనసాగిస్తున్నారని చెప్పారు. రెజ్లర్ల పోరాటానికి కార్మిక వర్గం అండగా నిలువాలన్నారు. ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలనీ, కేంద్రం మహిళా క్రీడాకారుల పట్ల అనుసరిస్తున్న నిర్బంధాన్ని నిరసిస్తూ ఈ నెల 13వ తేదీన జిల్లా కేంద్రాల్లో నిరసన దీక్షలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ నిర్ణయించినట్టు తెలిపారు. మేడ్చల్ జిల్లా కేంద్రంలో కూడా జయప్రదం చేయాలని కోరారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని రెజ్లర్ల ఆందోళనకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మల్కాజిగిరి మండల నాయకులు మూడవత్ సరోజ, సోమనపల్లి నాగమణి, మేఘమాల, శ్రీనివాస్, లక్ష్మణ్, అరుణ్, మంజుల, లత, నాగమణి, విజయలక్ష్మి, నర్సమ్మ, బుజ్జమ్మ పాల్గొన్నారు.

జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్‌ని కలిసి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్‌పేట హనుమాన్ ఆలయం నుంచి అన్నపూర్ణ కాలనీ వరకు ఆర్‌సీసీ బాక్స్ డ్రైన్, డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం గురించి వినతిపత్రంలో పేర్కొన్నారు.

నిందితుల అరెస్టు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని రూ.లక్షల సొమ్ముతో ఉడాయించిన నిందితుడు, అతనికి సహకరించిన మరో ఇద్దరిని నేరేడ్‌మెట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం ప్రకాశం జిల్లాకు చెందిన కోలా యేసు నేరెడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో జారీ ఫౌండేషన్ సొసైటీ అండ్ జారీ ఎంటర్ ప్రైజెస్ పేరుతో ఒక ఎన్జీవో ఆర్గనైజేషన్‌ను తన స్నేహితులతో కలిసి నిర్వహిస్తున్నాడు. నిందితుడు అమాయక ప్రజలను టార్గెట్‌గా చేసుకుని తనకు రూ.3వేలు ఇస్తే తిరిగి 6 నెలల తర్వాత రూ.40వేలు చెల్లిస్తానని నమ్మకం కలిగించాడు. సుమారు 400 మందిని తన మాయ మాటలతో మోసం చేసి రూ.13-14 లక్షలు వసూలు చేసి తప్పించుకు తిరుగుతున్నాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. నిందుతుడు కోలా యేసుతో పాటు సహాయకులు గిరిజ, సంతోషిణిలను అరెస్టు చేశారు. నిందితుడు 400 మంది కాకుండా మరో 200 మంది దగ్గర సుమారు రూ.లక్షలు డబ్బులు వసూలు చేశారనీ, అందుకు పవన్ రాజు అనే వ్యక్తి ఇందులో భాగస్తులని తెలిసింది. కేసు దర్యాప్తులో ఉందనీ, త్వరలోనే మిగతా నిందితులను కూడా అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు.

బీసీ కుల వృత్తిదారులు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-జవహర్‌నగర్

బీసీ కుల వృత్తిదారులు రూ.లక్ష ఆర్థిక సాయాన్ని వందశాతం సబ్సిడీతో అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కమిషనర్ రామలింగం తెలిపారు. జవహర్‌నగర్ కార్పొరేషన్లో అర్హులైన కుల వృత్తిదారులు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం https://tsobmmsbc.cgg.gov.in ద్వారా సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

తిరుమలగిరి చెరువును అభివృద్ధి చేయాలని వినతి



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు ఏడో వార్డులో ఉన్న తిరుమలగిరి చెరువును అభివృద్ధి చేయాలని మాజీ సభ్యుడు పి.శ్యామ్ కుమార్ తెలంగాణ ఖనిజ సంపద సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్ బుధవారం మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్‌ను కలిశారు. తిరుమలగిరి సరస్సును అభివృద్ధి చేయాలని అనేక మార్లు కటోన్మెంట్ బోర్డ్ అధికారంలో కలిసి చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. నిధుల్లేక కాలయాపన చేస్తున్న అరవింద్‌కుమార్ కు క్రిశాంక్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకుని సుందరీకరణ చేపట్టాలని కోరారు. అరవింద్ కుమార్ సానుకూలంగా స్పందించారు. 7వ వార్డులో గాంధీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో ఉన్న చెత్త డంపింగ్ యార్డును తరలించే విధంగా ఆర్మీ అధికారులపై ఒత్తిడి చేయాలని కోరారు. చైర్మన్ క్రిశాంక్‌తో పాటు బీఆర్ఎస్ వార్డు 7 వైస్ ప్రెసిడెంట్ యశ్వంత్ కుమార్, సీనియర్ నాయకుడు హెచ్.పాండు రంగా పాల్గొన్నారు.

మహిళల కోసం మన్నె క్రిశాంక్ ప్రత్యేక కార్యక్రమం



నవతెలంగాణ-కంటోన్మెంట్

మహిళా సమస్యలు పరిష్కరించేందుకు వారి సమస్యలు తెలుసుకునేందుకు గాను తెలంగాణ ఖనిజ సంపద అభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్ షిటాక్ బుధవారం మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందిరమ్మ నగర్, రసూల్పురాలో 45 మంది యువతులతో కలిసి వివిధ అంశాలపై చర్చించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారున. కార్యక్రమంలో పాల్గొన్న యువతులు మాట్లాడుతూ ప్యారడైజ్ సిగ్నల్ నుంచి కాలినడకన నడవటం ఇబ్బందిగా ఉంది చెప్పారు. అన్నానగర్ వద్ద బస్ స్టాప్ కావాలని కోరారు. దానికి సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని క్రిశాంక్ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సుధ, సౌజన్య, అనిత, నందిని, అంకిత, దివ్యతో పాటు పలువు మహిళలు యువతులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మర్రి లక్ష్మణ్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎంఎల్‌ఆర్‌ఐటీ కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికయ్యారు. ఇటీవల ఢిల్లీలోని కమల్ సింగ్ స్టేడియంలో నిర్వహించిన ఎన్నికల్లో జాతీయ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో తెలంగాణ నుంచి ఐదు మందికి జాతీయ కార్యవర్గంలో చోటు సంపాదించడం గర్వకారణమని ఎంఎల్ఆర్ఐటీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి చెందిన భగవాన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా, ప్రభుకుమార్ వైస్ ప్రెసిడెంట్‌గా, లక్ష్మీ ఈసీ మెంబర్‌గా, లక్ష్మణ్ రావు, ఈసీ మెంబర్‌గా ఎంపికయ్యారు. సురేష్ కుమార్ ఢిల్లీ ప్రెసిడెంట్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఆర్ఐటీ కాలేజీ కార్యదర్శి మర్రి రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస రావు, వివిధ విభాగ అధిపతులు మర్రి లక్ష్మణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

ఐఎన్‌నగర్‌లో డ్రయినేజీ క్లీనింగ్



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఐఎన్ నగర్‌లో బకెట్‌తో డ్రయినేజీ క్లీనింగ్ పనులను బుధవారం కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ఏఈ దివ్య జ్యోతి కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాముయాదవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయించేందుకు ప్రయత్నం.. నిందితుడి అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో



గంజాయిని విక్రయించేందుకు ప్రయత్నించిన నిందితున్ని సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్, అబిడ్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుని నుంచి 2.8కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో డీసీపీ రాధాకిషన్‌రావు వివరాలను వెల్లడించారు. అబిడ్స్‌కు చెందిన ముస్తాపూర్ ప్రశాంత్ పానీపూరీ బండీని నడిపిస్తున్నాడు. సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్న నిందితుడు ధూల్‌పేట్‌కు చెందిన గంజాయి స్మగ్లర్ యశ్వంత్‌ను పరిచయం చేసుకున్నాడు. అతనికి రూ.25వేలు చెల్లించి కిలో గంజాయిని కొనుగోలు చేశాడు. దాన్ని రూ.45వేలకు విక్రయించేందుకు అబిడ్స్‌లోని రామకృష్ణా సినిమా థియేటర్ వద్దకు వచ్చాడు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు అబిడ్స్ పోలీసులతో కలిసి నిందితున్ని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న యశ్వంత్ కోసం గాలిస్తున్నామని డీసీపీ తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ రఘునాథ్, ఎస్ఐలు ఎస్.సాయి కిరణ్, సీహెచ్ నవీన్ కుమార్‌తోపాటు అబిడ్స్ పోలీసులు పాల్గొన్నారు.



పెద్ద చెర్లపల్లి అంగన్వాడీ స్కూల్‌లో జరిగిన అక్షరాభ్యాసం, అన్న ప్రాసన కార్యక్రమంలో పాల్గొన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్.
నవతెలంగాణ-కాప్రా

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-బాలానగర్



గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందిన ఘటన బాలానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ కె.భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం ఐడీపీఎల్ క్రాస్ రోడ్స్ వద్ద ఓ గుర్తుతెలియని వ్యక్తి (42) జగద్గిరిగుట్ట వైపు రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని కారు వేగంగా వచ్చి ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయింది. స్థానికుల సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది తీవ్ర గాయాలైన వ్యక్తిని అంబులెన్సులో తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి వివరాలు లభ్యం కాలేదని పోలీసులు తెలిపారు. అతను గూడెన్ మెట్ చౌరస్తాలో స్థానికంగా భిక్షాటన చేసుకునే వ్యక్తిగా తెలిసిన సమాచారం మేరకు పోలీసులు భావిస్తున్నారు. బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-కూకట్ పల్లి



కూకట్‌పల్లి గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డివిజన్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని, ఎమ్మెల్యే నిధుల ద్వారా దాదాపు రూ. 34 లక్షలతో కూడిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను అనన్య హాస్పిటల్ నుంచి తూర్పు కమాన్ వరకు చేపట్టడం జరిగిందని తెలిపారు. నాణ్యతలో రాజీ లేకుండా పనులు చేపట్టామని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా సీసీ రోడ్డు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు, ఈ కార్యక్రమంలో ఏ.ఈ శివ ప్రకాష్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బడిబాట..

- ఇంటింటికి తిరుగుతు టీచర్లు కరపత్రాల పంపిణీ
- జిల్లా వ్యాప్తంగా694 ప్రభుత్వ పాఠశాలలు
- ఈ డ్రైవ్‌లో 3 వేలకుపైగా నూతన విద్యార్థుచేరిక

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపే లక్ష్యంగా చేపట్టిన ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం హైదరాబాద్ జిల్లాలో ఈనెల 3న ప్రారంభమైన విషయం విదితమే. వారం రోజుల పాటు నిర్వహించే స్పెషల్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా ఈనెల 9వ తేదీ వరకు విద్యార్థులతో ర్యాలీలు, కరపత్రాలు పంపిణీ చేపట్టి అడ్మిషన్లు పెంపునకు కృషి చేయాలి. ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి చదువుకుంటే వచ్చే ఫలితాలను వివరించాలి. దాంతో పాటు ప్రభుత్వ బడుల్లో చదువుకుని ప్రభుత్వం నుంచి అమలయ్యే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పి... బడిబయట ఉన్న పిల్లలందరినీ బడిలో చేర్పించాలి. జిల్లావ్యాప్తంగా అయిదు రోజులుగా బడిబాట కార్యక్రమాన్ని మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బృందాల వారిగా ఏర్పడి ఎంతో ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు.

హైదరాబాద్ జిల్లాలో మొత్తం 16 మండలాలు ఉండగా.. వీటి పరిధిలో మొత్తం 694 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఈ ప్రభుత్వ పాఠశాలల పరిధిలో సంబంధిత ఉపాధ్యాయులు ఉదయం 7 నుంచి 11 గంటల వరకు బడిబాట నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా నేరుగా, అంగన్‌వాడీ, ప్రయివేట్ స్కూళ్ల నుంచి దాదాపు 3,351 మంది నూతన విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ జరిగింది. ఇందులో ఫస్ట్ క్లాస్‌లో 1,761 మంది పిల్లలు చేరగా.. సెకండ్ క్లాస్ నుంచి పదో తరగతి వరకు 1,590 మంది అడ్మిషన్ తీసుకున్నారు. బుధవారం నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, ఎస్ఎంసీ చైర్మెన్లు, సభ్యులు, పూర్వ విద్యార్థులతో కలిసి బడిబాట నిర్వహిస్తున్నారు.

మన బస్తీ-మన బడి స్కూళ్ల వైపు తల్లిదండ్రుల ఆసక్తి..

ఇదిలావుంటే నగరంలోని అన్ని మండలాలకు చెందిన డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఐవోఎస్‌లు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, టీచర్లు బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి సర్వే చేపడుతున్నారు. విద్యార్థులతో కలిసి వారు నడుస్తున్నారు. ఈ సర్వేలో భాగంగా బడుల్లోని సదుపాయాలు, ఉచితంగా అందించే ప్రయోజనాలు, బోధన తీరు, డిజిటల్ తరగతులు వంటి వాటిని తల్లిదండ్రులకు వివరించారు. కొత్తగా చేరే వారి వివరాలను తల్లిదండ్రుల నుంచి తీసుకున్నారు. మన బస్తీ-మన బడి కార్యక్రమం కింద అభివృద్ధి పనులకు ఎంపికైన పాఠశాలల్లో పిల్లలను చేర్పడానికి తల్లిదండ్రుల నుంచి సానుకూల స్పందన వచ్చింది. సదుపాయాలను వివరించడంతో వారు ముందుకొస్తున్నారు. అంబర్‌పేట్, హిమాయత్‌నగర్ మండలాల్లో 45 ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల పరిధిలో డిప్యూటీ ఈవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ బడుల విశిష్టత గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఇక బడిబాటలో భాగంగా జీపీఎస్ కాలాడేరాలో అడ్మిషన్లు చేపట్టామని ప్రిన్సిపాల్ మందాడి వెంకట్ రెడ్డి తెలిపారు. మేకలమండి హెడ్‌మాస్టర్ మల్లికార్జున్ రెడ్డి, టీచర్లు మహేష్, పరుశురాంతో కలిసి ముషీరాబాద్ మండలం బాపూజీనగర్‌లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

షెడ్యూల్ ఇలా..

ప్రభుత్వ బడులను బలోపేతం చేయడం, అడ్మిషన్ల సంఖ్యను గణనీయంగా పెంచడమే లక్ష్యంగా జూన్ 3 నుంచి 9వ తారీఖులోపు ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు బడిబాటలో భాగంగా ఇంటింటి సర్వేతో పాటు ర్యాలీలు, కరపత్రాలు పంచుతారు. రోజువారి బడిబాట వివరాలను హెడ్‌మాస్టర్ల నుంచి మండల విద్యాధికారి ద్వారా జిల్లా ఆఫీస్‌కు సమాచారం చేరవేస్తారు. అనంతరం 12న మన బస్తీ-మన బడి, 13 తొలిమెట్టు, 14న సామూహిక అక్షరాభ్యాసం, 15న ప్రత్యేక అవసరాలు, బడి బయట విద్యార్థుల నమోదు, 16న ఇంగ్లీష్ మీడియంపై అవగాహన, 17న బాలికల విద్య, గైడెన్స్ వంటివి నిర్వహిస్తారు.

ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను అరెస్టు చేయాలి

- సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మహిళ రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను అరెస్టు చేసి దర్యాప్తు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మహిళా రెజ్లర్ల ఆందోళనకు మద్దతుగా సీఐటీయూ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుంచి సాగర్ హోటల్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి గోల్డ్ మెడల్స్ తీసుకొచ్చి దేశ ప్రతిష్టను ప్రపంచానికి చాటిన మహిళ రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపీ బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని, బాధ్యతల నుండి తొలగించి చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. 40 రోజులకు పైగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ప్రజాస్వామ్య యుతంగా రెజ్లర్లు ఉద్యమిస్తున్నారని అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా ప్రధాని మోడీ , క్రీడా శాఖ మంత్రులు కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. మే 28వ మహా పంచాయతీ నిరసనను అడ్డుకోవడమే కాకుండా పోలీసులు లాఠీ చార్జి చేసి మహిళా క్రీడాకారుల పైనే కేసులు బనాయించారన్నారు. అయినా రెజ్లర్లు పోరాటాన్ని పట్టుదలతో కొనసాగిస్తున్నారని తెలిపారు. రేజ్లర్ల పోరాటానికి కార్మిక వర్గం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మహిళా క్రీడా కారుల పట్ల అనుసరిస్తున్న నిర్బంధాన్ని నిరసిస్తూ జూన్ 13న జిల్లా కేంద్రాల్లో నిరసన దీక్షలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ నిర్ణయించిందని చెప్పారు. మేడ్చల్ జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని రెంజర్లు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బి.సత్యం , పి అంజయ్య , ఈ దేవదానం , ఆర్ స్వాతి, కరుణాకర్, తిమ్మప్ప , మల్లారెడ్డి , శ్రీనివాస్ , బాలయ్య , ఆంజనేయులు , దుర్గా , నాయక్ పాల్గొన్నారు.

బాలానగర్‌లో వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ-బాలానగర్



సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని ఓ వ్యక్తి దారుణ హత్యకు గురికావడం సంచలనం రేపింది. నర్సాపూర్ చౌరస్తాలోని చిత్తారమ్మ బస్తీలో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వెనకాల ఉన్న నిర్మానుష్య ప్రదేశంలో ఓ వ్యక్తి మృతి చెంది కనిపించాడు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బండరాయితో అతని తలపై బాది హత్య చేశారని తెలుస్తోంది. బుధవారం సెక్యూరిటీ గార్డు దాదాపు 11.20 సమయంలో ప్లాట్ నెం.48లోకి మూత్రవిసర్జనకు వెళ్లిన సమయంలో నిర్మానుష్య ప్రదేశంలోని వేప చెట్టు వద్ద ఓ వ్యక్తి పడి ఉండడం గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. ఈ మేరకు బాలానగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. సీఐ కె. భాస్కర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్‌ను నియమించాలి

- కర్క నాగరాజు

నవతెలంగాణ-కూకట్ పల్లి



రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్, సభ్యులను వెంటనే నియమించాలని డా.బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి, కర్క నాగరాజు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 2018లో చైర్మెన్‌గా ఎర్రోళ్ల శ్రీని వాస్‌ను ఐదుగురు సభ్యులతో కమిషన్‌ను ప్రభుత్వం మూడు సంవత్సరాల కాలపరిమితి తో నియమించిందన్నారు. 2021 ఫిబ్రవరికి వాళ్ళ పదవి కాలం పూర్తయిందన్నారు. అయితే రెండు సంవత్సరాల నుంచి కమిషన్ చైర్మెన్, సభ్యుల నియామకం లేకపోవడం వల్ల దళితుల సమస్యలు ఫైల్స్‌ల రూపంలో పోలీస్ స్టేషన్‌లో పేరుకపోతున్నాయని తెలిపారు. రోజు రోజుకు దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా సెక్షన్ 6, ఎస్సీ, ఎస్టీ కమిషన్ 2003 యాక్ట్ 9 ప్రకారంగా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కమిషన్ చైర్మెన్‌తో పాటు సభ్యులను దళితుల సమస్యలపై అవగాహనతో వివిధ సంఘాలలో పనిచేస్తున్న వారిని నియమి ంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహంతో పాటు, రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు, పంజాగుట్ట అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ చేసినందుకు గాను అంబేద్కర్ నేషనల్ ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ తరపున కేసీఆర్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని అన్నారు.

సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజా ప్రతి నిధులు, వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయ కులు బుధవారం ఎమ్మెల్యే కే.వివేకానంద్‌ని ఆయన నివాసం వద్ద కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు , శుభకార్యాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. సమ స్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికా రులతో ఫోన్లో మాట్లాడారు. వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కండక్టర్ల ఫోటోలు ప్రచురించడం సరైంది కాదు

నవతెలంగాణ- మేడ్చల్



మేడ్చల్ ఆర్టీసీ డిపోలో కండక్టర్లుగా పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది పై డే పాసులు అత్యల్పంగా విక్రయిస్తున్నారనే కారణంతో వారి పేర్లు,ఫోటోలు ఫ్లెక్సీ పై ముద్రించి ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్ని స్తున్నారు. ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి సంస్థ లాభ పేక్షనే కాకుండా వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించకుండ ఉండాలని పలువురు కోరుతున్నారు. ఇదే విషయమై డిపో మేనేజర్ సుధాకర్ రెడ్డిని మీడియా ప్రతినిధులు ఫోన్‌లో వివరణ కోరే ప్రయత్నం చేయగా వారి మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని తెలిసింది.

ఫతేనగర్ డివిజన్‌లో శరవేగంగా అభివృద్ధి పనులు



- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని న్యూ గౌతమ్ నగర్‌లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను బుధవారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జీహెచ్ఎంసీ ఏఈ పవన్, స్థానిక సంక్షేమ సంఘం నాయకులతో కలసి పర్యవేక్షించారు. కాలనీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేసిన స్థానికులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ధన్యవాదాలు తెలుపుతూ కార్పొరేటర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనతో పాటు అభివృద్ధి కోసం నిర్విరామంగా కృషి చేస్తూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారంతో కోట్ల రూపాయల వ్యయంతో ఫతేనగర్ డివిజన్‌లో శర వేగంగా అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాలను దృష్టిలో ఉంచుకుని, రాబోవు ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యేను అటు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బలపర చవలసిందిగా కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో అల్లాహ బగ్గాష్, అంజయ్య, పంతులు, మహమ్మద్ అలీ, రెడ్డి, చింటు తదితరులు పాల్గొన్నారు.

విశ్వ విద్యాలయాల ప్రతిష్టను దిగజార్చడం భాధకరం



- జేఎన్టీయూహెచ్ విద్యార్థులు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కొంత మంది వ్యక్తులు కళాశాలల యజమాన్యాలతో కుమ్మక్కై విశ్వ విద్యాలయాల ప్రతిష్టను దిగజార్చడం భాధకరమని జేఎన్టీయూహెచ్ విద్యార్థులు అన్నారు. బుధవారం జేఎన్టీయూహెచ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జువ్వాజి దిలీప్ సాహు మాట్లాడుతూ ఓయూ జేఏసీ, టీఎస్ జేఏసీ పేరు మీద ప్రభుత్వ విశ్వ విద్యాలయాల ప్రతిష్టను దిగజార్చడం భాధకరమన్నారు. కొంత మంది కళాశాలల యజమాన్యాలు విద్యార్థి నాయకులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. కిట్స్ కోదాడ ఇంజనీరింగ్ కళాశాల ఒక్కటే కాదు... ఏ కళాశాల అయిన తప్పుడు పత్రాలు ఇచ్చినచో వారికి అనుమతులు జేఎన్టీయూహెచ్ ఉన్నతాధికారులు ఇవ్వరన్నారు. కళాశాల యజమాన్యం తప్పుడు పత్రాలిచ్చినట్టుగా ఆధారాలుంటే ఆయా విద్యార్థి నాయకులు జేఎన్టీయూహెచ్ దష్టికి , ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చి ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఓయూ జేఏసీ నాయకులు ముందుగా ఓయూ అభివృద్ధి గురించి ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సాయి వర్షిత్, రేవంత్, పవన్, శివకష్ణ, బ్రహ్మం, దినేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

సూరారం డివిజన్‌లో మాజీ ఎమ్మెల్యే పాదయాత్ర

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ గోస - శ్రీశైలం అన్న భరోసా కార్యక్రమంలో భాగంగా బుధవారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ సూరారం 129 డివిజన్ లోని రాజీవ్ గాంధీ నగర్, శివాలయ నగర్‌లలో స్థానిక బీజేపీ నాయకులతో కలిసి పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బస్తీలలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దళిత బంధు పేరిట దళితులను మోసం చేసినట్టే , బీసీ రుణాలు పేరిట బీసీలను మోసం చేసేందుకు కేసీఆర్ సిద్ధమయ్యాడని ఆరోపించారు. గతంలో బీసీ రుణాలకు వచ్చిన ఐదు లక్షల దరఖాస్తులు ఏమయ్యాయి అనిప్రశ్నించారు. డివిజన్ అధ్యక్షుడు దుర్యోధన రావు, డివిజన్ ఇన్‌చార్జ్ రాజిరెడ్డి, డివిజన్ నాయకులు చండీ శ్రీనివాస్ బావిగడ్డ రవి, పత్తి రఘుపతి , కూన రఘు గౌడ్ , సురేష్ గౌడ్ , వారాల మహేష్ , నాగరాజు ,పద్మ, సైదులు, దీపక్ , అంబేకర్, వెంకటేష్ గౌడ్ , రవీందర్ గౌడ్ , శంకర్ గౌడ్ , శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

13న సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు

- సీఐటీయూ కూకట్ పల్లి మండల కార్యదర్శి కే. కృష్ణ నాయక్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మహిళా రెజ్లర్ల పైన లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని సీఐటీయూ కూకట్‌పల్లి మండల కార్యదర్శి కే కష్ణ నాయక్ డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీ బీసీ డబ్ల్యూ అడ్డా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలని మహిళా క్రీడాకారుల పోరాటం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం వారిపై నిర్బంధ కాండను ప్రయోగిస్తున్నదన్నారు. ఈ నిర్బంధాన్ని నిరసిస్తూ జూన్ 13న జిల్లా కేంద్రాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన దీక్షలు జయప్రదం చేయాలనికోరారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ పోరాటానికి మద్దతుగా దేశ వ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ నాయకులు నరసింహ, లాల్ అహ్మద్, శ్రీను పాల్గొన్నారు.

ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే శిక్షించాలి

బాచుపల్లి మండలం ప్రగతి నగర్, జేఎన్‌టీయూ ఆటో స్టాండ్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్ల కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ భారత రెజ్లర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను తక్షణమే పదవి నుంచి తొలగించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.శంకర్, ఆటో యూనియన్ అధ్యక్షుడు బాబు నాయక్, ఉపాధ్యక్షులు మహేష్ రెడ్డి, నాయకులు సింగోటి, భాస్కర్, చాంద్, లతీఫ్, నర్సిమ, వరదా రెడ్డి, మహేందర్, కృష్ణ, బిక్క లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా శ్రీ అమ్మవారి విగ్రహ పున:ప్రతిష్టాపన

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్ పల్లి జోనల్ కార్యాలయం అవరణంలో నిర్మించిన శ్రీ విజయదుర్గ అమ్మ వారి విగ్రహ పున:ప్రతిష్ఠపాన కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , కూకట్ పల్లి జోనల్ కమిషనర్ వి.మమత, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ గోవర్ధన్ బీఆర్ఎస్ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , బీఆర్ఎస్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు పాల్గొన్నారు.




తొలి రోజు ఆసీస్‌దే!

ఐసీసీ అల్టిమేట్ టెస్టులో ఆస్ట్రేలియా శుభారంభం!. తొలి రోజు ఆటలో కంగారూలు ఆకట్టుకునే ప్రదర్శన చేశారు. ట్రావిశ్ హెడ్ ధనాధన్ అజేయ సెంచరీతో కదం తొక్కగా.. స్టీవ్ స్మిత్ సహజ శైలిలో రెచ్చిపోయాడు. ట్రావిశ్ హెడ్, స్టీవ్ స్మిత్ నాల్గో వికెట్‌కు అజేయంగా 251 పరుగులు జోడించటంతో ఆస్ట్రేలియా భారీ స్కోరు దిశగా సాగుతోంది. భారత పేసర్లలో సిరాజ్, షమి, శార్దుల్ వికెట్ తీసుకున్నారు.

- ట్రావిశ్ హెడ్ అజేయ శతకం
- స్టీవ్ స్మిత్ అజేయ అర్థ సెంచరీ
- ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 327/3

నవతెలంగాణ-కెన్నింగ్టన్



ట్రావిశ్ హెడ్ (146 బ్యాటింగ్, 156 బంతుల్లో 22 ఫోర్లు, 1 సిక్స్), స్టీవ్ స్మిత్ (95 బ్యాటింగ్, 227 బంతుల్లో 14 ఫోర్లు) కదం తొక్కారు. ట్రావిశ్ హెడ్ అజేయ సెంచరీ, స్మిత్ అజేయ అర్థ శతకంతో రాణించటంతో ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ తొలి రోజు ఆటలో ఆస్ట్రేలియా ఆధిపత్యం చెలాయించింది. 85 ఓవర్లలో 3 వికెట్లకు 327 పరుగులు చేసిన ఆస్ట్రేలియా.. భారీ స్కోరు దిశగా సాగుతోంది. ట్రావిశ్ హెడ్, స్టీవ్ స్మిత్‌లు నాల్గో వికెట్‌కు అజేయంగా 251 పరుగులు జోడించారు. డెవిడ్ వార్నర్ (43, 60 బంతుల్లో 8 ఫోర్లు), మార్నస్ లబుషేన్ (26, 62 బంతుల్లో 3 ఫోర్లు) రాణించారు. భారత బౌలర్లలో మహ్మద్ షమి (1/77), మహ్మద్ సిరాజ్ (1/67), శార్దుల్ ఠాకూర్ (1/75) వికెట్లు తీసుకున్నారు.

మంచి ఆరంభం!

టాస్ నెగ్గిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పచ్చిక పిచ్‌పై వికెట్ల వేటకు సిద్ధమైన రోహిత్‌సేనకు ఉదయం సెషన్లో రెండు వికెట్లు దక్కాయి. ఓపెనర్లు డెవిడ్ వార్నర్ (43), ఉస్మాన్ ఖవాజ (0) వికెట్లతో తొలి సెషన్లో భారత్ మంచి ఆరంభం దక్కించుకుంది. ఇన్నింగ్స్ నాల్గో ఓవర్లోనే మహ్మద్ సిరాజ్ ఓవర్లో ఉస్మాన్ ఖవాజ డకౌట్‌గా నిష్క్రమించగా.. ప్రమాదకర డెవిడ్ వార్నర్‌ను శార్దుల్ సాగనంపాడు. మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్ మరో వికెట్ పడకుండా జాగ్రత్త వహించారు. తొలి సెషన్లో 23 ఓవర్లలో ఆస్ట్రేలియా 73 పరుగులు చేసింది.

లబుషేన్ అవుటైనా..

లంచ్ విరామం అనంతరం మహ్మద్ షమి మెరుపు బంతితో మార్నస్ లబుషేన్ (26) ఇన్నింగ్స్‌కు తెరదించాడు. 76 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియా ఒత్తిడిలో పడింది. ఈ దశలో స్టీవ్ స్మిత్‌తో జతకట్టిన ట్రావిశ్ హెడ్ ఇన్నింగ్స్ గమనాన్ని మార్చివేశాడు. వచ్చీ రాగానే బౌండరీలు రాబట్టిన హెడ్.. బౌలర్లపై ఎదురుదాడి చేశాడు. హెడ్ దూకుడుతో ఈ సెషన్లో ఆసీస్ వేగంగా పరుగులు రాబట్టింది. తొమ్మిది ఫోర్లతో 60 బంతుల్లోనే హెడ్ అర్థ సెంచరీ సాధించాడు. టీ విరామ సమయానికి ఆస్ట్రేలియా 170/3తో పటిష్ఠంగా కనిపించింది. రెండో సెషన్లో 94 పరుగులు సాధించిన ఆస్ట్రేలియా ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయింది. ఇక్కడే ఆస్ట్రేలియా తొలి రోజు ఆధిపత్యం దిశగా అడుగులు వేసింది.

ఇద్దరు దంచేశారు : మూడో సెషన్లో ట్రావిశ్ హెడ్, స్టీవ్ స్మిత్ అదరగొట్టారు. బంతి పాత బడటంతో మరింత దూకుడుగా ఆడారు. స్మిత్, హెడ్‌ను కట్టడి చేసేందుకు భారత బౌలర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఏడు ఫోర్లతో 144 బంతుల్లో స్మీవ్ స్మిత్ అర్థ సెంచరీ నమోదు చేశాడు. 14 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 106 బంతుల్లోనే ట్రావిశ్ హెడ్ శతకం సాధించాడు. క్రీజులో కుదురుకున్న హెడ్ బౌండరీ బాదేందుకు ఏ అవకాశాన్ని వదులుకోలేదు. దీంతో పరుగుల ప్రవాహం ఆగలేదు. ఈ సెషన్లో ఆస్ట్రేలియా 157 పరుగులు పిండుకుని.. ఒక్క వికెట్ సైతం కోల్పోలేదు.

స్కోరు వివరాలు :

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : డెవిడ్ వార్నర్ (సి) భరత్ (బి) శార్దుల్ 43, ఉస్మాన్ ఖవాజ (సి) భరత్ (బి) సిరాజ్ 0, మార్నస్ లబుషేన్ (బి) షమి 26, స్టీవ్ స్మిత్ నాటౌట్ 95, ట్రావిశ్ హెడ్ నాటౌట్ 146, ఎక్స్‌ట్రాలు : 17, **మొత్తం : (85 ఓవర్లలో 3 వికెట్లకు) 327.**

వికెట్ల పతనం : 1-2, 2-71, 3-76.

బౌలింగ్ : మహ్మద్ షమి 20-3-77-1, మహ్మద్ సిరాజ్ 19-4-67-1, ఉమేశ్ యాదవ్ 14-4-54-0, శార్దుల్ ఠాకూర్ 18-2-75-1, రవీంద్ర జడేజా 14-0-48-0.



అశ్విన్ అవుట్ : భారత ట్రంప్‌కార్డ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు తుది జట్టులో చోటు దక్కలేదు. ది ఓవల్ పిచ్ చివరి రెండు రోజులు స్పిన్‌కు అనుకూలించే సూచనలు ఉన్నప్పటికీ అశ్విన్‌కు నిరాశ తప్పలేదు. నలుగురు సీమర్లు, ఓ స్పిన్నర్‌కు జట్టు మేనేజ్‌మెంట్ ఓటేసింది. ఆసీస్ టాప్ ఆర్డర్‌లో నలుగురు లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు ఉండటంతో అశ్విన్‌ను తీసుకుంటారని అంచనా వేశారు. ది ఓవల్ పిచ్ రెండు రోజుల్లో కాస్త పొడిగా మారే అవకాశం ఉందని, ఆ పరిస్థితుల్లో అశ్విన్ గొప్పగా ఉపయోగపడేవాడని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడ్డారు!. అజింక్య రహానె నేరుగా తుది జట్టులోకి రాగా.. వికెట్‌కీపర్ బ్యాటర్ తెలుగు తేజం శ్రీకర్ భరత్ చోటు దక్కించుకున్నాడు.

సెమీస్‌లో స్వైటెక్

- బీట్రిజ్ మైయతో ఢీకి సిద్ధం
- ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్



పారిస్ (ఫ్రాన్స్)

డిఫెండింగ్ చాంపియన్, టాప్ సీడ్ ఇగా స్వైటెక్ (పోలాండ్) ఫ్రెంచ్ ఓపెన్ సెమీఫైనల్లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో అమెరికా యువ సంచలనం కోకో గాఫ్‌పై వరుస సెట్లలో విజయం సాధించిన ఇగా స్వైటెక్ టైటిల్ దిశగా మరో అడుగు ముందుకేసింది. బ్రెజిల్ భామ బీట్రిజ్ హదాద్ మైయ కెరీర్ తొలి గ్రాండ్‌స్లామ్ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. 1968 తర్వాత ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్న తొలి బ్రెజిల్ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించిన బీట్రిజ్.. క్వార్టర్స్‌లో ఓన్స్ జాబెర్ (ట్యూనిషియ)పై మూడు సెట్ల మ్యాచ్‌లో మెరుపు విజయంతో ఓపెన్ శకంలో ఫ్రెంచ్ ఓపెన్‌లో సెమీఫైనల్‌కు చేరుకున్న తొలి బ్రెజిల్ క్రీడాకారిణిగా నిలిచింది. నేడు జరిగే మహిళల సింగిల్స్ సెమీఫైనల్స్‌లో ఇగా స్వైటెక్‌తో బీట్రిజ్ హదాద్ మైయ..కరోలినా ముచోవతో సబలెంక తలపడనున్నారు.



స్వైటెక్ ఎదురేదీ?

టైటిల్ ఫేవరేట్ ఇగా స్వైటెక్‌కు ఎదురు లేదు!. క్వార్టర్స్‌లో కోకో గాఫ్ సైతం ఆమెకు పోటీ ఇవ్వలేదు. 6-4, 6-2తో స్వైటెక్ అలవోక విజయం సాధించింది. నాలుగు బ్రేక్ పాయింట్లు సాధించిన స్వైటెక్.. పాయింట్ల పరంగా 60-41తో పైచేయి సాధించింది. స్వైటెక్ 19 విన్నర్లు కొట్టగా.. గాఫ్ 13 విన్నర్లు మాత్రమే కొట్టింది. 23 అనవసర తప్పిదాలు చేసిన కోకో గాఫ్.. సెమీస్ బెర్త్‌ను స్వైటెక్‌కు కోల్పోయింది. బ్రెజిల్ స్టార్ బీట్రిజ్ హదాద్ మైయ జోరు కొనసాగుతుంది. ట్యూనిషియ అమ్మాయి ఓన్స్ జాబెర్‌పై మైయ మూడు సెట్ల మ్యాచ్‌లో నెగ్గింది. 149 నిమిషాల ఉత్కంఠ క్వార్టర్స్‌లో బీట్రిజ్ 28 విన్నర్లే కొట్టగా.. జాబెర్ ఏకంగా 38 విన్నర్లు సాధించింది. ఇక పాయింట్ల పరంగా జాబెర్, బీట్రిజ్ 107-107తో సమవుజ్జీలుగా నిలిచారు. బీట్రిజ్ ఆరు బ్రేక్ పాయింట్లు సాధించగా.. జాబెర్ నాలుగు బ్రేక్ పాయింట్లే సాధించింది. బీట్రిజ్ 16 గేములు గెలుపొందగా.. జాబెర్ 13 సొంతం చేసుకుంది. 3-6, 7-6(7-5), 6-1తో ఓన్స్ జాబెర్‌పై బీట్రిజ్ హదాద్ మైయ చిరస్మరణీయ విజయం నమోదు చేసింది.

డబుల్ నిరాశ

- సాత్విక్, చిరాగ్ జోడీ ఓటమి
- గాయత్రి, ట్రెసా జంట సైతం
- సింగపూర్ ఓపెన్ 2023





సింగపూర్ : సింగపూర్ ఓపెన్‌లో భారత్‌కు డబుల్ నిరాశ ఎదురైంది. పురుషుల డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి తొలి రౌండ్లో అనూహ్య పరాజయం చెందగా.. మహిళల డబుల్స్‌లో యువ జంట పుల్లెల గాయత్రి, ట్రెసా జాలి సైతం అదే దారిలో నడిచారు. 68 నిమిషాల ఆరంభ పోరులో జపాన్ షట్లర్ల చేతిలో సాత్విక్, చిరాగ్ ఓటమి చెందారు. 18-21 , 21-14, 18-21తో మనోళ్లు మూడు గేముల్లో పోరాడి ఓడారు. ఐదో సీడ్ సాత్విక్, చిరాగ్ తొలి గేమ్‌ను చివర్లో జారవిడిచారు. రెండో గేమ్‌లో ఏకపక్ష విజయం నమోదు చేసి, మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లారు. మూడో గేమ్‌లో మనోళ్లు ఆఖరు వరకు రేసులో నిలిచినా..16-16 తర్వాత లయ తప్పారు. జపాన్ జోడీ అకిరా, సంయిటో ప్రీ క్వార్టర్స్‌కు చేరుకున్నారు. మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి, ట్రెసా జాలి సైతం మూడు గేముల మ్యాచ్‌లో పోరాడారు. 14-21, 21-18, 19-21తో హాంగ్‌కాంగ్ షట్లర్ల చేతిలో భంగపడ్డారు. 66 నిమిషాలు సాగిన మ్యాచ్‌లో రెండో గేమ్‌ను గెల్చుకున్న గాయత్రి, ట్రెసా.. మూడో గేమ్‌లోనూ మెప్పించారు. 18-18 వరకు సమవుజ్జీగా నిలిచారు. కానీ చివర్లో వరుస పాయింట్లు సాధించిన హాంగ్‌కాంగ్ జోడీ టోర్నీలో ముందంజ వేసింది.

సార్థక్‌కు టీటీ టైటిల్

జాతీయ టేబుల్ టెన్నిస్ టోర్నీ



హైదరాబాద్ : జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నీ అండర్-15 బాయ్స్ విభాగంలో సార్థక్ ఆర్య (పిఎస్‌పిబి) చాంపియన్‌గా నిలిచాడు. బుధవారం జరిగిన ఫైనల్లో కర్ణాటక ఆటగాడు దినేశ్‌పై 3-0తో గెలుపొందిన సార్థక్ టైటిల్ సొంతం చేసుకుంది. 11-9, 11-7, 11-9తో వరుస సెట్లలోనే సార్థక్ ఆర్య విజయం సాధించాడు. అండర్-15 గర్ల్స్ విభాగంలో సిండ్రెల్లా దాస్ (పశ్చిమ బెంగాల్) విజేతగా నిలిచింది. టైటిల్ పోరులో 12-10, 11-9, 11-7తో హాసిని (తమిళనాడు)పై సిండ్రెల్లా దాస్ వరుస సెట్లలోనే గెలుపొందింది. ఇక అండర్-19 బాయ్స్ విభాగంలో తెలంగాణ ఆటగాడు మెహ్రా క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్నాడు. అవిరూప్ చక్రవర్తి (పశ్చిమ బెంగాల్)పై 11-7, 11-7, 11-8తో మెహ్రా గెలుపొందాడు.

నేటి నుంచి ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్



జైపూర్ : క్రీడాభిమానుల ముందుకు మరో కొత్త లీగ్ వచ్చేసింది. హ్యాండ్‌బాల్ క్రీడలో ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ నేటి నుంచి ఆరంభం కానుంది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ ఇండోర్‌స్టేడియం వేదికగా జూన్ 8-25 వరకు జరుగనున్న తొలి పీహెచ్‌ఎల్ లీగ్‌లో ఆరు జట్లు పోటీపడుతున్నాయి. తెలుగు టాలన్స్, రాజస్థాన్ పాట్రియట్స్, గోల్డెన్ ఈగల్స్ ఉత్తరప్రదేశ్, గార్విట్ గుజరాత్, మహారాష్ట్ర ఐరన్‌మ్యాన్, ఢిల్లీ పాంజెర్స్‌లు ఆరంభ సీజన్‌లో టైటిల్ వేటలో బరిలోకి దిగుతున్నాయి. నేడు తొలి మ్యాచ్‌లో రాజస్థాన్, మహారాష్ట్ర జట్లు తలపడనున్నాయి. తెలుగు టాలన్స్ సైతం నేడు గుజరాత్‌తో మ్యాచ్‌లో వేట షురూ చేయనుంది. పిహెచ్‌ఎల్ విజేతకు రూ.11 లక్షలు, రన్నరప్‌కు రూ.5 లక్షలు నగదు బహుమతి అందించనున్నారు. బుధవారం జైపూర్‌లో జరిగిన ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆరు జట్ల కెప్టెన్లు, పిహెచ్‌ఎల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

నవచిత్రం

భారీ సెట్‌లో పాట..


కీర్తి సురేష్, చిరంజీవి, తమన్నా

చిరంజీవి, మెహర్ రమేష్ కాంబినేషన్‌లో వస్తున్న తొలి చిత్రం 'భోళా శంకర్' మ్యూజికల్ ప్రమోషన్లు ఇటీవలే మొదటి పాట 'భోళా మానియా'తో ప్రారంభమయ్యాయి. ఈ పాటకు అద్భుతమైన స్పందన వచ్చింది. మహతి స్వర సాగర్ ఫుట్ టాపింగ్ మాస్ నెంబర్‌ను స్కోర్ చేశారు. ఈ పాటలో చిరంజీవి స్టెప్పులు చూడటానికి కన్నుల పండగలా ఉన్నాయి. రామబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో చిరంజీవి, తమన్నా భాటియా, కీర్తి సురేష్, ఇతర నటీనటులందరిపై ఓ డ్యాన్స్ నెంబర్‌ని శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో షూట్ చేస్తున్నారు. ఈ పాటకి కూడా మహతి అద్భుతమైన మ్యూజిక్ అందించారు. ఈ డ్యాన్స్ నెంబర్‌ను మేకర్స్ ఎక్స్‌ట్రార్డినరిగా చిత్రీకరిస్తున్నారు. అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో తమన్నా కథానాయికగా నటిస్తుండగా, చిరంజీవి సిస్టర్‌గా కీర్తి సురేష్ కనిపించనుంది. సుశాంత్ ఈ సినిమాలో లవర్ బాయ్ పాత్రలో కనిపించనున్నారు. ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కానుంది అని చిత్ర బృందం తెలిపింది. రఘు బాబు, మురళీ శర్మ, రవిశంకర్, వెన్నెల కిషోర్, తులసి, సురేఖా వాణి, శ్రీ ముఖి, హైపర్ ఆది, వైవా హర్ష, ప్రదీప్, అనీ, బిత్తిరి సత్తి, సత్య, గెటప్ శ్రీను, వేణు టిల్లు, తాగుబోతు రమేష్, రష్మీ గౌతమ్, ఉత్తేజ్, వీర్, షావర్ అలీ, తరుణ్ అరోరా తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి డీవోపీ: డడ్లీ, ఎడిటర్: మార్తాండ్ కె వెంకటేష్, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, కథా పర్యవేక్షణ: సత్యానంద్, డైలాగ్స్: తిరుపతి మామిడాల, ఫైట్ మాస్టర్స్: రామ్-లక్ష్మణ్, దిలీప్ సుబ్బరాయన్, కాచే కంపాక్డీ, లిరిక్స్: రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్, శ్రీమణి, సిరాశ్రీ.

టక్కర్ విజయం ఖాయం..


సిద్ధార్థ్

హీరో సిద్ధార్థ్ నటించిన లేటెస్ట్ మూవీ 'టక్కర్'. ఈ చిత్రానికి కార్తీక్ జి. క్రిష్ దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాలో దివ్యాంశ కౌశిక్ కథానాయికగా నటించింది. ఈనెల 9న తెలుగు, తమిళ భాషల్లో భారీస్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో కథానాయకుడు సిద్ధార్థ్ మీడియాతో సంభాషించారు.

ఆద్యంతం ఘర్షణమయం

ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే ఘర్షణ చుట్టూ సినిమా తిరుగుతుంది. ఈ చిత్రంలో హీరో-హీరోయిన్ మధ్య ఘర్షణ, హీరో-విలన్ మధ్య ఘర్షణ, అహం, లింగం, వయస్సు, డబ్బు ఇలా అనేక ఘర్షణలు ఉంటాయి. హీరో హీరోయిన్ల మధ్య రిలేషన్ షిప్ లో చాలా షేడ్స్ ఉంటాయి. డబ్బు సంపాదించాలనే కోరికతో, హీరోని కిడ్నాపర్‌గా మారేలా పరిస్థితులు ప్రభావితం చేస్తాయి. నిరాశ అతని లక్ష్యాలను నిర్దాక్షిణ్యంగా కొనసాగించేలా చేస్తుంది. కొడుకు, తల్లి మధ్య సాగే కీలకమైన డైలాగ్ సినిమా సారాంశాన్ని తెలుపుతుంది. హీరో నగరానికి రాగానే దిగజారిపోతున్న పరిస్థితులను చూస్తాడు. పాత్ర తీరు, పరిస్థితుల కారణంగా గూండాలతో పోరాడతాడు.

నా మనస్తత్వాన్ని ప్రతిబింబించే సినిమా

ఈ తరంలో డబ్బు సంపాదించాలనే ఆశ ఎక్కువగా కనిపిస్తోంది. సెలబ్రిటీల విపరీత సంపాదన అందరికీ తెలిసిందే. అయితే, నేను పెరిగిన విధానం డబ్బు కంటే ఆనందానికి ప్రాధాన్యత ఇవ్వాలనే నమ్మకాన్ని నాలో కలిగించింది. నేను సాధారణ విషయాలలో ఆనందం, సంతృప్తిని పొందగలను అలాగే నేను కోరుకున్నప్పుడల్లా ప్రశాంతంగా నిద్రపోగలను. కాలేజీ రోజుల్లో నాటి పాత దుస్తులనే ఇప్పటికీ ధరిస్తున్నాను. ఇదే మనస్తత్వం 'టక్కర్'లో పోషించిన పాత్రలో ప్రతిబింబిస్తుంది. ఇందులో సరికొత్త లుక్‌కి కారణం మా చిత్ర దర్శకుడు కార్తీక్ క్రిష్. నటుడిగా నన్ను నేను మరిచిపోయి, ఆ పాత్రలో లీనమై, పూర్తి న్యాయం చేశానని అనుకుంటున్నాను. నా పాత్ర మిమ్మల్ని కూడా బాగా ఎంటర్‌టైన్ చేస్తుందని ఆశిస్తున్నాను.

ఇలాంటి ప్రేక్షకులు అరుదు..

ఇతర భాషల పరిశ్రమలతో పోలిస్తే తెలుగు సినిమా తన ప్రత్యేకతను చాటుకుంటుంది. మన దేశంలో థియేటర్లలో ప్రదర్శించబడే చిత్రాలపై తెలుగు ప్రేక్షకులకు అమితమైన ప్రేమ ఉంటుంది. ఇలాంటి ప్రేక్షకులు, అభిమానులు అరుదుగా ఉంటారు. తెలుగు అభిమానులు నన్ను పక్కింటి అబ్బాయిగా భావించి, నన్ను ఆదరించి ఈ స్థాయికి తీసుకొచ్చారు. తెలుగు బిడ్డగా ఆదరిస్తున్నారు.

ప్రేమ కథలతో విసిగిపోతున్నా

ఒక్కసారి లవ్ స్టోరీలు చేస్తే ఆ జోనర్‌లోనే కొనసాగాలని ఇండస్ట్రీలో ఒక అభిప్రాయం ఉంది. ప్రేమ కథలలో కూడా కొందరు రాబోయే సంవత్సరాల్లోనూ ప్రభావితం చేసేలా చిత్రాలను రూపొందించారు. అయితే, నేను విజయ వంతమైన ప్రేమకథను రూపొందించినట్లయితే, రాబోయే దశాబ్దం వరకు ప్రేమకథలు చేయాల్సిన ప్రమాదం ఉంది (నవ్వుతూ).

ఆ మ్యాజిక్‌ని రీ క్రియేట్ చేయలేం

'టక్కర్' తర్వాత మా సొంత నిర్మాణ సంస్థలో చేస్తున్న 'చిన్నా' సినిమా నా డ్రీమ్‌ప్రాజెక్ట్. ప్రస్తుతం 'ఇండియన్-2', మాధవన్, నయనతారతో 'టెస్ట్' వంటి భిన్న చిత్రాల్లో నటిస్తున్నాను. ఇక అందరూ 'బొమ్మరిల్లు 2' ఎప్పుడొస్తుందని అడుగుతున్నారు. 'బొమ్మరిల్లు' చిత్రానికి ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇందులో చిత్రీకరించబడిన భావోద్వేగాలలోతు సాటిలేనిది. దాని లోతైన ప్రభావాన్ని అధిగమించగల చిత్రాన్ని అందించడం సవాల్‌తో కూడుకున్నది. 'బొమ్మరిల్లు' మ్యాజిక్‌ని సీక్వెల్‌లో రీ క్రియేట్ చేయడం చాలా కష్టమైన పని. కాబట్టి ఇప్పట్లో 'బొమ్మరిల్లు 2' సినిమా ఆలోచన లేదు.

రిలీజ్ డేట్ ఫిక్స్..


వరుణ్ తేజ్

వరుణ్ తేజ్ హీరోగా, ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గాంఢీవధారి అర్జున'. చిత్ర యూనిట్ విదేశాల్లో శరవేగంగా సినిమా షూటింగ్‌ని పూర్తి చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఈ మూవీలో యాక్షన్ సీక్వెన్స్ హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ తెలియజేశారు. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆగస్ట్ 25 భారీ ఎత్తున రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై నిర్మాత బి.వి.ఎస్.ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలకు సంగీతాన్ని అందించిన మిక్కీ జె.మేయర్ ఈ చిత్రానికి సంగీత సారథ్యం వహిస్తున్నారు.

నయా సైన్స్‌ఫిక్షన్ థ్రిల్లర్

సాహస్, దీపికా నటించిన సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ '7:11 పిఎమ్'. చైతు మాదాల దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్ర టీజర్‌ని డైరెక్టర్ గోపీచంద్ మలినేని లాంచ్ చేశారు. 'ఏలియన్ ప్లానెట్ నుంచి మానవులు: ప్రాక్సిమా ఈవీ-12,


దర్శకుడు గోపీచంద్ మలినేనితో '7:11 పిఎమ్' చిత్ర యూనిట్

400 సంవత్సరాలలో భవిష్యత్తులో మానవుల మనుగడకు కీలకమైన సమాధానాల కోసం 'హంసలదీవి' అనే చిన్న ఇండియన్ టౌన్‌కి చేరుకుంటారు. అదే రోజున, టౌన్‌ని నాశనం చేయడానికి కొన్ని పరిణామాలు జరుగుతుంటాయి. హీరో తన చేతిలోని టైమర్‌ను 7:11 పీఎమ్‌లోపు డీయాక్టివేట్ ఏం జరుగుతుందే ఉత్కంఠని టీజర్‌లో చూపించారు. విజువల్స్, కథనం, సాంకేతిక నైపుణ్యంలో ఒక మాస్టర్ పీస్ అన్నట్లుగా టీజర్ గొప్పగా అందర్నీ ఆకట్టుకోవడం ఆనందంగా ఉందని, సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని చిత్ర బృందం తెలిపింది.

మనిషి ఆయుష్షు నేపథ్యంలో..


ప్రశాంత్ కార్తీ

తాను హీరోగా నటిస్తూ, నిర్మించిన 'అనంత' చిత్రానికి సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాల్లోని థియేటర్స్ నుంచి వచ్చే ప్రతి రూపాయి (థియేటర్ ఖర్చులు పోను) ఇటీవల ఒరిస్సాలో ప్రమాదానికి గురైన 'కోరమండల్' ఎక్స్‌ప్రెస్ బాధితుల కుటుంబాల సహాయ నిధికి ఇవ్వనున్నామని ప్రశాంత్ కార్తీ తెలిపారు. గతంలో రామ్‌చరణ్ 'ధృవ', 'చెక్', రాంగోపాల్‌వర్మ 'కొండా' చిత్రాలలో నటించిన ప్రశాంత్ కార్తీ తాజాగా శ్రీనేత్ర క్రియేషన్స్ పతాకంపై 'అనంత' చిత్రాన్ని నిర్మించారు. ఆయన సరసన రిత్తిక చక్రవర్తి నటించగా, అనీష్ కురువిళ్ళ, లయ సింప్సన్, శ్రీనివాస్ జె గడ్డం, రమేష్.కే, అనిల్ కుమార్, కీర్తి ప్రధాన తారాగణం. మధు బాబు దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని ఈ నెల 9న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత, హీరో ప్రశాంత్ కార్తీ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

'రామ్‌చరణ్ నటించిన 'ధృవ' సినిమాలో చేసిన పోలీస్ క్యారెక్టర్ ఆ తరువాత 'చెక్', రాంగోపాల్ వర్మ 'కొండా' సినిమాలో నటించిన నక్సల్యైట్ నాయకుడు ఆర్.కె. పాత్రలు నటుడిగా నాకు మంచి గుర్తింపునిచ్చాయి. దర్శకుడు మధుబాబు చెప్పిన ఈ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లింగ్ కథ నచ్చడంతో ఈ సినిమాను నేనే నిర్మించాలని డిసైడ్ అయ్యాను. సోలో హీరోగా ఇది మొదటి సినిమా. మనిషి ఆయుష్షు నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. 'మనిషి పుట్టిన మరుక్షణం నుంచే ఆ శరీరం మరణం వైపు ప్రయాణం చేస్తుంటుంది' అనే డైలాగ్ సినిమా సోల్ ఏంటో చెబుతుంది. ఇన్వెస్టిగేషన్‌తో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ టచ్ చేస్తూ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంటుంది. ఇలాంటి కంటెంట్ ఇండియన్ సినిమాల్లో ఇప్పటివరకు రాలేదు. రిలీజియన్ మీద ఈ కథ ఉండటంతో సెన్సార్ వారు మొదట అభ్యంతరం వ్యక్తం చేసి, రివిజన్ కమిటీకి పంపారు. తరువాత వారు చూసి ఓకే చెప్పడంతో సెన్సార్ వారు రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా, డిఫరెంట్ పాయింట్స్ టచ్ చేస్తూ చాలా బాగా తీశావని 'యు' సర్టిఫికెట్ ఇచ్చారు. ఇందులో బోల్డ్ కంటెంట్ ఉండదు. సమాజానికి ఉపయోగపడే విధంగా ఉన్న కథ కావడంతో రిస్క్ అయినా ఈ కథను సెలక్ట్ చేసుకొని సినిమా తీశాను. మనతో ఉన్నటువంటి మనిషి మాయమైతే ఆ పెయిన్ ఎలా ఉంటుందో నాకు తెలుసు. అందుకే టాలీవుడ్ తరుపున ఆంధ్రప్రదేశ్, తెలంగాణ థియేటర్స్‌లో వచ్చే కలెక్షన్స్‌లో థియేటర్ ఖర్చులు పోను మిగిలిన ప్రతి రూపాయి ఒరిస్సాలో జరిగిన రైలు దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు సహాయంగా అందిస్తాం. ఇందు కోసమే ఈ సినిమాను ఈనెల 9న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నాం. ఈ సినిమా తరువాత రెండు ప్రాజెక్ట్స్ ఉన్నాయి. వాటికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వాటి వివరాలు త్వరలో తెలియజేస్తాను. దయచేసి అందరూ థియేటర్స్‌లో ఈ సినిమాను రైలు ప్రమాద బాధితుల సహాయ నిధి కోసమైనా చూడాలని కోరుకుంటున్నా. మీ టిక్కెట్ డబ్బులు ఆయా కుటుంబాలకు ఎంతో కొంత సహాయపడాలని ఆశిస్తున్నాను.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

సెన్సెక్స్ మళ్లీ 63వేలకు చేరిక

2023లో తొలిసారి

నేడు ఆర్‌బీఐ సమీక్ష నిర్ణయాల వెల్లడి

ముంబయి : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య పరపతి విధాన సమీక్షాలో వడ్డీ రేట్లు యథాతథంగా ప్రకటించవచ్చనే అంచనాల్లో బుధవారం స్టాక్ మార్కెట్లకు మద్దతు లభించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, ఇన్ఫోసిస్ షేర్ల మద్దతుతో బీఎస్‌ఈ సెన్సెక్స్ 350 పాయింట్లు లేదా 0.56 శాతం పెరిగి 63,143కు చేరింది. ఈ ఏడాదిలో ఈ మార్క్‌ను చేరడం తొలిసారి. ఇంతక్రితం 2022 నవంబర్‌లో 63వేల మైలురాయిని నమోదు చేసినప్పటికీ.. ఆ తర్వాత కొద్ది కాలం సూచీలు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. తాజా సెషన్‌లో ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 127 పాయింట్లు రాణించి 18,726 వద్ద ముగిసింది. మూడు రోజల పాటు సాగుతున్న ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్షా గురువారం (నేటి)తో ముగియనుంది. ద్రవ్యోల్బణం దిగొస్తున్న నేపథ్యంలో ఈ భేటీలో వడ్డీ రేట్ల పెంపు ఉండకపోవచ్చనే అంచనాలు మదుపర్లలో విశ్వాసాన్ని నింపాయని బ్రోకర్లు పేర్కొన్నారు. గత ఏప్రిల్‌లో జరిగిన సమీక్షీలో వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచగా.. అంతక్రితం 2022 మే నుంచి వరుసగా రెపోరేటును 250 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. దీంతో రుణ గ్రహీతలపై అదనంగా 2.5 శాతం వడ్డీ భారం పడింది. తాజా భేటీలోనూ ఉపశమనం లభించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. సెన్సెక్స్-30లో నెస్లే, టాటా స్టీల్, టాటా మోటార్స్ సూచీలు అధికంగా 2-3 శాతం పెరిగాయి. పవర్ గ్రిడ్, భారతీ ఎయిర్‌టెల్, ఎల్అండ్‌టీ, ఎన్‌టీపీసీ, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి.

టెక్నో పెయింట్స్ ప్రచారకర్తగా మహేశ్ బాబు



హైదరాబాద్ : టెక్నో పెయింట్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా హీరో మహేశ్ బాబు నియమితులయ్యారు. రెండేండ్లపాటు కంపెనీ ప్రచారకర్తగా ఆయన వ్యవహరిస్తారని హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపారు. "యూత్ ఐకాన్‌గా ప్రిన్స్ మహేశ్ బాబుకు ఉన్న బ్రాండ్ ఇమేజ్ కంపెనీ విస్తరణకు దోహదం చేస్తుంది. భారత పెయింట్స్ రిటైల్ రంగంలో సుస్థిర స్థానం సంపాదించాలన్న మా లక్ష్యం నెరవేరుతుందన్న ధీమా ఉంది'. అని టెక్నో పెయింట్స్‌ను ప్రమోట్ చేస్తున్న ఫార్చ్యూన్ గ్రూప్ ఫౌండర్ ఆకూరి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 22 ఏళ్ల సంస్థ ప్రస్థానంలో నాణ్యమైన రంగులు, పెయింట్స్ సర్వీస్‌తో బిజినెస్ టు బిజినెస్ (బీ2బీ) విభాగంలో విజయవంతం అయ్యామన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా 1,000కిపైగా ప్రాజెక్టులు పూర్తి చేశామన్నారు.

టాప్ బ్రాండ్‌గా టాటా గ్రూపు

తర్వాత స్థానాల్లో ఇన్ఫోసిస్, ఎల్‌ఐసీ

బ్రాండ్ ఫైనాన్స్ ఇండియా వెల్లడి

న్యూఢిల్లీ : భారత్‌లో బ్రాండ్ విలువ పరంగా 26.38 బిలియన్ డాలర్లతో టాటా గ్రూపు అగ్రస్థానంలో ఉందని బ్రాండ్ ఫైనాన్స్ ఇండియా వెల్లడించింది. బ్రాండ్ ఫైనాన్స్ రూపొందించిన 2023 టాప్ 100 బ్రాండ్స్‌లో టాటా గ్రూపు తర్వాత స్థానాల్లో ఇన్ఫోసిస్, ఎల్‌ఐసీలు నిలిచాయి. 2022తో పోలిస్తే 2023లో టాటా గ్రూపు విలువ 10.3 శాతం పెరిగిందని బ్రాండ్ ఫైనాన్స్ డైరెక్టర్ సావియో డి సౌజ తెలిపారు. గ్లోబల్ 500 ర్యాంక్‌ల్లోనూ టాటా గ్రూపు ఒక్కటే టాప్ 100లో చోటు దక్కించుకుంది. దేశీయంగా ఇన్ఫోసిస్ 13 బిలియన్ డాలర్ల విలువతో రెండో ర్యాంక్‌లో, 9.7 బిలియన్ డాలర్లతో ఎల్‌ఐసీ సంస్థ మూడో స్థానంలో నిలిచింది.

ఏడాదిలో 400 కొత్త సీఎన్‌జీ స్టేషన్లు

మేడ్చల్ జిల్లాలో 100వ స్టేషన్ ప్రారంభం

మేఘా గ్యాస్ వెల్లడి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎంఈఐఎల్ అనుబంధ సంస్థ మేఘా గ్యాస్ 400 సీఎన్‌జీ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. అదే విధంగా 2 లక్షల పీఎన్‌జీ కనెక్షన్లు అందించాలని నిర్దేశించుకున్నట్లు వెల్లడించింది. బుధవారం మేడ్చల్ జిల్లా కీసర వద్ద 100వ సీఎన్‌జీ స్టేషన్‌ను మేఘా గ్యాస్ సీఈఓ పలిమిపాటి వెంకటేశ్ ప్రారంభించారు. తొలి సీఎన్‌జీ స్టేషన్‌ను ఏపీలోని కృష్ణాజిల్లా ఆగిరిపల్లిలో ప్రారంభించి ప్రస్థానం మొదలు పెట్టామని వెంకటేశ్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు తెలంగాణలో 46, ఆంధ్రప్రదేశ్‌లో 28, కర్నాటకలో 12, ఉత్తర ప్రదేశ్‌లో 4, మధ్య ప్రదేశ్‌లో 4, తమిళనాడులో 3, పంజాబ్‌లో 3 చొప్పున సిఎన్‌జి స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు.

రైలు ప్రమాద బాధితులకు వేగంగా బీమా క్లెయిమ్

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ వెల్లడి

ముంబయి : ఒడిస్సా రైలు ప్రమాదంలో బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ క్లెయిమ్ సెటిల్మెంట్ ప్రక్రియను సడలించినట్లు తెలిపింది. ఈ పెను విషాదం వల్ల ప్రభావితమైన కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం అందించడానికి కంపెనీ తమ క్లెయిమ్ పరిష్కారాన్ని సైతం వేగవంతం చేసినట్లు పేర్కొంది. కేవలం మూడు ప్రాథమిక పత్రాల ఆధారంగా క్లెయిమ్‌లను పరిష్కరించనున్నట్లు వెల్లడించింది. బ్యాంక్ ఖాతా వివరాలు, మునిసిపల్ అధికారుల నుండి మరణ ధ్రువీకరణ పత్రం లేకుంటే ఆసుపత్రులు, ప్రభుత్వ అధికారులు లేదా పోలీసులు జారీ చేసిన మరణించిన ప్రయాణీకుల జాబితాను సమర్పిస్తే చాలని తెలిపింది.


60 నెలల ఈఎంఐతోనూ అథర్ ఎనర్జీ వాహనాలు

న్యూఢిల్లీ : తమ సంస్థ వాహనాలను 60 నెలల రుణ వాయిదాలతోనూ పొందవచ్చని ద్విచక్ర విద్యుత్ స్కూటర్ల తయారీదారు ఎథర్ పేర్కొంది. ఇవి స్కూటర్లను మరింత సరసమైనవిగా, సులభంగా పొందడానికి ఇది దోహదం చేస్తుందని తెలిపింది. తమ నిర్ణయంతో రూ.2,999 నెల వాయిదాతోనే అథర్ ఎనర్జీ వాహనాలు పొందవచ్చని ఆ సంస్థ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రవ్‌నీత్ ఎస్ ఫోకేలా పేర్కొన్నారు. సాధారణంగా విద్యుత్ వాహనాలపై 36 నెలలు లేదా ప్రత్యేక పరిస్థితుల్లో 48 నెలల కంటే ఎక్కువ కాలావధి ఇవ్వడానికి వెనుకంజ వేస్తాయి.

మారుతి సుజుకి జిమ్నీ విడుదల

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి భారత మార్కెట్లోకి తన కొత్త ఎస్‌యువి జిమ్నీని విడుదల చేసింది. దీని ప్రారంభ ధరను రూ.12.74 లక్షలుగా నిర్ణయించింది. ఐదు డోర్లు కలిగిన ఈ ఎస్‌యువి డెలివరీలను బుధవారం నుంచి ప్రారంభించినట్లు తెలిపింది. దీన్ని ఓల్డ్ కె15బి 1.5 లీటర్ పెట్రోల్ ఇంజన్‌తో రూపొందించగా.. లీటర్‌కు 16.94 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందని వెల్లడించింది. దీన్ని అత్యాధునిక ఫీచర్లతో ఆవిష్కరించినట్లు పేర్కొంది.


రెడ్మీ బ్రాండ్ అంబాసీడర్‌గా దిశా పటాని



న్యూఢిల్లీ : షావోమి ఇండియాకు చెందిన రెడ్మీ ఆడియో, పరికరాలకు బాలీవుడ్ స్టార్ దిశా పటాని ప్రచారకర్తగా వ్యవహరించనున్నారు. త్వరలో ఆవిష్కరించనున్న రెడ్మీ బడ్స్4 ఆక్టివ్‌కు తొలి క్యాంపెయిన్ నిర్వహించనున్నారు. తమ బ్రాండ్ ఉత్పత్తులకు పాటాని ప్రచారంతో మరింత గుర్తింపు రానుందని షావోమి ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అనుజ్ శర్మ తెలిపారు.

12న పెద్దఎత్తున నిరసనలు

యూపీ పొటాటో రైతులు



లక్నో : కోల్డ్‌స్టోరేజీ యజమానుల ధరల పెంపు నిర్ణయానికి వ్యతిరేకంగా యూపీ బంగాళదుంప రైతుల ఆందోళన కొనసాగుతున్నది. ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. భారతీయ కిసాన్ యూనియన్ (బీకేయూ), ఆల్ ఇండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) బ్యానర్ కింద గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలు కాదనీ, కోల్డ్ స్టోరేజీ యజమానులు ఏకపక్షంగా, అన్యాయంగా ధరలను పెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కిసాన్ సంఘర్ష్ సమితి కింద కన్నౌజ్ కలెక్టరేట్ వరకు బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కోల్డ్‌స్టోరేజీ యజమానులకు, జిల్లా ఉద్యానవన విభాగానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని రైతు నేత గీతేంద్ర సింగ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కోల్డ్‌స్టోరేజీ యజమానులు ధరలను నియంత్రించకుంటే ఈ నెల 12న లక్నోలో పెద్ద ఎత్తున ఆందోళనను చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం 2023-24లో స్టోరేజీ కోసం సాదా బంగాళాదుంపలకు క్వింటాకు రూ.230, షుగర్ ఫ్రీ బంగాళాదుంప క్వింటాకు రూ.260గా నిర్ణయించింది. కానీ కోల్డ్ స్టోరేజీ యజమానులు క్వింటాకి అదనంగా రూ.60 వసూలు చేస్తున్నారనీ, దీంతో రైతులు తమ ఉత్పత్తులను విక్రయించినా హెక్టారుకు రూ. 17,000 నుంచి రూ. 19,000 వరకు నష్టపోతున్నారని రైతు సంఘాలు పేర్కొన్నాయి.

ఈ ఏడాది బంగాళదుంప సాగు అధికంగా ఉందనీ, దీంతో కోల్డ్‌స్టోరేజీ యజమానులు ఇష్టారీతిన ధరలను పెంచేశారని కన్నౌజ్ జిల్లా బీకేయూ అధ్యక్షుడు షామిమ్ అహ్మద్ తెలిపారు. ధరల పెంపుతో రైతులపై అదనపు భారం పడుతున్నదని అన్నారు. కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి ప్రభుత్వం 30శాతం నుంచి 40 శాతం వరకు సబ్సిడీ అందిస్తోందని, కానీ ఇవి రైతులకు లబ్ధి చేకూర్చడం లేదని ఆగ్రాకు చెందిన మరో రైతు నేత శ్యామ్ సింగ్ చాహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మొత్తం బంగాళా దుంప ఉత్పత్తిలో 35 శాతం వాటా యూపీ నుండే వస్తుంది.

ఉక్రెయిన్, పశ్చిమ దేశాల తప్పుడు ప్రచారం

- ఐరాసలో రష్యా శాశ్వత ప్రతినిధి



న్యూయార్క్ : ఉక్రెయిన్, పశ్చిమ దేశాల తప్పుడు ప్రచారాన్ని ఐరాసలో రష్యా శాశ్వత ప్రతినిధి వాసిలీ నెబెంజియా ఖండించారు. ఉక్రెయిన్‌లోని కఖోవ్కా జల విద్యుత్ కేంద్రంపై కీవ్ ఆర్మీ దళాల దాడిని ఆయన విమర్శించారు. మంగళవారం న్యూయార్క్‌లో జరిగిన ఐరాస భద్రతా మండలి (యూఎన్‌ఎస్‌సీ) ప్రత్యేక సమావేశంలో రష్యా శాశ్వత ప్రతినిధి వాసిలీ నెబెంజియా పేర్కొన్నారు. ఉక్రెయిన్ తన అధికార వ్యూహాలుగా పేర్కొనే ఉగ్రవాద విధానాలను బహిరంగంగానే ప్రచారం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉక్రెయిన్, దానికి సాయం అందించిన పశ్చిమదేశాలు ఈ చర్యకు పాల్పడ్డాయని, ఇది యుద్ధ నేరంగా పరిగణించే విధ్వంసక చర్య అని అన్నారు. సాయుధ దళాలను తిరిగి సమూహపరిచేందుకు వీలుగా ఉక్రెయిన్ ఈ విధ్వంసక చర్యల ద్వారా అనుకూల పరిస్థితులను సృష్టించుకునేందుకు యత్నిస్తోందని అన్నారు. ఈ విధ్వంసం ప్రణాళిక ప్రకారం జరిగిందని, ఉక్రెయిన్ భూభాగానికి, జనాభాకు అధిక నష్టాన్ని కలిగించాలన్న లక్ష్యంతోనే దాడి జరిగిందని అన్నారు. దీంతో నీటితో పాటు జలవిద్యుత్ కేంద్రం వంటి మౌలిక సదుపాయాలను నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. కఖోవ్కా జలవిద్యుత్ కేంద్రాన్ని ధ్వంసం చేయాలనే ఉక్రెయిన్ ప్రణాళికల గురించి అంతర్జాతీయ సమాజాన్ని, ఐరాసను రష్యా గతంలోనే హెచ్చరించిందని నెబెంజియా పేర్కొన్నారు. అయితే రష్యా దళాలు డ్యామ్‌ను ధ్వంస చేశాయని ఉక్రెయిన్ అధికారులు ఆరోపించిన సంగతి తెలిసిందే.

ఉత్తరప్రదేశ్‌లో తుపాకీ రాజ్

కోర్టు వెలుపులే కాల్పులు

- గ్యాంగ్‌స్టర్ మృతి
- ఇద్దరికి గాయాలు
- మృతుడు బీజేపీ నాయకుల హత్య కేసులో నిందితుడు
- వరుస ఘటనలపై సర్వత్రా ఆందోళన



లక్నో : యోగి అదిత్యనాథ్ పాలనలో ఉత్తరప్రదేశ్‌లో శాంతిభద్రతలు రోజుకు క్షీణిస్తున్నాయి. ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోంది. న్యాయం జరగాల్సిన కోర్టు ఆవరణలోనే తుపాకీలతో సాయుధ దుండగులు విరుచుకుపడుతున్నారు. తాజాగా బుధవారం లక్నో కోర్టు ఆవరణలో పట్టపగలే అందరూ చూస్తుండగానే జరిగిన కాల్పుల్లో ఒక గ్యాంగ్‌స్టర్ హతమవ్వగా.. ఒక కానిస్టేబుల్, రెండున్నర ఏండ్ల బాలిక గాయపడ్డారు. బాలిక పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారు. కేసు విచారణ నిమిత్తం గ్యాంగ్‌స్టర్ సంజీవ్ మహేశ్వరి జీవాను కోర్టుకు తీసుకుని వచ్చారు. లాయర్ దుస్తుల్లో వచ్చిన వ్యక్తి ఈ కాల్పులకు తెగబడ్డాడు. మృతి చెందిన గ్యాంగ్‌స్టర్ ఇద్దరు బీజేపీ నాయకుల హత్య కేసులో నిందితుడుగా ఉన్నాడు. సంజీవ్‌పై మొత్తం 24 కేసులు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. గ్యాంగ్‌స్టర్, రాజకీయనాయకుడు ముక్తర్ అన్సారీకి అత్యంత సన్నిహితుడుగా సంజీవ్ మహేశ్వరి జీవా గుర్తింపు పొందాడు. బీజేపీ మంత్రి బ్రహ్మదత్ ద్వివేది హత్య కేసులో ముక్తర్ అన్సారీ నిందితుడుగా ఉండగా, సహ నిందితుడుగా సంజీవ్ ఉన్నాడు. 1997 ఫిబ్రవరి 10న జరిగిన ఈ హత్య కేసులో ఒక ట్రయిల్ కోర్టు సంజీవ్‌ను దోషిగా నిర్ధారించింది. 2003 జులై 17న జీవిత ఖైదు కూడా విధించింది. అలాగే మరో బీజేపీ ఎమ్మెల్యే కృష్ణాండ్ రాయ్ హత్య కేసులోనూ సంజీవ్ నిందితుడుగా ఉన్నాడు.

కొన్ని రోజులుగా లక్నో జైలులో శిక్ష అనుభవిస్తున్న సంజీవ్ జీవాను బుధవారం ఒక కేసు విచారణ నిమిత్తం లక్నో సివిల్ కోర్టుకు తీసుకుని వచ్చారు. కోర్టు ఆవరణలోనే లాయర్ వేషంలో వచ్చిన దుండగుడు కాల్పులు జరిపాడు. సమీపం నుంచి అనేక రౌండ్లు కాల్పులు జరపడంతో సంజీవ్ మృతి చెందాడు. ఒక కానిస్టేబుల్, రెండున్నర ఏళ్ల బాలిక గాయపడ్డారు. వీరిని ట్రామా సెంటర్‌కు తరలించారు. బాలిక పరిస్థితి విషమంగా ఉంది. కాల్పుల జరిపిన వ్యక్తి పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ కాల్పుల ఘటనపై ఆగ్రహం చెందిన లాయర్లు నిరసనకు దిగారు. పోలీసులపైకి రాళ్ల దాడికి కూడా పాల్పడ్డారు. కోర్టు ఆవరణలో భద్రత పెంచాలని డిమాండ్ చేశారు.

ఉత్తరప్రదేశ్‌లో ఇలాంటి ఘటనలు తరుచూ జరుగుతున్నాయి. ఇటీవలే పోలీసు కస్టడీలో ఉన్న అతిక్ అహ్మద్‌ను దుండగులు కాల్చి చంపిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వరుస ఘటనలపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

బుధవారం ఘటనపై ప్రతిపక్ష పార్టీలు తీవ్రస్థాయిలో విమర్శలకు దిగాయి. భద్రత ఎక్కువగా ఉండాల్సిన చోటే హత్యలు జరగడం ఆందోళనకరమని ఎస్‌పి పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ విమర్శించారు.

ఈటల....కాంగ్రెస్‌కు, బీజేపీకి రాజకీయ బ్రోకర్

గెల్లు శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్‌కు, బీజేపీకి రాజకీయ బ్రోకర్ ఈటల రాజేందర్ అని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. సీఎం కేసీఆర్ రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ ఈటల చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించారు. పేద ఎస్సీ, ఎస్టీ, బీసీల దగ్గర అచ్చంపేట, మాసాయిపేట, హాకింపేటలో వందల ఎకరాలు రూ.6 లక్షలలోపే కొన్నానంటూ చెప్పిన ఈటల రాజేందరే నిజమైన రియల్ ఎస్టేట్ బ్రోకర్ అని విమర్శించారు. ఆయనచేస్తున్నది బ్రోకరిజం అని తెలిపారు. తక్షణమే కేసీఆర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన ఆనంద్‌రాయ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మధ్యప్రదేశ్‌లో వ్యాపమ్ స్కామ్‌ను వెలుగులోకి తెచ్చిన ఆర్టీఐ, సామాజిక కార్యకర్త ఆనంద్‌రాయ్ భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్)లో చేరారు. బుధవారం నాడాయన ప్రగతిభవన్‌లో బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావును కలిశారు ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ గులాబీ కండువా కప్పి ఆయన్ని పార్టీలోకి ఆహ్వానించారు. మధ్యప్రదేశ్‌లో గిరిజనుల హక్కుల కోసం పోరాడుతున్న 'జై ఆదివాసి యువశక్తి సంఘటన్' అనే గిరిజన హక్కుల వేదిక బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు తెలిపింది. ఈ సంఘం మధ్యప్రదేశ్‌లో ఆదివాసి, గిరిజనుల హక్కుల కోసం పోరాడుతుంది. దీనిలో ఆనంద్ రాయ్ కీలక నేతగా పనిచేస్తున్నారు. ఆ సంఘం ప్రస్తుత అధ్యక్షుడు లాల్ సింగ్ బర్మన్, పంచం భీల్, అశ్విన్ దూబె, గాజీరామ్ బడోలే, కైలాశ్ రాణా తదితరులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

ఇది తెలంగాణ జలవిజయం

మంత్రి హరీశ్‌రావు ట్వీట్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ జలవిజయం సాధించిందంటూ మంత్రి టీ హరీశ్‌రావు ట్విట్టర్ వేదికగా కవితాధోరణిలో స్పందించారు. నాడు ఎటు చూసినా తడారిన నేలలు..నేడు ఎటు చూసినా పరవళ్ళు తొక్కుతున్న గోదారి. నాడు ఎటుచూసినా నోళ్లు తెరచిన బీళ్లు.. నేడు తలలూపుతున్న ఆకుపచ్చని పైర్లు. ఇది తెలంగాణ జలవిజయం.. కేసీఆర్ సాధించిన ఘన విజయం. మండుటెండల్లో తడలు గొడుతున్న చెరువులు..ఊటలు జాలువారుతున్న వాగులు.. పాతళగంగమ్మ పైపైకి ఎగదన్నుతున్న జలదశ్యాలు.

ఇది కదా జల తెలంగాణ.. ఇది కదా కోటి రతనాల మాగాణ అంటూ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు.

వివాదాస్పద పదవీ విరమణ చట్టాన్ని నిరసిస్తూ

ఫ్రాన్స్‌వ్యాప్తంగా నిరసనల వెల్లువ

ప్రదర్శనల్లో పాల్గొన్న 5లక్షల మందికి పైగా ఆందోళనకారులు



పారిస్ : పదవీ విరమణ వయస్సును 62 నుంచి 64కి పెంచుతూ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ తీసుకువచ్చిన వివాదాస్పద చట్టాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా మళ్ళీ నిరసనలు మొదలయ్యాయి. ఫ్రెంచి యూనియన్ల ఆధ్వర్యంలో మంగళవారం వేలాదిమంది ప్రజలు వీధుల్లోకి వచ్చారు. పార్లమెంట్‌లో ఓటింగ్ జరగాల్సిన ప్రక్రియను పక్కకు నెట్టి ఏప్రిల్‌లో మాక్రాన్ ఈ కొత్త చట్టాన్ని వివాదాస్పద రీతిలో ఆమోదించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులను ప్రతిఘటిస్తూ అన్ని ప్రధాన యూనియన్లు తమ ఆందోళనలు కొనసాగిస్తున్నాయి.

దేశవ్యాప్తంగా దాదాపు 250 కేంద్రాల్లో 5లక్షల మందికి పైగా ఆందోళనకారులు వీధుల్లోకి వచ్చి తన నిరసన తెలియచేశారు. రాజధాని పారిస్ వీధుల్లో లక్ష మందికి పైగా ప్రదర్శన నిర్వహించారు. పారిస్ ప్రదర్శనలో వామపక్ష యూనియన్ సిజిటి ప్రధాన కార్యదర్శి సోఫీ బినెట్ మాట్లాడుతూ, అంచనాలను తలకిందులు చేసేలా ప్రజా సమీకరణలు వున్నాయని అన్నారు. ఈ నెల 24న చర్చలకు రావాల్సిందిగా నేషనల్ అసెంబ్లీ అధ్యక్షురాలు తనను ఆహ్వానించారని చెప్పారు. అయితే జూన్8లోగానే తాను ఆమెతో సమావేశమై ఈ బిల్లుపై పార్లమెంట్‌లో ఓటింగ్‌కు అనుమతించాల్సిందిగా కోరనున్నట్లు చెప్పారు. ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఫాబియన్ రౌసెల్ కూడా ఈ పిలుపును సమర్ధించారు. మాంట్‌పెలియర్‌లో జరిగిన బ్రహ్మాండమైన ప్రదర్శనలో రౌసెల్ మాట్లాడుతూ, పార్లమెంట్‌లో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలనుకుంటున్నామని చెప్పారు. నిరసనల కారణంగా కొన్ని విమానాలు, రైళ్ళ రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.

కెనడాలో పలు చోట్ల కార్చిచ్చులు

- సురక్షిత ప్రాంతాలకు ప్రజల తరలింపులు


మాంట్రియల్ : కెనడాలో నార్తరన్ క్యుబెక్ ప్రావిన్స్‌లో ఉత్తర, వాయవ్య ప్రాంతాల్లో పలు చోట్ల కార్చిచ్చులు సంభవించాయి. కార్చిచ్చు నివారణా సంస్థ అందచేసిన వివరాల ప్రకారం, ప్రావిన్స్‌లో మంగళవారం 150కి పైగా కార్చిచ్చులు సంభవించాయి. వీటిలో 110 సంఘటనల్లో పరిస్థితులు అదుపు తప్పాయని అధికారులు తెలిపారు. ఈ దావానలం నుంచి వస్తున్న దట్టమైన నల్లని పొగ అమెరికా ఈశాన్య ప్రాంతం, తూర్పు కెనడాల్లోని భాగాలను కమ్మేసింది. దీంతో కమిలిపోయిన వాసనలు ఆ ప్రాంతంలో విపరీతంగా వున్నాయి. పైగా ఆకాశమంతా నారింజరంగు వర్ణాన్ని సంతరించుకోవడంతో అక్కడి ప్రజలను ఇళ్ళలోంచి బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు. క్యుబెక్‌లో వందలాది దావానలం ఘటనల ప్రభావం సుదూరంగా వున్న న్యూయార్క్ నగరాన్ని, న్యూ ఇంగ్లండ్‌ను తాకింది. ప్రజల గొంతుల్లో మంట మొదలైంది. దీంతో ప్రావిన్స్‌లో మారుమూల ప్రాంతమైన క్యుబెక్ పట్టణాన్ని ఖాళీ చేయించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. గంటగంటకూ పరిస్థితిని సమీక్షిస్తున్నామని ప్రధాని ఫ్రాంకోయిస్ లీగల్ట్ విలేకర్లకు తెలిపారు. క్యుబెక్‌లో పరిస్థితిని చూసినట్లైతే చాలా ప్రాంతాల్లో ఆందోళనకర పరిస్థితులు వున్నాయన్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని చెప్పారు. అసలు చెట్లే లేని చోట మొదటగా మంటలు ఆరంభమయ్యాయని నగర మేయర్ గే లాఫ్రెనిర్ తెలిపారు. పలు కమ్యూనిటీలు, పలు ప్రాంతాలు తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నాయని, క్లోవా గ్రామమైతే పూర్తిగా దగ్ధం కావడం మినహా మరో మార్గం లేదని ప్రధాని లీగల్ట్ తెలిపారు. అయితే తగ్గిన ఉష్ణోగ్రతలు, గాలి దిశ మారడం, నెమ్మదిగా పొగ తగ్గడంతో పరిస్థితి కాస్త మెరుగైందని చెప్పారు.

ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదు : వెంకట్రాముడు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నూతన సచివాలయం పక్కన మీడియా సెంటర్‌లో దొంగతనం జరిగిందన్న కొన్ని పత్రికలు, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలో ఎలాంటి నిజం లేదని డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ తెలంగాణ సచివాలయ చీఫ్ సెక్యూరిటీ అధికారి వెంక ట్రాముడు స్పష్టం చేశారు.. ఇప్పటికే మీడియా సెంటర్ లో పనులు పూర్తి అయ్యి, పూర్తి స్థాయిలో జర్నలిస్టులు వినియోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక నూతన సచివాలయ ప్రాంగణంలోను, దాని చుట్టుప్రక్కల తగినంత పోలీసు సిబ్బంది ద్వారా పటిష్టమైన నిఘా, భద్రతా నిరంతరం కొనసాగేటట్లు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. గట్టి నిఘా నేపథ్యంలో సచివాలయ పరిసరాలలో ఎలాంటి దొంగతనం జరిగేందుకు ఆస్కారం లేదని వెంకట్రాముడు పేర్కన్నారు.

ఉన్నత విద్యాసంస్థల్లో పీహెచ్‌డీల కొరత



న్యూఢిల్లీ : దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో పీహెచ్‌డీల కొరత ఎక్కువగా ఉంది. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌ఐఆర్‌ఎఫ్) తాజాగా విడుదల చేసిన సమాచారం ప్రకారం ఈ సంస్థ ర్యాంకింగ్స్‌లో ఉన్న తొలి 100 కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకుల్లో సగటున 61.6% మందికి మాత్రమే పీహెచ్‌డీ డిగ్రీలు ఉన్నాయి. ఇతర విద్యా సంస్థల్లో ఈ శాతం 44.63గానే ఉంది. అయితే దేశంలోని మేనేజ్‌మెంట్ విద్యా సంస్థల్లో అత్యధికంగా 91.60% మందికి డాక్టరేట్ డిగ్రీ ఉంది. ఇతర కళాశాలల్లో ఇది కేవలం 61% మాత్రమే. ర్యాంకింగ్స్‌లో మొదటి 100 స్థానాల్లో ఉన్న ఉన్నత విద్యా సంస్థల్లోనే డాక్టరేట్లు అధిక సంఖ్యలో ఉన్నారు. ఇతర సంస్థలు పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలున్న వారితోనే నెట్టుకొస్తున్నాయి. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్ ఉన్న మొదటి 100 కళాశాలలు పరిశోధనలకు పెద్దపీట వేస్తున్నాయని, అందుకే ఆ సంస్థల్లో దాదాపు అందరు అధ్యాపకులకూ పీహెచ్‌డీ డిగ్రీలు ఉన్నాయని యూజీసీ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎం.జగదీష్ కుమార్ చెప్పారు. వాణిజ్య శాస్త్రం, న్యాయశాస్త్రం, వాస్తు శాస్త్రం, విదేశీ భాషలలో పీహెచ్‌డీ చేస్తున్న వారి సంఖ్య తక్కువగా ఉంటోంది. ఆయా కోర్సులు బోధిస్తున్న కళాశాలలు పీహెచ్‌డీ అధ్యాపకుల కొరతను ఎదుర్కొంటున్నాయి. టాప్ 100 కళాశాలల్లో ఇంజినీరింగ్ కాలేజీలో ఎక్కువగా ఉన్నాయి. వీటిలో 81.20% మంది పీహెచ్‌డీలు ఉన్నారు. మిగిలిన ఇంజినీరింగ్ కాలేజీల్లో వీరి సంఖ్య కేవలం 34.94 శాతం మాత్రమే. ఇక ఉత్తమ యూనివర్సిటీల విషయానికి వస్తే టాప్ 100 విశ్వవిద్యాలయాలలో పీహెచ్‌డీ చేసిన అధ్యాపకులు 73.60%గా ఉన్నారు. అయితే ఫార్మసీలో పీహెచ్‌డీ చేసిన వారు చాలా తక్కువ.

మండు వేసవిలో సైతం మత్తడులు దుంకుతన్నాయి

తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మండు వేసవిలో సైతం చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయనీ, చివరి ఆయకట్టుకు సైతం ప్రభుత్వం సాగునీరు అందిస్తున్న తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కరువుతో బీటలువారిన చెరువులు నేడు నడి ఎండకాలంలో మత్తడులు దుంకుతున్నాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తొమ్మిదేండ్లలో తెలంగాణ మాగాణం అయిందనీ, అందుకు కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యదక్షతేనని వివరించారు. ప్రాజెక్టుల రీ ఇంజినీరింగ్, రీ డిజైన్‌తో తెలంగాణ సాగునీటి రంగంలో నవశకం ప్రారంభమైందన్నారు. 2004 నుండి 2014 వరకు పదేండ్లలో తెలంగాణ ప్రాజెక్టులపై ఉమ్మడి సర్కారు కేవలం రూ.38,405.2 కోట్లు ఖర్చు చేయగా, తమ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో ఇక్కడి ప్రాజెక్టులపై వెచ్చించిన మొత్తం రూ.1.69 లక్షల కోట్లని వివరించారు. తెలంగాణ ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం సాయం చేయకున్నా సరే రాష్ట్రసర్కార్ అంకుఠిత దీక్షతో ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేస్తోందని పేర్కొన్నారు.